5.	Neocor.	Meprobamate 0.2 Gms. Pentaerythritol Tetranitrate 10Mg. Diprophylline 0.1 Mg:Papaverine Hydrochloride 60 Mg.	M/s Neo-Pharma Pr. Ltd., Bombay-1.	10 Mg.	Rs. 25.25 (100 Tabs)	Available
6.	Equanitrate.	Meprobamate 0.2 gms. Pentaerythritol Tetranitrate 10 Mg.	M/s John Wyeth & Brother, Ltd., Bombay-1.	10 Mg.	Rs. 4.20 (30 Tabs)	Available

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం, ఇప్పుడు పూజ్యులు మంత్రిగారు చదివిన పెర్మిట్ మాత్రలు యం. యల్. ఎలకు కూడా దొరకడం లేదు. ఈనాడు వీటిని 60 రూపాయలుపెట్టి కొంటున్నారు. ఆదేమిటో యం. ఎల్. ఎ.లని తెలిస్తే వాటికిమాత్రం 'లేదు' అంటున్నారు. ఆ లిస్టును మాకు యిప్పించ వలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : Tableపై పెడతామన్నారు.

re : non-availability of zinc sheets for tobacco barns in Guntur district.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు) : అధ్యక్షా, గుంటూరుజిల్లా ప్రధానంగా వర్జినియా పొగాకు వుత్పత్తిచేసే ప్రాంతము. దాదాపు యిప్పటికి అక్కడ 25 వేల బారన్స్ వున్నాయి. ఈ సంవత్సరం ఆదనంగా 4945వేల ఎకరాలలో దీనిని విస్తరణ చేశారు. తత్ఫలితంగా రైతాంగం కొత్తగా కొన్ని బారెన్స్ కట్టుకొనవలసిన పరిస్థితి ఏర్పడింది. పొగాకు పంటగూర్చి తమ కందరకు తెలుసు. ఇది పెరిషబుల్ క్రాప్. ఒకరోజు ఆలస్యం అయినా, ఎందుకూ పనికిరాదు. రైతాంగం ఎంతో నష్టానికి గురికావలసి వస్తుంది. పాత బారన్స్ రిపేరు చేయించుకొనడానికి, కొత్త బారన్స్ కట్టుకొనడానికి జింక్ షీట్స్ ఎంతో అవసరం. రైతాంగం ఈ విషయంలో చాలా ఆందోళన చెందుతున్నది. జింక్ షీట్సు అధికంగా సప్లయ్ చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. అత్యవసర పరిస్థితిని అందుకు పాకుగా చెబుతున్నారు. ఈ అత్యవసర పరిస్థితిలో పొగాకు పంట చాల అవసరమైనదని గుర్తించాలి. విదేశమారకాన్ని సంపాదించడానికి యిది ఎంతో ఉపయోగపడుతుంది.

ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం రైతాంగానికి జింకుషీట్సు సప్లయ్ చేయవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే మన ఆఫీసర్సును కేంద్రానికి పంపించి సత్వరమే రైతాంగానికి వాటిని అందించవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారిని దీనిపై వివరంగా సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరె : అధ్యక్షా, ఈ రేకుల విషయంలో ఒక్క గుంటూరు జిల్లాతోనేగాక, మనదేశంలోని వుత్పత్తికి, రైతుల అవసరాలకు మధ్య చాలా తేడా వున్నది. ఉత్పత్తి తక్కువగా ఉన్నది, మన అవసరాలు హెచ్చుగా వున్నాయి. అంతేగాక, ఈ మధ్య ఎమర్జెన్సీ రావడంతో మన మిలిటరీ అవసరాలు ఎక్కువ అయినాయి, ఉత్పత్తి — అవసరాల మధ్యన యీ gap యింకా ఎక్కువ అయినది. మన రాష్ట్రంయొక్క అవసరాన్నిగూర్చి కేంద్ర ప్రభుత్వంతో మనం ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే వున్నాము. అయినప్పటికి వారు హెచ్చుగా సప్లయ్ చేయలేకపోతు

న్నారు. 1961-62లో 7,131 టన్నులు మనకు అలాట్ చేశారు. కాని దానిలో 405 టన్నులు మాత్రమే మనకు లభ్యమైనది. అదే విధంగా 61-62లో 5వేల, 97 టన్నులు వారిస్తామన్నారు. చివరికి 548 టన్నులు మాత్రమే దొరికినది. 60-61వ సంవత్సరంలో గుంటూరుజిల్లాలో పొగాకు బారెన్ల అవసరాన్నిగుర్తించి తక్కినజిల్లాల కంటే ఆ జిల్లాకు కొంత హెచ్చుగా యివ్వడం జరిగింది. 1959-60లో 40 టన్నులు, 61-62లో 82 టన్నులు, 61-62లో 42 టన్నులు సప్లయ్ చేయడం జరిగింది.

Sri T. Nagireddy : When it is not in the agenda, how is it we find members speaking.

Mr. Deputy speaker : The matter is placed on the Table. Mr. Ramaswamy has called the attention of the Minister. That was not placed in the agenda by mistake I am told. The Minister is ready and the member is ready.

Sri T. Nagireddy : Even though it is not in the agenda, it could have been announced.

శ్రీ ఎ. బలరామరెడ్డి : 1962-63వ సంవత్సరంలో ప్రత్యేకంగా గుంటూరు జిల్లాలోని పొగాకు బారెన్లకొరకు కనీసం 400 టన్నులు అయినా ప్రత్యేకకోటాగా యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. వారు అనుమతించారు. కాని, అందులోనుండి మనకేమీ వచ్చినట్లుగా కనబడడం లేదు. ఈ మధ్య ఢిల్లీలో వ్యవసాయ శాఖామాత్యుల సమావేశంలో యీ విషయాన్ని కేంద్రప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇకముందు, వీలైనంత ఎక్కువగా వారు సప్లయ్ చేస్తామని హామీ యిచ్చారు. ఏమైనా, యితరజిల్లాలకంటే, గుంటూరుజిల్లా బారెన్లు కట్టుకొనవలసిపుండడం వలన వీటి అవసరం ఎక్కువగా వున్నది. ఈ మధ్య కర్నూలు జిల్లాలోకూడ యీ అవసరం అక్కడకూడా హెచ్చుగా పొగాకువేయడం ప్రారంభించారు. వారుకూడ బారెన్లు కట్టుకొనడానికి అడుగుతున్నారు. వచ్చే కోటాలో గుంటూరు, కర్నూలు జిల్లాలకు మరింత అదనంగా యివ్వవలసిందిగా డైరెక్టర్ గారికి చెప్పాము. అక్కడ వుండే అవసరాలు పూర్తిగా తీర్చలేకపోయినా, కొత్తవాటికైనా యివ్వడానికి ఏర్పాటు చేయడానికి వీలవుతుందని నేను ఆశిస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE.

AMENDMENT TO THE ANDHRA AYURVEDIC AND HOMOEOPATHIC MEDICAL PRACTITIONERS REGISTRATION RULES, 1959.

I beg to lay on the Table under sub-section (3) of section 45 of the Andhra Pradesh (Andhra Area) Ayurvedic

and Homoeopathic Medical Practitioners Registration Act, 1956, a copy of the amendment to clause (4) of instruction (7) in Form IX-B in part III of the Andhra Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration Rules, 1959, issued in G. O. Ms. No. 2517, Health, dated 16-9-1963.

Mr. Deputy Speaker : Papers laid on the Table.

PRESENTATION OF THE REPORTS OF THE REGIONAL COMMITTEE ON :

(1) *The Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963.*

(2) *The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural lands (Amendment) Bill, 1963.*

(3) *The Andhra Pradesh Corneal Grafting Bill, 1963.*

Sri T. Hayagrivachary : Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the following Reports on –

1. The Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 ;

2. The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963; and

3. The Andhra Pradesh Corneal Grafting Bill, 1963.

Mr. Deputy Speaker : Reports presented.

GOVERNMENT BILL.

THE ANDHRA PRADESH AGRICULTURAL UNIVERSITY BILL, 1963.

(as reported by the Regional Committee)

Clauses 24 to 26.

Mr. Deputy Speaker : Clauses 24 to 26 to be put to vote.

Sri T. Nagireddy: No, sir. Last time when we were adjourninng, I had raised a question as to what exactly this clause means. "Every Authority shall have power to appoint committees....."

అనేది ప్రత్యేకంగా యీ బిల్లులో చేర్చవలసిన అవసరం ఏమివుందని నేను Clarification అడిగాను. Every Authority అంటే చాలమంది authorities వుంటాయి. Dears అంతా అథారిటీలే. Authorities of the University అంటే Board of Management, Academic Council, Boards of Faculties — — each Board is an authority by itself — — any authority as may be prescribed అని series of lists of authorities యిచ్చి — — వారందరూ కమిటీలకు appoint చేసుకోవచ్చు అంటున్నారు. ఈ Power యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? Faculty అనేది 50. 60 మందితో కూడుకున్న సంస్థలు కాపు 5–6 మందితో ఉండే సంస్థలు యివి. అటువంటివి కమిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి ఏర్పడుతుందనే ఉద్దేశంతో యీ క్లాజు పెట్టారో Clarefy చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. బిలరామిరెడ్డి : ఇది చాల చిన్న విషయం. ఇతర యూనివర్సిటీలలో కూడ యిదే మాదిరి ప్రొవిజనుంది. Board of Management లోని సభ్యులందరూ చేరి ఒక సమస్యను చర్చించ నవసరం లేకుండా ఒక చిన్న కమిటీని ఏర్పాటు చేసుకొని. అది అవసరమైన చోటకువెళ్ళి. ఆ సమస్యను పరిశీలించి, చర్చించడానికి వీలుగా ఆ యా అథారిటీలకు వాక్కు యీ బిల్లులో రూపొందించబడింది. దీనివల్ల ఖర్చుకూడ తగ్గుతుంది. కాబట్టి దీనికి ఆక్షేపణలుండకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి : Board of Management, గాని, Academic Council గాని కమిటీలు వేయకూడదనికాదు Board of Faculties అని ఉంటే each faculty is by itself an authority and the dean of that faculty naturally is an authority because he happens to be the head of the faculty.

Faculty అనేది పెద్ద సంస్థకాదు. Agriculture University and 3–4 faculties వుంటాయి. Research కి ఒకటి, Animal husbandry ఒకటి, Home Science కు ఒకటి వుండవచ్చు. That is what I imagine. ఇవన్నీ చిన్న చిన్నవి.

There may be two or more faculties. They won't be consisting of 20 or 30 persons and so on as it is the case

with either the Board of Management or the Academic Council. Why should a necessity arise for these faculties to appoint a committee over and above this ? They can themselves meet if they are 5, 6 or 7. Why give them this authority in the Act ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించి ప్రస్తుతం 3 ఫాకల్టీలలో ప్రారంభిస్తున్నాము. 1. Agriculture 2. Veterinary 3. Home Science. వీటికి Board of Authority అని ఒకటి Create చేశాము. ఇందులో కొంతమంది సభ్యులుంటారు. వీరు కేవలం హైదరాబాదులోనే కాదు. Resaerch Stations చూడాలి. 2–3 మందితో కమిటీ వేసుకొని చూచివస్తే, అందరూ వెళ్ళవలసిన కారణంవల్ల, ఖర్చుకూడ తగ్గుతుంది. ఆ Members లో నుంచే అట్టి కమిటీలు వేసుకోవచ్చు. కావాలంటే ఒకరిద్దరు experts ను కూడ వేసుకోవచ్చు. ఇందులో విరుద్ధంగా ఏమీలేదని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker : The question is :

"That clauses 24 to 26 do stand part of the Bill "

The motion was adopted,

Sri T. Nagi Reddy : You have finished only clause 24 now, Sir ?

Mr. Deputy Speaker : Clauses 24 to 26, I have finished.

Sri T. Nagi Reddy : You cannot take them continuously. Each Clause has to be taken separately.

Mr. Deputy Speaker : There are no amendments.

Sri T. Nagi Reddy : Even though there may n o t be any amendments. There might be over all and total opposition for any clause even without amendments. So, each clause must separately be put to vote.

Mr. Deputy Speaker : If you want I shall take it up, otherwise .

Sri T. Nagi Reddy : Better, we go clause by clause.

Mr. Deputy Speaker : All right. I shall put them again to vote.

The question is :

"That clause 24 do stand part of the bill"

The motion was adopted.

Clause 24 was added to the bill.

Clause 25

Mr. Deputy Speaker :The question is :

"That clause 25 do stand part of the bill"

The motion was adopted.

Clause 25 was added to the Bill,

Clause 26

Mr. Deputy Speaker : The question is :

"That clause 26 do stand part of the Bill.

The motion was adopted,

Clause 26 was added to the Bill.

Clause 27

Sri Poola Subbaiah : Sir, I beg to move :

"In clause 27, for the word : 'Chancellor', subsitute the word ' Tribunal; ,

Mr. Deputy Speaker : Amendment moved

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండిపాలెం) : అధ్యక్షా, ఈ Amendment చాలా simple గా reasonable గా వుంది. Management Board కు

సంబంధించిన మెంబర్సు కలత్తున్న విషయంలోగాని, appointments విషయంలో గాని, ఇతర్త్రా ఏదైనా తగాదా వచ్చినప్పుడుగాని పరిష్కారం చేయవలసివుంది ఎవరు అంటే యీ క్లాజు ప్రకారం గవర్నరుగారు. బోర్డు చట్టప్రకారం పనిచేస్తున్నదా లేదా, చర్య ఎలావున్నది అనేదినూచి పరిష్కరించేదికూడ Chancellor అంటే గవర్నరు. మెంబర్ల తగాదాలు పరిష్కరించే యీ చిన్న విషయం, బోర్డు చట్టప్రకారం నడుస్తున్నదా లేదా అనేది గవర్నరుగారు పరిష్కారం చేయాలంటే చాల ఆలశ్యం అవుతుంది. అవి వారుచేసే పనికూడ కాదు. ఈ పనివారి కివ్వడం సబబుగా వుండదు. ఒక మెంబరు సక్రమంగా ఎన్నికైనాడా లేదా సక్రమంగా appoint చేశారా లేదా అనేది legal knowledge తో కూడినది. అప్పుడు Chancellor తప్పని సరిగా legal advice తీసుకొని పరిష్కారం చేయాలి. ఈ Combursome procedure లేకుండా Chancellor అనే పదంతీసి Tribunal అనే పదంవేస్తే ఆ Tribunal పరిష్కారం చేయడం బాగుంటుంది. గవర్నరు పరిష్కారం చేయాలంటే ఏ సమస్యా పరిష్కారం లేకుండా అట్లాగే వుండిపోతుంది.

శ్రీ ఎ. బలరామరెడ్డి: ఇది బోర్డు పనిచేసే విధానం గురించికాదు. Constitution లో పొరపాటువుంటే —— అటువంటి వాటిపైన చాన్సలరుగారే నిర్ణయం తీసుకోవడం బాగుంటుంది అనుకుంటాను. Select Committee లో కూడ దీర్ఘంగా చర్చించాము. అక్కడ Chancellor వుండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇతర యూనివర్సిటీలోకూడ యిదే విధంగా వున్నది. ఈ చిన్న విషయాలకు High Court Judge గాని ఎవరుగాని లేకుండా Chancellor కే వుండాలనే అభిప్రాయానికి వచ్చారు. కాబట్టి నేను దీనిని Oppose చేస్తున్నాను.

Mr. Deputy Speaker: The question is :

"In Clause 27, for the word 'Chancellor', substitute the word : 'Tribunal'."

The amendment was negatived.

Mr. Deputy Speaker: The question is :

"That clause 27 do stand part of the Bill"

The Motion was adopted.

Clause 27 was added to the Bill.

Cluse 28

Sri P. Subbiah: I beg to move :

"Delete clause 28"

Mr. Deputy Speaker: Amendment moved.

శ్రీ పి. సుబ్బయ్య : ఈ క్లాజులో immunity ఇవ్వబడుతోంది. Board of Management ఏ ఏ చర్యలు చేసినప్పటికి అందులో ఏవైనా లోపభూయిష్టంగా ఉన్నప్పటికి ఆ లోపం ఈ క్లాజువల్ల పోతుంది. ఇది ఒ లా authority తో కూడిన క్లాజు, ఈ క్లాజు delete చేయాలి. The king can do no wrong అనే పద్ధతిమీద ఈ క్లాజు ఉన్నది. ఏ లోపాలు జరిగినా లెక్కలోకి తీసుకోకూడదన్న మాట. యిందులో ఏ లోపాలున్నా వాటిని మాపుచేయాలనే immunity device గా ఇది వుంది. దానిని shelter గా తీసుకొని Board of Management ఏమైనా చేయవచ్చు. దీనిని delete చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : ఈ defect main defect అనో substantial defeet అని clarify చేస్తే బాగుంటుంది. for any defect immunity ఇస్తే బాగుండదు. ఆ defect కు ముందు ఏమైనా పెడితే బాగుంటుందని నా సలహా.

శ్రీ ఎ. బలరామరెడ్డి : ఈ క్లాజు చాలా అవసరం. సెలక్టు కమిటీలో చర్చించాము ఇదే ప్రకారంగా ఉండాలని సభ్యులందరు అంగీకరించారు. ఇతర యూనివర్సిటీ చట్టాలలోకూడా యిటువంటి క్లాజు వున్నది. ఈ క్లాజు ఇట్లానే ఉంచాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker : The question is :

"Delete Clause 28 "

The amendment was negatived.

Mr. Deputy Speaker : The qustion is :

"That clause 28 do stand part of the Bill.

The Motion was adopted.

Clause 28 was added to the Bill.

clause 29

Mr. Deputy Speaker - Do you want clauses 29 and 30 to be taken up separately.

Sri T. Nagi Reddy : Yes, Separately.

I would be against this clause even though I would like mainly to gtve a warning to the Government for what it is proposing to do.

Mr. Deputy Speaker : Which clause ?

Sri T Nagi Reddy : clause 29.

ఇక్కడ చాలా peculiar sitnation ఉంది. అగ్రికల్చర్ యూనివర్సిటీలో అటువంటి situation ను create చేస్తున్నాము. ఈ యూనివర్సిటీలోని ఒక dual authority గా మనం create చేస్తున్నామని నా భయం, ఈ యూనివర్సిటీకి ఎడ్యుకేషన్ మీదనే కాకుండా agriculture administration మీదకూడా power hold చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చిందని నా ఉద్దేశం. ప్రధానమైన experiments కోసమై agricultural experimental stations ను యూనివర్సిటీ చేతులలోపెట్టి విద్యార్థులచేత experiments చేయించడమన్నట్లయితే అది ఒక సంగతి, అట్లా కాదు, రాష్ట్రంలోవున్న agricultural experimental stations అన్ని అవి ఏ స్థాయిలనున్నా, చిన్నదైనా పెద్దదైనా, అన్నింటిని యూనివర్సిటీ క్రిందనే పెడితే అది యూనివర్సిటీ కాదు; ఒక administrative center గా మనం అనుకోవలసి ఉంటుంది.

I personally am not to make this University into an administrative centre. It should be either a University or an administrative center. This kind of dual responsibility in the University will certainly not be good either in the interests of the students or in the interests of administration of experimental farms or experimental station themselves.

ఇది నా first contention, Agricultural extension stations అన్నింటిని యూనివర్సిటీ చేతులలోనే పెడితే ఇక అగ్రికల్చరు డిపార్టుమెంటు ఏమి చేస్తుంది ? Why should there be a separate agriculture department in the hands of the Government except for selling seeds.

అవసరమైన experiments ఫలితాలు జనంలోనికి తీసుకుపోవడానికి యీ యూనివర్సిటీనే coordinating center గా చేయదలచుకుంటే ఆ కారణంవల్ల extension offices అందరిని యూనివర్సిటీ క్రిందపెట్టి ఆ డైరక్షన్ క్రింద వారందరు పనిచేయాలని నిర్ణయం చేయబోతున్నాము. ఇక Director of Agriculture outside the University ఉండవలసిన పని ఏమి ఉంది ? Except probably to file some papers and to sell a few seeds or to sell a few fertilizers.

There will be two Directors of Agriculture : one outside the University and one inside the University, so far as the Director of Agriculture is concerned. And we are putting this Director of agricultural extension station into University. My fear and I should warn the Government as to what they are going to do, is against the interests of experiments themselves outside the University and it is going to be against the interests of the students themselves. Simply because for various reasons such a thing had happened in one of the countries in this world under various circumstances which are not common to our experiance here, simply because we are trying to adopt a particular university and its structure since it had been succecsful in one of the countries and we are trying to adopt the very same structure into our country with a different atmosphere and with a different set of agrscultural experience and with a small scale agriculture existing in our country. I am afraid the Government is taking things too far and I would like to warn the Government that this is going to duplicate its authorities and (2)I would like to inform Government that

మినిష్టరుగారు చెప్పవచ్చును దీనిలో ఖర్చు ఏమివున్నది: రెండు లక్షలే కదాఅని

Let the hon. Minister remember what I am going to tell him now that this recurring expenditure is going to increase year by year and he will not be able to stop it. Let me warn him. That is my duty to warn him because they are going to create an administrative set up. When once you have created an a administrative set up you know the way in which the administration grows and the growth of administration no body has controlled so far in this country or any where in this world.

కమ్యూనిటీ ప్రాజెక్టులు చిన్న administration లో మొదలు పెట్టాము; అదే పెరిగి పెద్దదైనది.

It is one of the biggest administrative set ups that has now come into existance in Delhi. In the same way

we go. Here also you have begun within theUniversity to create what is known as director of experimental stations all over Andhra Pradesh and it is going to be a kind of head-weight for you in future. It is my duty to warn him. He may not accept it today but experience will teach him that what I have told him is going to be the true state of affairs within a matter of five years.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ బిల్లులో దానిని ప్రధాన భాగంగా గుర్తించవలసి ఉన్నది. Research and extension ఈ యూనివర్సిటీ క్రింద ఉంచుతామని అంటున్నారు. గవర్నమెంటుకున్న రిసెర్చిస్టేషన్లు అన్నీ యూనివర్సిటీకి ఇస్తున్నారు. అగ్రికల్చర్ డైరక్టరు వేరే ఉంటున్నాడు, ఇక ఆయనకు ఉండే పని విత్తనాలు, ఎరువులు అమ్మడంతప్ప వేరే ఉండదు. అదనంగా రిసెర్చిస్టేషన్లు పెట్టినా యూనివర్సిటీక్రిందనే ఉంటాయి. Directory agricultural experiment stations అనే ఆయన చేతుల్లో experiments అవుతాయి. ఇప్పుడు అగ్రికల్చరు డైరెక్టరు agricultural research stations maintain చేసుకోవడం, agricultural education ను co-ordinate చేసుకోవడం, ఇతర కేశాలలోని experiments ను చేరినైనంతవరకు ఇక్కడ చేస్తున్నారు. మన efficiency లో పొరపాటు ఉండవచ్చు కాని సిద్ధాంతంలో పొరపాటు రాలేదు. ఇప్పుడు ఒక autonomous body కి అగ్రికల్చరు అంతా యిస్తున్నాము. ప్రజానీకం serious గా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఏ pest వల్లనో flood వల్లనో crop దెబ్బతిన్నప్పుడు ఏమి చేయాలన్నా గవర్నమెంటువైపు చూస్తారు.

గవర్నమెంటుకున్న Research Statians అన్నింటిని hand over చేస్తున్నారు. ఏదయినా కావలసివస్తే గవర్నమెంటు యూనివర్సిటీని అడగవలసిన చిక్కు వున్నది. వచ్చే పంటకు అయినా research చేసి ఇవ్వకపోతే వీలులేదు అని గవర్నమెంటువైన యింతవరకు వత్తిడి చేయడానికి వీలున్నది. Director of Agriculture helpless position లో వుండి యిక్కడనుంచి ఉత్తరము వ్రాస్తాడు. అక్కడ research చేయాలి అక్కడ రీడరో, డీన్ ఎవరో తెలియదు వారు 3 సంవత్సరాలు పడుతుంది అంటే అప్పటివరకు ఆగవలసినదే. అందువల్ల ఇంత వరకువున్న అగ్రికల్చర్ డిపార్టుమెంటు నామరూపాలు లేకుండా పోతున్నది. యూనివర్సిటీ experiment కోసము, research కోసము వున్నదా అంటే కాదని మనవిచేస్తున్నాను. వీటన్నింటని చూసుకొన్నప్పుడు దీనిని residential University గా పెట్టుకొంటే బాగుంటుందని నా మనవి. దీనిలో 3 వున్నవి 1. Residential, 2. Extension, 3. Institutions. Institutions అనేటప్పటికి కాలేజీలు చాల దూరములో వున్నవి. Extension అనేవరకి ఇప్పుడున్న

research stations ను చూసుకోవాలి. Residential అనేటప్పటికి అక్కడున్న students కి eduction ఇచ్చుకోవాలి. వీటన్నింటిని కలిపినపుడు ఇది యూనివర్శిటీగా కన్పించడంలేదు నాకు. knowledge చాలకపోయి నప్పటికి elementary knowledge లో పొరపడలేదని మనవి చేస్తున్నాను. International Universities గురించి study చేశాము Extension area అని చెప్పి ఒక limit area వుంటుంది. అది అయిపోయిన తరువాత గవర్నమెంటు డిపార్టుమెంటు ఏమి చేస్తుంది. Administration అంతా దానికి అప్పచెబుతున్నట్లు వుంది. దినితో యింకొకటి వుంది. Sub-clause (I) ప్రకారము పర్వరుస్తున్న experiment stations గవర్నమెంటు తన ఖర్చుతో ప్రారంభిస్తుందా? యూనివర్శిటీ తన ఖర్చుతో ప్రారంభిస్తున్నదా? యూనివర్శిటీ ఖర్చుతో ప్రారంభించేటట్లయితే రెండవ దానిలో ఏమీ సంబంధములేదు. The University may,at any time,with the approval of theGovernment close down either permanently or temporarily,any of the Agricturaal Experiment Stations specified in sub-section (1). అంటే ఏమిటి?గవర్నమెంటుకు యిష్టములేకపోయినా close చేసేస్తారు. లేక యూనివర్శిటికి యిష్టములేకపోయినా close చేసేస్తారు. కాదని అంటే explain చేస్తే వింటాం. అంత మాత్రాన సమాధానపడే దానికి వీలులేదు. అసలు agriculture ని implement చేసేదానికన్న impede చేసే పరిస్థితికి వెడుతున్నామేమో ననే భయంగా వుంది. జవాబుచెప్పి convince చేస్తే ఒప్పుకొంటాము లేకపోతే విధిలేక pass చేస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. బసిరామిరెడ్డి : Dual control ని తెచ్చి ప్రభుత్వము ప్రవేశపెడుతోందని నాగిరెడ్డిగారు చెప్పారు. Dual control వుంటే దానిని తీసివేసే దానికే ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. రెండు భాగాలుగా చేశాము. Existing Agriculture Department Production కి సంబంధించిన కార్యక్రమాలు చేసేదానికి ఏర్పాటు చేశాము. యూనివర్శిటీని education research stations లో సాధించిన ఫలితాలను extension workers ద్వారా గ్రామాలకు పంపించే దానికి ఏర్పాటు చేశాము. దీనిలో duplication ఏమి వుందో నా కర్థముకాలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి : అధ్యక్షా, Duplication ఎలా వుందో explain చేస్తాను. ఇక్కడ జరిగిన experiments ని extension workers ద్వారా గ్రామాలలో చెప్పదలచుకొన్నారు. ఇక అగ్రికల్చర్ డిపార్టుమెంటు seeds supply, fertiliser supply తప్ప యింక ఏమి పనిచేస్తుంది అనేది explain చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : ఇదివరకే మనవి చేశాను. Extension అనేది కేవలము experiment గా పెట్టుకొన్నాము. ఇది ఒక్క హైదరాబాదు జిల్లాకే పరిమితమవుతుంది. ఇది జయప్రదమైతే ఇతర జిల్లాలలో ప్రవేశ పెట్టుకోవచ్చు. లేక పోతే తీసివేయవచ్చు.

శ్రీ టి. నాగిరెడ్డి : అట్లా అయితే ఈ బిల్లులోనే This will be implemented only in Hyderabad and if necessary later the Assembly should have its power to extend it to the whole State, without that power being given to the Minister. అని వ్రాయండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :Agricultural education, research లో సాధించిన ఫలితాలు, supplies ఇవన్నీ extension క్రిందకు వస్తాయి. యూనివర్సిటీ క్రింద ఆశించిన extension education కి సంబంధించినది యూనివర్సిటీ కిసెర్చిస్టేషన్సులో సాధించిన ఫలితాలకు సంబంధించినది. దీనిని ఒక్క హైదరాబాదు జిల్లాకే పరిమితం చేసుకొంటున్నాము. అది బాగా వుంది. రైతులకు ఉపయోగపడుతుందనుకొంటే ఇతర జిల్లాలలో ప్రవేశ పెడతాము లేకపోతే మార్చుకొనే దానికి అవకాశము వున్నది. Research stationని గవర్నమెంటుకు ఇష్టమైనా మూసివేయవచ్చు లేక యూనివర్సిటీకి ఇష్టము వున్నా మూసివేయవచ్చు అని చానిలాశ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. ఈ క్లాజు ఏమీ అసందిగ్ధముగా లేదు. ఇప్పుడు research station ని యూనివర్సిటీకి అప్పగించాము. గవర్నమెంటుదగ్గరవున్న research station ని 3 సంవత్సరాల లోపల యూనివర్సిటీకి మార్చబడుతాయి. తరువాత ఎక్కడైన research station అనవసర మనుకొన్నపుడు మూసివేయ దలచుకొంటే వారు మూసివేయవచ్చు. వారే చెప్పారు. ఏదో ఒక కొత్త సమస్య వస్తుంది. దానిని గవర్నమెంటుకు చెప్పాలి. గవర్నమెంటు పోయి యూనివర్సిటీకి చెప్పవలసిన చిక్కు వుందని వారు చెప్పారు. కొత్తసమస్య వచ్చినపుడు research చేసేదానికి కొత్తస్టేషన్ అవసరమనుకొంటే పెట్టుకొనేదానికి, అనవసరమని తోచినపుడు మూసివేసేదానికి దీనిలో అధికారము యిస్తున్నాము. దీనిలో ప్రమాదము ఏమీ లేదు ఇదివరకు గవర్నమెంటుకుచెప్పి సత్వరమే పరిశోధన చేయించుకొనే అవకాశము వుంది. ఇప్పుడు యూనివర్సిటీ వచ్చిన తరువాత అటువంటి అవకాశము లేదనికూడ వారు చెప్పారు. క్లాజు 31 చూడమని కోరుతున్నాను. co-ordination in reasearch and extension work అని చెప్పాము. యూనివర్సిటీకి research మార్చినా అక్కడ సాధించిన ఫలితాలను ఇప్పుడున్న extension officers ద్వారా గ్రామాలకు పంపించేదానికి వీలువున్నదని మనవి చేస్తున్నాను. మరల ఇద్దరు, ముగ్గురు డైరెక్టర్సును ఏర్పాటు చేస్తున్నారని నాగిరెడ్డిగారు చెప్పారు. కొత్తగా ఏమీ ఏర్పాటు చేయడములేదు. ఒక్కొక్క faculty కి ఒక్కొక్క

dean వుంటారు. ఆ dean క్రింద Agriculture Experiment Station కి ఒక డైరెక్టరు. Research Station ఒక డైరెక్టరు Extension కి ఒక డైరక్టరుని వేసుకొంటున్నారు. దానికి కొత్తగా ఉద్యోగాలను సృష్టించవలసిన అవసరము లేదు. ప్రభుత్వము దగ్గర అటువంటి ఉద్యోగాలలో పనిచేసే నిబ్బందిని యూనివర్సిటీకి మార్చి వేరే పేర్లు పెడుతున్నాము. కాని కొత్తగా staff ను వేయడము లేదని మనవి చేస్తున్నాను. దీనికి ఏమి ఆక్షేపణ వుండకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ. వావిలాల గోపాలకృష్ణయ్య : 3 సంవత్సరాలు హైదరాబాదు జిల్లా వరకు పరిమితమై వుంటుందని చెప్పారు. 3 సంవత్సరాలలోగా agricultural research stations విధిగా hand over చేయాలని వుంది. హైదరాబాదు జిల్లాకే పరిమితమై వుంటుందని చెప్పడము న్యాయముకాదు. క్లాజు 42 (8)లో స్పష్టముగా వుంది. 'Before the expiration of three years from the appointed day' అని అన్నారు. అలాంటపుడు హైదరాబాదు జిల్లా అని ఎందుకు చెబుతారు, మొత్తము అన్నిజిల్లాలకు extend అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అధ్యక్షా, ఇది చాల చిన్న విషయము. మన రాష్ట్రములో వున్న అన్ని సమస్యలను గురించి ఒక్కచోటనే research చేసే దానికి వీలులేదు. అక్కడున్న crop conditions, sail conditions, climatic conditions rainfall దృష్టిలో పెట్టుకొని research చేయాలి. ఈనాడు అగ్రికల్చరల్ డిపార్టుమెంటుకూడ ఒక్క reasearch station లోనే యావత్తు రీసెర్చి జరపడము లేదు. 43 కేంద్రాలున్నవి. వీటిని యూనివర్సిటీ క్రిందకు మారుస్తాము.' అనవసరమని తోచిన దానిని వారు మూసివేయవచ్చు. కావలసినచోట వారు కొత్తగా start చేసుకోవచ్చు. ఇంతకంటె దీనిలో పెద్ద ప్రమాదము ఏమీలేదని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker : The question is :

"That Clause 29 do stand part of the Bill."

The motion was adopted.

Clause 29 was added to the Bill.

Clause 30

శ్రీ. టి. నాగిరెడ్డి : నిన్న నేను మంత్రిగారు డీన్స్ గురించి మాట్లాడినప్పుడు ఒక ప్రశ్న వేశాను. అది వారికిజ్ఞాపకం వుండి వుంటుంది. క్లాజు 23 క్లాజు (5) లో

The Dean shall be the Chairman of the Board of the Faculty and be responsible for the faithful observance of the statutes and regulations relating to the Faculty and for the organisation and conduct of the teaching,research and extension work of the departments comprised therein.

అని వుంది. డీన్ అనేవాడు యూనివర్సిటీ అంతకు ఒక్కడు కాదు, నల్గురు వుండవచ్చు. 5 గురు వుండవచ్చు. ఆర్గురు వుండవచ్చు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఒక ఫాకల్టికి ఒకడు.

శ్రీ టి. నాగిరెడ్డి : ఒక్కొక్క ఫాకల్టీ క్రింద ఒక్కొక్క డీన్ వున్నప్పుడు వీరి డీన్‌క్రింద కొంతమంది ఎక్స్‌టెన్షన్ వర్కర్స్ పర్వడతారు, ఈ ఎక్స్‌టెన్షన్ వర్కర్స్ అనేవారు ప్రతి ఫాకల్టిక్రింద పర్వడుతున్నారని మంత్రిగారు చెప్పవచ్చు. ఇది పెద్ద డిపార్టుమెంటు కాదు, అంత పెద్దగా ఎడ్మినిస్ట్రేషన్ వర్క్ఏమీవుండదు, దానికి ఖర్చు పెరగదు అని,

I am not such a simpleton to take his explanation. Let me be plain about it.

ఒక డీన్ క్రింద ఒక్కొక్క జిల్లాకు పదిమందిని తీసుకుంటె ఇరవై జిల్లాలకు 200 మంది ఎక్స్‌టెన్షన్ వర్కర్స్ వున్నారంటే, వీరిని కోఆర్డినేట్ చెయడానికి ఆ డీను క్రింద కొంత స్టాఫ్ అవసరమా లేదా ? కాబట్టి ఈ యూనివర్సిటీలో ఒక బ్రహ్మాండమైన ఎడ్మినిస్ట్రేటివ్ సెక్షనును ఒక దానిని మనం అభివృద్ధి చెయబోతున్నామనే కామన్ సెన్స్ పాయింట్ ఆఫ్ వ్యూ ఈనాడు మినిష్ట్రీలో లేకపోయినందుకు వాకుబాధగా వుంది. ఒక్కొక్క డీను క్రిందకొంతమంది ఎక్స్‌టెన్షన్ వర్కర్స్ వుంటే వారందరమూ కోఆర్డినేట్ చెయడానికి ఒక కోఆర్డినేట్ సెంటర్ ఫ్రాపించాల్సి వస్తోంది. దానికి గానుఎగ్రికల్చరల్ అండ్ హోమ్ సైన్స్ ఎక్స్‌టెన్షను సర్వీస్ అనిపెట్టి దానికి ఒక డైరెక్టరును పెట్టారు. ప్రతి డీను క్రింద ఎక్స్‌టెన్షను వర్క్‌ను కోఆర్డినేట్ చేయటానికి స్టాఫ్ అవసరం. మంత్రిగారు అవసరం లేదని అనినా నేను అంగీకరించను. అవసరం లేకపోతే డీను పని చెయ్యలేడు. ఎక్స్‌టెన్షను వర్కర్స్ డీన్‌లో పని చెస్తూవుంటే వారి పనిని కోఆర్డినేట్ చెయడానికి డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్ అండ్ హోమ్ సైన్సు సర్వీస్ అనే డైరెక్టరు ఎందుకు ? ఉంటే ఆ డైరెక్టర్ క్రింద ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ అవసరమా కాదా ? అసలు ఎక్స్‌టెన్షన్ వర్కర్స్ డీన్ క్రింద వుంటారా లేదా? డీన్‌కు ఎక్స్‌టెన్షన్ వర్కర్స్‌కు మధ్య వుండే సంబంధం ఏమిటి ? ఎలా కోఆర్డినేట్ చెస్తారు ?

Have you been clear about it? What exactly is the business of Director of Agricultural and Home

Science Extension Service? What is his business, I would like to understand and know, before the Bill is passed.

ఎగ్రికల్చర్ అండ్ హోమ్ సైన్స్ ఎక్స్‌టెన్షన్ అనేది ఎస్టాబ్లిష్ చేయటం ఎందుకు అని అంటే Establishment of youth clubs for developing the interests of young people in agriculture. Look at the fun of it.

అందుకే నేను చెబుతున్నాను. ఈ డిపార్టుమెంటు అనేది It is going to be a white elephant in the University in future.

ఈ యూత్ క్లబ్బును డెవలప్ చేయడానికి డైరెక్టరు రాతిని కలలో చూసి ఫలానా ఊరిలో యూత్ వున్నారు కాబట్టి నేను వారిని పిలచి ట్రైనింగ్ ఇస్తానని చెప్పలేడు.

If he wants to know where the youth exists, where the intelligent youth exists which is capable of using the research sciences, he must have a staff, he must have an administrative set-up and all that. It is not going to be a small affair. If he says it is going to be so, I am not prepared to accept it. I do not want this clause to be included ; establishment of youth clubs is not a small job. Establishment of youth clubs means he will have to go deep and direct into the villages and that part of the job if you are going to give the University is not going to do the job properly, it they are concernating on election.

అథ్యక్ష, చీరిక్రింది వెన్ని అధికారాలు పెట్టారో మాడవలెను.ఇదంతా యూనివర్శిటీ పని అని చెప్పినన్ను అంగీకరించమంటున్నారు. దీనిలో చెప్పింది వమిటంటే He shall be responsible for dissemination of such information and planning and execution of a programme of extension.That means, this particular department is responsible for the dissemination of information for planning, as to how this information should be sent for, planning the extension work and executing that extention and so every thing from top to bottom is the business of this Director of

Agricultural and Home Science Extention Service. Added to it. of course, nobody knows what exactly is mant by Science Extention. ఎగ్రికల్చరు ప్రొడక్షన్ బ్రహ్మాండముగా వచ్చినట్లు, వచ్చిన దానిని ఏవిధంగా పల్లెలలో ఉపయోగించాలో, ఆ విటమిన్స్ మొదలైనవి ఏవిధంగా తీర్మించుకోవాలో ఎక్స్‌ప్లెయిన్ చేయటానికి ఒకహోమ్ సైన్స్ ఎక్స్‌టెన్షన్ ప్రారంభించుతున్నారని వీనిలో వ్రాయడం హాస్యాస్పదంగా వుంది. ఈ బిల్లును ఈ రూపంలో ఈ క్లాజులో పాస్ చేస్తే. Let me also give another warning to the Government that this is not going to be implemented except in words and in your Bill. All the same, this is going to increase your recurring expenditure to an extent which this Government under financial crisis today may not be able to incur unless it stops some other fundamentally most important production activities of the State itself.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, దీనిలో ఒక విషయం చెబుతున్నారు Dissemination of information for the solution of problems relating to agriculture and domestic fields ;

Establishment of youth clubs for developing the interests of young people in agriculture ; and

Such other purposes as may be prescribed అన్నారు ఆ ప్రిస్క్రైబ్డ్ ఏమీ లేదు, నాకు వున్న అనుమానం ఏమిటంటే ఇప్పుడు వున్న భారత సెవక్ సమాజ్ మాదిరిగా, బ్లాక్స్‌లో మహిళా సంఘాలు, యూత్ లీగ్స్ చేసే మాదిరిగా యూనివర్శిటీ చేసేదా లేక రిసెర్చిచేసి దాన్నే కాన్‌సెన్ట్రేట్ చేయటమా ? పొలిటికల్ అండ్ సోషలు వర్కా లేక ఎకనమిక్ అండ్ ఎడ్వాన్స్ వర్కా ? అనేది తెలియని పరిస్థితి వుంది, ఎక్స్‌టెన్షన్ అనే వర్డు It is more than extension- not an extension of agriculture. but an extension of all the fields in surface లాగా కన్పిస్తున్నది. అది దేనికి చేయబోతున్నారో చెప్పాలి. యిక ఇన్‌ఫర్మేషన్ అండ్ ప్లానింగ్ అన్నారు, దేనికి ఇన్ఫర్మేషన్, ఇన్ఫర్మేషన్‌కు ప్లానింగా వర్క్‌కు ప్లానింగా ? లేకపోతే అక్కడవున్న ఎగ్రికల్చర్ రిసెర్చి వాటన్నింటికి కూడా.....

శ్రీ టి. నాగిరెడ్డి : ఈ మూడింటికి మూడు సబ్ డిపార్టుమెంట్స్ వుంటాయి. ప్లానింగ్‌కు ఒక సబ్ డిపార్టుమెంటు, ఇన్ఫర్మేషన్‌కు ఒక సబ్ డిపార్టుమెంటు, ఎక్స్‌టెన్షన్‌కు ఒక సబ్ డిపార్టుమెంటు వీటన్నింటికి ఒక డైరెక్టరు వుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీనిలో ఎగ్రికల్చర్ అండ్ హోమ్ సైన్స్ కలవాలి. హోమ్ సైన్స్‌లో వంట నేర్పుతారు. ఎక్స్‌టెన్షన్ ఆఫ్ హోమ్ సైన్స్ అంటే మహిళామండలి, యువతిమండలి కూడా పెట్టవలసివచ్చింది. ఈవిధంగా చేస్తే మనం ఎక్కడకు పోతామో, (డి) లేకపోతే ఒకవిధంగా వుండేది. (సి) తో సాటిస్ పై అయ్యేవారం, యిక దీని ఎక్స్‌టెన్షన్ ఒక్క హైదరాబాదు జిల్లాకు మాత్రమే కాదు.

మూడు సంవత్సరాలు అయ్యేటప్పటికి ఇది ఆంధ్రప్రదేశ్ మొత్తానికి విస్తరించి తీరుతుంది. కనుక ఆలోచించవలసివుంది. ఎప్పుడును శాశ్వతంగావుండే adjustment కోసమని కాక అల్టిమేట్ aim మాత్రం స్టేటు మొత్తానికి వుంది అనే దానిలో ఏమీ అనుమానం లేదు. అటువంటప్పుడు ఇప్పుడు ఇన్ని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్ని అర్గనైజేషన్స్ ఇంత extensive propaganda ఇవన్నీ ఎందుకు చేస్తున్నారు. కాని ఎప్పుడు క్వాలటీ డైల్యూట్ అవుతుంది. క్వాంటిటి పెంచుతాం. డైల్యూట్ క్వాలటి అగ్రికల్చర్‌లో intensive గా చేస్తున్నారుగాని జేయకపోతే ఫలితమేమి ? క్వాలిటిని డైల్యూట్‌చేసి ఎక్స్‌టెన్షన్ ప్రోపగండ చేస్తున్నారు. మళ్ళీ అటు తిరిగి ఇటు తిరిగి ఎక్కడికి వస్తున్నారంటే అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు వస్తున్నారు. Concentration మరచిపోయి ఇతర శాఖలైజర్సు అమ్మటం. వాళ్ళకు మనకు ఒక ఎడ్మినిస్ట్రేషన్ వుండడం తిరిగి అది యూనివర్సిటికి పోవడం అవుతుంది. ఫలితంగా ఇప్పుడున్నటువంటి ఆఫీసర్లు వేసినామని అంటారు. అది నిజమే. ఇప్పుడున్న ఆఫీసర్లు ఏమి చేశారని అడగడానికి అసెంబ్లీకి ప్రజలకు సంబంధం వుంది. కాని రేపు ఆ పనికూడా లేకుండా వుండేటట్లయితే యాక్ట్‌గా మాత్రం ఎక్స్‌టెన్షన్‌కు వుపయోగపడదు. కాస్త ప్రభుత్వం ఎప్పుడైతే దీనిని పక్సెస్‌ఫుల్‌గా చేయదలచిందో ఎక్కువగా డెవలప్‌మెంటుకు ఆలోచన చేయవలసివుంది. Extention వేరు information వేరు. ఇవన్నీ చేస్తే ఇది రిసర్చి కాకపోతుందేమోఅన్న భయం వుంది.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : అధ్యక్షా, నాగిరెడ్డిగారు చెప్పిన విధముగా ఎక్కువ ఎక్స్‌పెండిచరు పెరగడానికి అవకాశం లేదు. దాన్ని గురించి మళ్ళీ ఒకసారి చెబుతాను, ఇప్పుడు అగ్రికల్చరల్ కాలేజస్ వున్నవి. ఈ కాలేజస్‌లో డిపార్టుమెంటు హెడ్సున్నారు. లెక్చెరర్సు వున్నారు. వాళ్లను అక్కడనుండి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అగ్రికల్చర్ ఫాకల్టీలో ఒక డీన్ వుంటాడు. ఆ డీన్‌కు ఒక క్రొత్తపేరు పెట్టినాము, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌పర్‌మెంటు స్టేషన్సు అని. ఆయన రాష్ట్రంలోవున్న 43 లేక 45 ఎక్స్‌పర్‌మెంటు స్టేషన్‌లపైన ఆధ్వర్యం వహించి వాటిలోని కార్యక్రమాలు సక్రమంగా జరిగేటట్లు చూడడానికి నియమించబడినారు. ఆయన ఇప్పుడు వేరే పేరుతో ఈ Department లో పని చేయుచున్నాడు. ఇప్పుడు మన రాష్ట్రంలోని ప్రాంతంలో పంచాయతీ సమితివుండే extention officers పై ఒక వుద్యోగస్తుడు వున్నారు. ఆయన ఇక్కడ ఏదోఒక capacityలో పనిచేస్తున్నాడు. ఆయనను Director

of extention అనే పేరుతో Universityకిపంపుతున్నాము. కాబట్టి ఇప్పుడువున్న ఉద్యోగస్తుని వేరే పేరుతో అక్కడికి పంపుతున్నాము. దానివల్ల వీరికి ఎక్కువ ఖర్చు అయ్యేది ఏమీ లేదు. అదేవిధంగా ఇప్పుడు మన agricultural Director క్రింద joint Directors వున్నారు. వారి తరువాతకూడ వున్నారు. వీళ్లనుకూడ డీనుగా తీసుకోవచ్చు. Agricultural Collegesలో వుండే టీచింగ్‌కి రిసర్చికి extentionకి వుండేవారి నందరిని Co-ordinate చేసి పని చేయించడానికిగాను ఈ డీను వుంటాడు. ఆయనక్రిందవున్న సిబ్బంది ఇక్కడ నుండి అక్కడికి transfer అవుతుంది. కాబట్టి ఈ భాగములో వివిధముగా చూచిన గాని ఆదనముగా ఖర్చుఅవడానికి వీలులేదు. వీరు extention అన్నారు. ఇప్పుడు ప్రతి జ్లాకులో Extention Officers వున్నారు. లేదు ఈ విధముగా ఎడ్యూకేషన్ ఐన ప్రతి Blockలో ఒకరిని పెట్టవలసిన అవసరము లేదు. మనకు ఇప్పుడేవున్న రిసర్చి stationsలో ఇద్దరిని ముగ్గురిని పెట్టి వాళ్ల గ్రామాలకు పోయి Block లలో పనిచేసే అక్కడ Extention Officer ర్లను కలుసుకొని వాళ్లను సమావేశ పరచి ఇవిగో మేము ఈ ఫలితాన్ని సాధించాము. ఈ ప్రకారము మీరు గ్రామాలకు పోయి ప్రచారముచేస్తే ఆక్కడ ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి వీలు అగుతుందని చెప్పి ఈయనపోయి అక్కడవున్న Extention Officersను సమావేశపరిచి వాళ్లకు ఉపన్యాసాలద్వారా ఈ Latest Experimentలో సాధించిన ఫలితాలు వాళ్లకు చెప్పవచ్చును. మరియు గ్రామాలకుపోయి agriculturistsను సమావేశపరిచి వాళ్లకు ఒక ఉపన్యాస రూపములో చెప్పవచ్చును. ఒక Youth Club వుంచే 10 మంది అక్కడవున్న వ్యవసాయ కుటుంబాలలోవున్న యువకులను సమావేశపరిచి వాళ్లకు ఈ experimentలో సాధించిన ఫలితాలు చెప్పవచ్చును. అది అన్ని experiment Stationsలో ఈ మాదిరిగా రిసర్చి workers వుండడానికి అవసరము కూడ వుండదు. ఈ extention work ఎక్కడైతే అవసరమో అక్కడ సాధించిన ఫలితాలను రైతులకే కాకుండా Blockలో పనిచేసే Extention Officerర్లకు కూడ చెప్పడానికిగాను ఈ extention workers పోయి వాళ్లు సాధించినటువంటి విజయాన్ని గురించి చెప్పడంలో ఉపయోగపడతారు. దీనిలో 50 మంది workers వేసుకున్నా అందువల్ల లక్షలు కోట్లు ఖర్చుఅయ్యే ప్రమాదము ఏమీ లేదు, మన agriculturistsకు రెండువందల జీతము ఇస్తున్నాము. ఒక వందమంది మనము ఈ ఎడ్యూకేషన్ కొరకు ఉపయోగించుకొన్న పక్షంలో సంవత్సరానికి ఒకటి రెండు లక్షల కంటె ఎక్కువకావు. అందుకుగాను దీనిని భరించవంత పరిస్థితి కలుగదని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Sp aker : The question is :

"That Clause 30 do stand part of the Bill"

The motion was adopted . Clause 30 was added to the Bill.

Clause 31.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move : "Delete Clause 31".

Mr. Deputy Speaker : Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు చెప్పినతర్వాత కొన్ని అభిప్రాయాలు తెలిసినవి. ఇప్పుడు ఈ బేస్ ఒకసారి ఆలోచించవలసి ఉంది. అందులో ఈ ఎక్స్‌పెన్షన్‌లో మనము ఒకటి జ్ఞాపకం పెట్టుకొనవలసి వుంది. కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఎక్స్‌పెన్షన్ తీసుకోవలసిన అభిప్రాయంను గూర్చి మనకు డే గారు ఎక్స్‌ప్లేయిన్ జేసినారు. అమెరికానుండి వచ్చిన మిత్రులంతా కూడాను మనముచేసే అగ్రికల్చర్‌లో కావలసినంత ఎక్స్‌పెన్షన్ లేదు గనుక డిపార్టుమెంటల్‌గా నడుపుతు వున్నారు. వాళ్లకు ఎక్కడనుంచి అనుభవం వచ్చిందంటే ల్యాండ్ గ్రాంట్ కాలేజస్‌లో అమెరికాకు ఆ యా దేశాలకు కాలనైజేషన్‌కు జనం వెళ్లినప్పుడు ఎక్కడి వాళ్లకు అక్కడ స్థలం దొరికినప్పుడు ఆ ఎడ్యుకేషన్ కావలసివుంటే కో–ఆర్డినేషన్ ఈ గవర్నమెంటుకులేని పరిస్థితిలో అక్కడ ఇనిస్టిట్యూషన్ పెట్టినారు. వాటికి డబ్బు ఇవ్వడానికికూడా వీలులేక అక్కడ భూమివుంటే ఆ భూమికి గ్రాంటుఇస్తే దానిలో పండించిన మొత్తం మీరు వాటికి ఇచ్చిన తర్వాత ఆ ఇనిస్టిట్యూషన్ నడిపించమని చెప్పి ధర్మ సత్రాలకు డబ్బుఇచ్చి ఒక ఇన్‌స్టిట్యూషన్ నడిపారు. ఆ ఇన్‌స్టిట్యూషన్ రోజు, రోజుకు డెవలప్ అయి అమెరికన్ కేపిటలిజమ్ ఎడ్వాన్స్ అయేటట్లు అక్కడ ప్రారంభించినారు. అలా ప్రారంభించిన పరిస్థితిలో ఆ ఎక్స్‌పర్‌మెంట్సు ఎక్స్‌పెన్షన్స్ అన్నీ కూడా వరుసగా డెవలప్‌మెంటుకు తీసుకొనివచ్చేటప్పటికీ వారుకొంత ప్లేబ్‌లైజ్ కాగలిగివారు. అగ్రికల్చర్‌లో వారు డెవలప్‌మెంటు అయినారని అనడంలో సందేహంలేదు. నాకు డిఫెరెన్స్‌కూడా ఏమీ లేదు. ఆ డెవలప్‌మెంటులో మనకు అనుభవం వచ్చినప్పుడు గవర్నమెంటుచేతికి వచ్చేవరకు ఏమి చేశామంటే ఆ యూనివర్సిటి ల్యాండు గ్రాంట్సు కాలేజస్‌లో ఏ అనుభవాలైతే అక్కడ అమలు జరిగినవో వాటిని మనము తీసుకొని బ్లాక్ డెవలప్‌మెంటు ఎక్స్‌పెన్షన్ బ్లాక్‌లో ఏమైనా ప్రారంభించినామా? ఇప్పుడు వచ్చిన చిక్కు ఏమిటంటే బ్లాక్ డెవలప్‌మెంటు తీసుకొనివచ్చి దానిని అక్కడనుంచి మళ్లీ ఆ పనికోసం మనకక్కడ యూనివర్సిటికి వుందిగనుక యూనివర్సిటికి ఇచ్చామన్నారు. కనుక ఇప్పుడేమి జరుగుతుందంటే ఒకదాన్ని తీసుకురావడం, ఇంకొక ఇన్‌స్టిట్యూషన్‌కు ట్రాన్స్‌ఫరు చేయడంతప్ప దాని స్టెబిలైజ్ చేసి ఎడ్వాన్స్ చేసి కావలసినంత ఎక్స్‌పర్‌మెంటు చేయడంలేదు. మన మెంటల్ ఎక్స్‌పర్‌మెంట్సు జాస్తి అగుచున్నది. కాని అమెరికావాళ్లు కావలసినంత అగ్రికల్చర్ డెవలప్‌మెంటు చేశారు. దానిలో మనము పదవ భాగమైనా అడ్వాన్స్ కాగలిగితే ఈ దేశం సగం సంతోషం పొందుతుందనడానికి సందేహం లేదు. ఈ సందర్భంలో అమెరికామీద ఈర్ష్యగాని, ఇంకేమైనాగాని లేదు. ఆ ఇన్‌స్టిట్యూషన్‌లోవున్న ఇంప్లిమెం

షేషన్ తెచ్చేటప్పటికి మనకు స్థిరమైన ఆలోచన లేకుండా రోజుకు ఒక పద్ధతిప్రకారం వాళ్లుచేసే ఇంప్లిమెంటు కాకుండా చేస్తున్నాం. దానిలో ఏమి చేశామంటే గవర్న మెంటుకు వేరుచేశాం. యూనివర్సిటికి వేరుచేస్తున్నాం. కనుక రెంటికివేరుచేసి, కో ఆర్డినేషన్ కోసం మనము ప్రయత్నం చేయడం అనేది దానిలో బేసిక్ పాయింట్‌గా వుంది. అందులో గవర్న మెంటును వారు మళ్లీ కో ఆర్డినేషన్ అని. మరి యూని వర్సిటిమీద విశ్వాసం లేదు. గవర్న మెంటు నడుపలేదు. గనుక వారిని కో ఆర్డినేషన్ తీసుకరావలెనంటే ఏమవుతుంది. పైగా ఇంకొకటి అక్కడవున్న ఆఫీసర్లందరిని తీసుక పోయి యూనివర్సిటికి హ్యాండోవర్ చేస్తున్నారు. వాళ్లేమంటారంటే డబ్బు ఎక్కువ ఖర్చుకాదు. వీళ్లే అక్కడికి వెళ్లుతున్నారుగదా అని వీళ్లే అక్కడికి వెళ్లేటట్లయితే క్రొత్తగా అగ్రికల్చర్ ఇంప్రూవ్‌మెంట్ చేసేవాళ్లు ఎవ్వరుంచిరి ఇక్కడ? కనుక వారు ఆటానమస్ బాడీలో ఇరుక్కొని పోతారు, మనము ఏమైనా అడ్మినిస్ట్రేషన్ బాడీలో వుంటాం. ఇక్కడ మనము ఆడిగేందుకు అధికారం లేదు. అక్కడ వారు చేసేం దుకు అధికారం లేదు. అందువల్ల దీనికి కో ఆర్డినేషన్ ఎందుకు తీసుకొని వచ్చారంటే అవసరమైతే పనులు ఆపడానికి మాత్రమే. నేను ఇందాకనే మనవి చేసినాను. అటా నమస్ బాడీ అంటారు. మళ్లీ గవర్న మెంటు ఎట్లా అంటారు. కాదు మేము కో ఆర్డినేషన్ చేస్తున్నాం అంటున్నారు. ఇది ఎట్లా చేస్తారో అర్థంకాకుండా వుంది. ఇద్దరూ ఒకేపని చేస్తుంటే. దానికి కో ఆర్డినేటు చేయవలసినపని ఏమిటో బోధ పడడం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి : అధ్యక్షా, ఒక్క ప్రశ్న. మనము ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందేమంటే దురదృష్టవశాత్తూ agriculture కు సంబంధించినంతవరకు There are certain departments which are responsible for agricultural production. The Co-operative Department, Community Projects Department, The Planning Department లేకపోతే ఎప్పుడు Agriculture Department and added to it, of course, the near university that is going to come-up అంటే యివాళ మనకు ఏ Co-operative Department, లేకపోతే Agriculture Department, Revenue Department, తక్కువ అప్పులు ఇస్తుండడం లేదు. ఒక్కొక్కడు ఒక్కొక్క అప్పు యిస్తుంటాడన్నమాట. ఇప్పుడు యీ Agriculture University ఒకటి బయలుదేరింది. ఈ రెండింటిని coordinate చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. Because he is going to be the Minister of the Agriculture Department and under him a kind of co-ordination will take place. I would like to understand what is your imagination about the future set up of that co-ordinating centre. You must have some kind of idea as to what and how you are going to co-ordi-

nate your Agricultural Department with the University, who will be the persons and what is the type of administrative set-up which is going to coordinate the work between the two. Will you please explain it and tell me that it will not take a single pie more than what you are eating up now.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అధ్యక్షా! ఇప్పుడు నాగిరెడ్డిగారు చెప్పినదానికి సమాధానం వావిలాల గోపాలకృష్ణయ్యగారే యింతకు ముందు clause చర్చించినప్పుడు చెప్పారు. Agriculture University అని పేరు పెట్టినారు, Research Stationలో ఏమి చేసేది మీకు తెలియదు,మీరు ఏమి చేయబోయేది Research Stationలో తెలియదు అని చెప్పాను, ఈ clause 33 పెట్టాము మహానుభావా అని అప్పుడే వారికి చెప్పాను, దీనిలో పెద్ద ప్రభ్మోండం యేమి లేదు. అక్కడ University లో Research చేసిన ఫలితాలను Director of Extension అనే ఆయన, వాటిని తీసుకువచ్చి, Extension workers ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు అందజేయాలి. ఇందులో ఏ మాత్రం విలంబన జరుగకూడదు University వేరే పోయినంత మాత్రాన, తప్పనిసరిగా co-ordinate చేసి సాధించినఫలితాలనుతీసుకువచ్చి రైతులకు అందించవలసినబాధ్యత వుంది, దానిని co-ordinate చేసే అధికారం గవర్నమెంటు సంపూర్ణంగా తీసుకుంటుంది. అది లేకపోతే వారు చెప్పినట్లు మనము University పెట్టినందువల్ల ఫలితం లేదు. Co-ordinate చేసి University లో సాధించిన ఫలితాలు,ఎప్పటికప్పుడు రైతులకు అందించే విషయములో effective గా చేసేదానికి ఈ అధికారం తీసుకుంటున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి : నేను అడుగుతున్నది ఒకటి. ఇన్ని సంవత్సరాలు Agriculture Department క్రింద యీ extension, యీ Research వున్న కారణం చేత co-ordination సాధ్యం కాలేదు, అందుచేత యీనాడు Agriculture University పెడితే, Research కు extension కు co-ordination ప్రభ్మోండముగా సాధ్యమై, యీ రెండింటి మధ్య వచ్చినటువంటి co-ordination ను మీరు మరి తిరిగి, Agriculture Department మీ చేతులలో వుండేదానిద్వారా కూడా co-ordination చేస్తామని చెప్పి మీకు చెబుతుండేది. కొంచము complicated గా వుంది నా simple brainకు - చెబుతా వినండి. ఇందులో ఏముందంటే proper coordination "between the departments of Government,– look at the words between the departments of Government"and the University in the conduct of research and extension work, is the purpose of this clause. My request to you is to please clarify what

you mean and why there should be a kind of co-ordination between the Agriculture Department and the University, since the Agriculture Department has nothing to do with research, since the Agricultural Department has nothing to do with extension work and that job is the job of the University itself, and since Sri Balaramareddy as the Minister has nothing to do with what is going on in the University, simply because the University is an autonomus body. Therefore, how are you going to co-ordinate between the Agriculture Department and the University, unless you are going to have a co-ordinating centre; which is going to co-ordinate between the two. If that co-ordinating centre is going to be established, I would like to have the organizational form which you are going to give to it; if you are not going to have a co-ordination centre then why this clause at all ? This is my simple question, and I would like to have a simple answer;

Sri A. Balarami Reddy :— Sir, I, as Agriculture Minister, hane got every right to take the knowledge that has been evolved in all these expermental stations and spread that information to agriculturists through the Extension Department that is at present working in the blocks. That is the main intention.

Mr. Deputy Speaker :— His idea is about the formation of that co-ordination Central Committee.

Sri A. Balarami Reddy : That is why....

Sri Vavilala Gopalakrishnayya : Which is the Agency ?

Sri A. Balarami Reddy : The agency is the Director of Experimental Stations.

Sri Vavilala Gopalakrishnayya : No.

Sri T. Nagi Reddy : You have not understood this clause, please. This clause is plain: "Proper co-ordination

between the departments of the Government and the University in the conduct of research and extension work". I would like to have details of the agency, the organizational form of this co-ordinating centre.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అధ్యక్షా, University అంటే ఎక్కడో దేశము నుండి వెళ్ళి ప్రత్యేకముగా చేసినామని అనుకోకూడదు,

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అది కాదు. ఇతర కమిటీలు ఎట్లా వుంటాయో, దీనికి కూడా ఒక body వుంటుంది కదా. ఆ body ఎవరితో సంబంధించి వుంటుందనేది ప్రశ్న.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అదే explain చేయబోతున్నాను. మన graduates అంతా యీనాడు Blockలలో Extension Officersగా పనిచేస్తున్నారు వారు కేవలము theoretical గానే పనిచేస్తున్నారు. Experimental Stations లో సాధించిన techniques ను యిప్పుడు వారికి ఎక్కువగా తెలుసుటనే అవకాశం లేదని మనము University పెట్టుకుంటున్నాము. ఇక మీదట కేవలం theoretical గానే కాకుండా practicalగా కూడా research stations లో వచ్చిన latest techniques తో వారికి సంబంధం యేర్పరచేదానికి, వారికి యెక్కువ knowledge కల్పించడానికి గాను ఎక్కువగా practical training యివ్వాలని మనము అనుకుంటున్నాము. ఆ విధంగా కొత్తగా practical knowledgeతో కూడిన graduates ను మనము తయారుచేయాలనే ఉద్దేశంతో Universityని ఏర్పాటు చేసుకుంటున్నాము. కాబట్టి ఆ Universityలో చేరినటువంటి graduates ను ఈ Director of Extension ద్వారా మనము గ్రామములలోకి పంపడానికి వీలు అవుతుంది.

(*Mr. Speaker in the Chair*)

అక్కడ జరిగే information ను అంతా Director of Agriculture తీసుకొని, దానిని through Extension Workers, గ్రామములలోకి పంపించడానికి వీలుంటుంది. అదే co-ordination-Government దానికి కావలసిన co-ordination ను ఏ ప్రకారముగా ఈనాడు యేర్పాటు చేస్తున్నారంటే how can I say that కేవు అనుభవం చూసి యే విధంగా యీ co-ordination వుండాలి? University సాధించే latest techniques ను గ్రామములలోనికి ఏ విధంగా పంపాలనేది అనుభవంతో కూడిన పని, కేవు ఆచరణలోకి వచ్చిన తరువాత అప్పుడు యే విధమైన co-ordination కావాలో దానిని సృష్టించుకోడానికి ఈనాడు యీ clause పెడుతున్నామని, దానిలో యెక్కువ అధికారం తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను. Amendment No. 87 put to vote ;

Mr. Speaker :— The question is :

"Delete Clause 31."

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That Clauses 31 do stand part of the Bill."

The motion was adopted. Clause 31 was added to the Bill.

CLAUSE 32.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ Appointments Committee అన్నది చాలా ముఖ్యమైనటువంటి సమస్య. ఈ appointments ఏవి చేస్తారని మొన్న నేను అడిగాను. అప్పుడు చెప్పలేదు. ఇతర చోట్లలో వున్నటువంటి తేడాలు Lecturers ఎవరు ? Professors ఎవరు ? డీన్స్ కు వున్నటువంటి విధి ఏమిటి అనేవి మనము తెలుసుకుని వుండడం bill pass చేసేటప్పుడు అవసరం. అయితే మనము పుచ్చోగాలు యిచ్చేవారము కాదు. ఇచ్చేవారు వేరే వున్నారని నాకు తెలుసు వచ్చేటటువంటివారి qualifications ఏమిటి ? వారికి ఏ ఏ పేర్లు వుంటాయి ? ఇక్కడ డీన్ అని పేరు పెట్టాం. అట్లాగే Lecturers వుంటారా ? Professors వుంటారా ? లేకపోతే Readers వుంటారా ? వారి capacity యేమిటి ? Reader అంటే వేరే అర్థం వుంది, డీన్ అంటే వేరే అర్థం వుంది. కనుక academicగా వారి కున్నటువంటి work ఏలాంటిది ? వారిని appoint చేసేటప్పుడు ఆకమిటీ స్థాయి ఎలాంటిది మనకు తెలుసును. Block Development లో పీటలో వేసుకునేటప్పుడు చదువుకున్న వారిని, B. A., M. A., pass అయినవారిని select చేయడానికి సామాన్య Assembly membership వుంటే చాలను కొన్నాము. అందువల్ల educational qualifications లేకుండా influences పనిచేయడానికి వీలు అవుతాయా ? అందులో ముగ్గురిని వేస్తామన్నారు. అవేమో decide చేస్తూ ముందుగానే అభిప్రాయం యిస్తే బాగుంటుంది. Vice-Chancellor గారే Head of the Institution. Deen of faculty

One Person out-side nominated అని చెప్పారు. Knowledge of subject of the faculty అంటే యిప్పుడు మనము దేనికైనా సరే knowledge వుందని వాడుతున్నాము. University కి వెళ్ళబోతున్నాం. ఇంకొకటి వుంది. ఇదివరకు students ను select చేసేప్పుడు committee లో ఎవరిని పడితే వారిని వేయడంవల్ల యేమి జరిగిందో మనకు తెలుసు. అది పొరపాటు అయిందని కొంతవరకు వెనక్కు తగ్గాము. అంతవరకు సంతోషం. Marks వుంటేనే వేస్తున్నారు. ఈ faculty కి వచ్చే Candidates ఎవరు? వారిని decide చేసేవారి capacity ఏమిటి? ఇవి ఎలా వుంటాయో చెబుతే బాగుంటుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఈ appointment చేసేదానికిగాను Vice Chancellor from the faculty, one person from out-side ఉంటే మంచిదని, న్యాయం జరుగుతుందని అనుకొన్నాము, ఆ subject లో expert knowledge ఉండేవారిని బయటనుంచి తీసుకొని వస్తే నిష్పాక్షికంగా వ్యవహరించడానికి వీలుంటుందని అటువంటి provision ప్రవేశ పెట్టినాము. దీనిని గురించి Select Committee లో చర్చించినప్పుడు గోవిందరాజులు నాయుడుగారు చెప్పినారు. యూనివర్శిటీకి సంబంధించిన వారిని దీనిలో పెట్టవద్దు. University కి సంబంధించిలేకుండ బయట ఉండేవారిని ఆ subject లో knowledge ఉండేటటువంటి ఒక expert ను తీసుకొస్తే అపుడు కమిటీముందు appear అయినవాళ్ళ capacity ని judge చేయడానికి వీలుంటుందని నిష్పాక్షికంగా judge చేసేదానికి వీలుంటుందంటే ఆ ప్రకారంగా పెట్టామండి అయితే ఆ expert కు election పెట్టము అంటే అది ఎలా సాధ్యమౌతుంది.

Mr. Speaker :— Instead of getting nominated you get him by election.

Sri A. Balarami Reddy : How is it possible, Sir ? We are inviting an expert from outside. How is he to be elected ? What is the electoral college ? All these difficulties are there and do you mean to say that any expert from outside will come and stand for the election.

Sri Vavilala Gopalakrishnaiah :— That is why I did not move that amendment.

He did not follow me, Sir.

Sri Balarami Reddy :— That is all right, Sir, if he has not moved.

Mr. Speaker :— The question is :

"That clause 32 do stand part of the Bill"

The motion was adopted. Clause 32 was added to the Bill.

Clause 33

Mr. Speaker :— The question is :

"That clause 33 do stand part of the Bill"

The motion was adopted.

Clause 33 was added to the Bill.

clause 34

Sri P. Subbiah : Sir, I beg to move :—

'In Clause 34, for the words" one member nominated by the officer or teacher concerned', substitute the words: 'one member nominated by the Vice-Chancellor who has knowledge of law and courts'."

Mr. Speaker :— Amendment moved.

శ్రీ పి. సుబ్బయ్య : యూనివర్సిటికి సంబంధించిన తగాదాలు ఒక మధ్యవర్తి-Tribunal, పరిష్కారం చేస్తుంది, దానిలోని ముగ్గురిలో ఒకరు universityతరపున రావచ్చు. ఒకరు teacher తరపున రావచ్చు. ఇంకొకరిని chancellor appoint చేయవచ్చు. వీరిలో ఒక్కరు తప్పకుండా Law తెలిసినవారు ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం అప్పుడు న్యాయశాస్త్రానికి న్యాయం జరుగుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న : ఇందులో న్యాయవాది ఉండాలని చెబుతున్నాను.దీనిలో ఎన్నో complicated matters ఉంటాయి. న్యాయవాది ఒకరు ఉంటే వాటిని పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుంది. ఆయన Chairman గా ఉంటే ఇంకా బాగుంటుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : తగాదాలు వచ్చినపుడు వాటిని పరిష్కరించుకోవడానికోసం ఇది ఏర్పాటుచేసుకొంటున్నాము. ఒకరిని Board వారు నియమిస్తారు. ఇంకొకరిని aggrieved officer, ఆయనకు సంబంధించిన మనిషి దానిలో ఉంటే,

ఆయన lawyer ను పిలుచుకొని వచ్చి ఆయన point of view explain చేయడానికి వీలుంటుంది. అటువంటి వారిని University appoint చేస్తే, University Vakil కాబట్టి University తరపున argue చేస్తున్నాడని చెప్పవచ్చు. అటువంటి అవకాశం రాకుండా aggrieved officer తనకు కావలసిన advocate ను తీసుకొనివస్తే న్యాయంగా న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో అటువంటి ప్రొవిజన్ పెట్టినాము. దానికి ఏ విధమైన ఆక్షేపణ ఉండకూడదని నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— The question is :

"In clause 34, for the words 'one member nominated by the officer or teacher concerned', substitute the words 'one member nominated by the Vice-chancellor who has knowledge of law and courts'."

The amendment was negatived.

Mr. Speaker :— The question is -

"That clause 34 do stand part of the Bill"

The motion was adopted.

clause 34 was added to the Bill.

CLAUSE 35

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీనిలో ఒక చిన్న సమస్య వున్నది General fund of theUniversity అని కలపడంలో ఆక్షేపణలేదు. కాని జరుగుతున్నటువంటిది ఏమో చూడాలి. Earmarked గా ఉన్నా, కొన్ని amounts ను general fund లో కలిపేసి ఇంకో దానికి ఇస్తున్నారు. జిల్లాపరిషత్తులలోను, సమితులలోకూడా ఇలా జరుగుతోంది. Education department, teaching grant ఇస్తే ఏ development schemes లో దానిని ఖర్చుచేయడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా ఏ పనికి earmark చేయబడిన మొత్తం ఆ పనికే వినియోగించటం మంచిది.

శ్రీ ఎ. బిరదామిరెడ్డి : అటువంటివాటికి specific గా provide చేసినాము. Sub-clause (ii) లో ఉన్నది.

Mr. Speaker :— The question is :

"That clause 35 do stand part of the Bill"

The motion was adopted.

Clause 35 was added to the Bill.

clause 36

Mr Speaker :— The question is :

"That clause 36 do stand part of the Bill"

The motion was adopted.

Clause 36 was added to the Bill.

clause 37

Mr. Speaker :— The question is :

"That clause 37 do stand part of the Bill"

The motion was adopted.

Clause 37 was added to the Bill.

clause 38

Sri A. Balarami Reddy : Sir, I beg to move :

"Add the following words at the end of sub-clause (c) of clause 38 : 'and the manner of resolving the disputes in respect thereof'."

Mr. Speaker :— Amendment moved.

శ్రీ టి. నాగిరెడ్డి ; ఇందులో courses కు సంబంధించి, certificates అని కూడా ఉన్నది. ఇదివరలో degrees, diplomas అని మాత్రమే అన్నాము. ఈ certificates దేనికి సంబంధించి, ఎవరికి ఇస్తారు. ఆ వివరములు తెలియచేయ వలసిందిగా కోరుతున్నాను.

In page 21 when we are talking of courses, there is an item : "relating to courses of study for degrees, diplomas and certificates." That is what we have laid down in clause 22 (2) (d) (iii), whereas when we come to page 27, when we talk of Statutes and Regulations it is said : "the courses of study to be laid down for all degrees and diplomas of the University". I had asked them as to what we exactly mean by 'certificates" to whom do you intend to give these certificates and what kind of educational purpose the certificate serves, and what are the educational qualifications of each person who is going to be given the certificate? It seems to be a very nebulous matter, not settled when we have brought this Bill here. Therefore, I am afraid that it has slipped. I would like to know from the Hon. Minister as to what he exactly meant when that 'certificates' were added in that particular clause No. 22 and why it has been deleted in this clause which we are now discussing.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆ వివరాలు రెగ్యులేషన్స్‌లో వస్తాయండి. Statute provide చేయవలసిన అవసరంలేదు. ఆ వివరాలు అకాడెమిక్ కౌన్సిలువారు నిర్ణయం చేసుకుంటారు.

శ్రీ టి. నాగిరెడ్డి : రెగ్యులేషన్స్‌లో నిర్ణయం చేసుకోవచ్చునంటే యీ క్లాజులో ఎందుకు. "The courses of study to be laid down for all degrees and diplomas of the University". Where was the necessity to add a clause here? In the same clause that particular institution which you want to create 'certificate' institution is removed.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : 38 లో ఏ sub clause చెప్పుకున్నారు ?

Sri T. Nagireddy :— I have been too short and therefore he did not understand The point is this, మనము ఈ బిల్లుద్వారా University కి three powers ఇస్తున్నాము. Education కు సంబంధించి ఆ three powers ఏమిటంటే, ఈ University degrees ఇస్తుంది. నరే, degrees కు, diplo- mas కు సంబంధించినటువంటి courses గురించి regulations, statutes adopt చేయాలని మనము clause

38 లో ప్రకారము. ఈ point ఏమిటంటే, certificates అనేటటువంటివి ఏమిటివి, ఎవరికి ఇస్తారు ? ఏ educational qualifications ఉంటే ఇస్తారు, అనేదానికి regulations వాటికి చేరుకోవాలి కదా అయినప్పుడు ఈ clauseలో "Courses of studies to be laid down for degrees and diplomas" అని అక్కడ for all degrees, diplomas and certificates అని ఎందుకు పెట్టకూడదనేది నా ప్రశ్న.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Certificates అంటే conduct certificates ఉండవచ్చు, లేక ఇంకేదైనా short courses certificate ఉండవచ్చు, కాబట్టి degrees and diplomas are very important అని Universities ఇవ్వవలసియుంటుంది కాబట్టి అని అక్కడ పెట్టినారు.

Sri T. Nagi Reddy : Sir, I raise a point of Order Because I want this clarification to be made, I am telling the hon. Minister that these certificates are intended to be given to what you call, all those people who are youths, who are going to be trained.

ఇక్కడ ఒక course ఉన్నది. నేను పైన చదివాను. Establishment of youth clubs for the development of the interests of the young people in agriculture అని వాళ్ళకు certificates ఇవ్వటానికి, Extension officers కు ఇంక ఎవరికో certificates ఇవ్వడానికి ఎందుకంటే, ఈ education ఆంధ్రదేశములో అంటే 3 కోట్ల మందికి ఇవ్వదలచుకొన్నారు, కదా! Students కు మాత్రమే కాదు. మన ఆంధ్రదేశములో ఉండేటటువంటి 3 కోట్లు జనానికి education ను University ద్వారా ఇవ్వదలచుకొన్నారు. కాబట్టి పూర్తిగా చదువుకొన్న వాళ్ళకు degrees ఇస్తారు, ఇంకా తక్కువ చదువుకొన్నవాళ్ళకు diplomas ఇస్తారు, కనపడినవాళ్ళందరికి certificates ఇస్తారు. కాదని చెప్పమనండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అది కాదండీ, Agriculturists కు కొంతమందికి short term course పెట్టి, దానిని undergo అయినవాళ్ళకి ఒక proficiency certificates ఇవ్వవచ్చునే ఉద్దేశము కనుక, దానిని దాంట్లో చేర్చవలసిన అవసరంలేదు.

Sri T. Nagireddy : Are there not regulations for it ? Are there not Statutes for it.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అది regulations క్రింద వస్తుందని, ఈ degrees, diplomas అనేవి statutes క్రింద provide చేశాము. కాని అవి regulations క్రింద పెట్టుకోవచ్చు.

శ్రీ టి. నాగిరెడ్డి : ఇది నాకు అర్థం కావడంలేదు, మనము చదువుతూ ఉండే టటువంటి clause.....

It is named as Statutes & Regulations and this clause provides for so many things, such as :

"the conditions of registration of graduates and the maintenance of register thereof ;

the entrance or admission of students to the University and their enrolment and continuance as such;

the courses of study to be laid down for all degrees and diplomas of the University :

the conditions under which students shall be admitted to the degree, diploma ....

the conditions of residence of the students of the University and the levying of fees....

the fees which may be charged...."

అన్నింటికి regulations, statutes ఏర్పాటు చేస్తామనీ చెప్పుతున్నాము. నేను అడిగేది, ఇన్నింటికి, మీరు Regulations, statutes ఏర్పాటు చేయదలచుకొన్నప్పుడు, certificates అనేదానికి ఎందుకు regulations and statutes చేయలేదని ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అది short courseకు సంబంధించింది ఆ regulations కు సంబంధించి వేరే course ఉన్నది. అక్కడే దానిని చేసుకోవచ్చు. Academic council కు ఆ అధికారముఇచ్చి, వాళ్ళద్వారా అవి చేసుకోవచ్చు.

Sri T. Nagi Reddy : Can it be done ? I don't know, I am a novice in this matter. I would like to understand whether it can be done. Simply because it is

a certificate and without Statutes and Regulations by a simple resolution of the Board of Managements, can we go on giving certificates to anybody and every body ?

Sri A. Bularami Reddy : Clause 40 provides actually for this arrangement....

Mr. Speaker : His point is, in clause 22 (2), it is stated under Sub-Clause (d) (iii) "relating to courses of study for degrees, diplomas and certificates". The word : 'certificates' is included here. So, in clause 38 also what is the difficulty in adding 'certificates' ?

Sri A Balarami Reddy : Clause 38 relates to statutes, Sir

అది Regulations క్రింద ఈ short course చేసుకోవచ్చు. అధ్యక్షా, చాంబ్లో పెట్టవలసిన అవసరం లేదు.

Mr. Speaker :— Courses of study to be laid down for all degrees and diplomas and certificates of the University.....

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అది Academic Council చేస్తారని ఆ clause లో చెప్పియున్నది. దయచేసి చూడండి.

Mr. Speaker : Then where is the necessity to add 'certificates' in clause 22 ?

శ్రీ టి. నాగిరెడ్డి : నాకు అర్థం అయినంతవరకు ఈ certificates యొక్క purpose ఒకటే, ఈ youths కొంతమందివి.....

శ్రీ ఎ. బలరామిరెడ్డి: Clause 22 says "Powers and functions and duties of the Academic council" ఈ Academic council వాళ్ళు చేసేదాంట్లో ఈ certificates అనే పదమునుకూడా పెట్టినారు. Clause 38 relates to statutes. Board of Government test చేస్తుంది. ఆ తరువాత Board of management చూస్తుంది కాబట్టి statutes కు సంబం

దింని చేరే పెట్టారు. ఇది, Academic Council కు పర్మాటు చేసేదాంట్లో ఈ certificates అనే పదాన్నికూడ పెట్టారు. అది clear గా ఉన్నది.

శ్రీ టి నాగిరెడ్డి : Academic Council చేసేటటువంటి దాంట్లో courses of study for degrees and diplomas and certificatesకు సంబంధించి Academic Council కొన్ని regulations చేస్తుంది. అంతే కదా దీని అర్థము ?

In particular and without prejudice to the generality of the foregoing power, the Academic Council shall be entitled to . . . . . .

(d) make regulations ....

(iii) relating to courses of study for Degrees, Diplomas and Certificates. "

All the same we have also brought the very same here to the Statutes by saying that "Subject to the provisions of this Act, the statutes may provide for all or any of the following matters, namely :-

.....

the Courses of study to be laid down for all degrees and diplomas of the University "

శ్రీ ఎ. బసిరామిరెడ్డి : Clear గా ఉన్నవి. అధ్యక్షా. Academic council చేసేదాంట్లో certificates కూడా ఇవ్వవచ్చు. Clause 38 లో statutes గురించి Board of Management అని పున్నది. గవర్నమెంటు చేసేదాంట్లో ఇవి పెట్టినారు. Academic Council short courses ను పర్మాటుచేసి దాంట్లో ఫిర్తీస్తులైనవారికి ఈ certificates ఇవ్వవచ్చు. ఇది degree courses కు diploma courses కు సంబందించింది. కాబట్టి వీళ్ళకు పెట్టినారు. అది clear గా ఉంది. Academic Council దానికి Regulations పెట్టినారు. clause 40 చూస్తే, వాళ్ళు ఆ Regulations అన్ని చేసుకొనేదానికి అధికారాలు ఉన్నవి. Short Courses చదువు కొన్నవారికి Academic Council కు అధికారము ఇచ్చిన తరువాత, అదే అధికారము statutes లో ఎందుకు provide చేయాలో వాళ్ళు ఏమీ అర్థం కావడంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అట్లా ఒప్పుకొంటే, conditions under which a student shall be admitted for degrees and

diplomas అని ఉన్నది. వాటికి సంబంధించి ఇది లేదు. Certificates courses కు certificates ఇవ్వవలసిన అవసరం లేదా? statutes ప్రకారంగా diploma కు వస్తాడు, degrees కి వస్తాడు, certificate కూడా వుంది. కాబట్టి certificate కూడా statutes ఇవ్వవలసిందే. వారి contention ఏమిటంటే, statutes ఒకటే కాదు, Regulations కూడా వుంటాయి. అవి Regulations క్రింద వస్తుంది అని చెప్పుతున్నారు. Statutes, Regulations ఎప్పుడు వస్తాయో, దానికి కావలసినటువంటి ఒక enabling clause దీంట్లో కాకపోతే ఇంకెక్కడ వస్తుంది అసలు?

శ్రీ టి. నాగిరెడ్డి: అధ్యక్షా, ఆరులు ఒకటి explain చేయమనండి — certificate అంటే ఏమిటి? అది ఎవరికి ఇవ్వాలని వారి ఉద్దేశము? ఆ certificates కు qualifications గురించి కొన్ని అంతర మీరు ఆలోచించారా? లేకపోతే ఈ ఆలోచన అంతా Academic Council కు వదలిపెట్టి వాళ్ళకిష్టము వచ్చినట్లు చేసి ఆ అధికారము, ఆ dictatorship వాళ్ళకే ఇవ్వదలచుకొన్నారా? This is a very omnibus thing which I am not able to digest.

శ్రీ ఎ బలరామిరెడ్డి: Degrees and diplomas అనేవి University లో కొన్ని సంవత్సరాలు చదువుకొని పోయేవాళ్ళకు ఇస్తారు. ఎప్పుడైనా సరే ఒక short course పెట్టి, దాంట్లో ఒక subject ను గురించి ఆ course undergo అయినవారికి certificates ఇచ్చేవానికి Academic council వాళ్ళకు అధికారము ఇచ్చినారు. అది University Statutes క్రింద ఎందుకు రావలెనో నాకు అర్థం కావడంలేదు. పెద్దవి, degrees and diploma courses University లో undergo అయ్యేవారికి దీంట్లో provision పెట్టినాము.

శ్రీ టి. నాగిరెడ్డి: అసలు Statutes లేకుండా ఒక University లో ఒక student ను ఎట్లా చేర్చుకొంటారు?—without a statute laying down that these are the conditions for his admission into the University for undergoing the course, and for you to give a certificate? He should be admitted to the University first before giving him a certificate. How are you going to give a certificate without teaching him any thing at all? So, you must teach him. If you want to teach him, there must be certain conditions laid down if he has to come to the University or anywhere else.

Sri A. Balarami Reddy : For those people who undergo the courses in the college, they will be given either degrees or diplomas. But there may be training for short duration of 15 days or one month in any research station or anywhere and such people who are trained will be given certificates and that power has been given to the Academic Council.

Sri T. Nagireddy : I am thankful for the clarification. When these certificates are going to be given to thousands of people on the basis of training for ten or fifteen days, it is not a very salutary principle for the University to be a kind of Certificate giving body.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : దానికి తప్పు ఏమున్నది?

This is only for Courses of Diplomas. There would not be Certificate Courses. Even now there is a provision for giving two months. training in agriculture and they are given diplomas.

శ్రీ టి. నాగిరెడ్డి : ఈ సర్టిఫికేట్సు యూనివర్సిటి ఇచ్చేవి అని యిక్కడ వున్నది. సర్టిఫికెట్సు యిస్తామని ఒక కొరిలో ఏ పదిమందినో చేర్చి—వారికి agriculture విషయాలు explain చేశాము, నేర్పించాము—అని చెప్పి యీ విధంగా extensive basis మీద ఆంధ్రప్రదేశ్‌లో 33 కోట్ల జనాభాలో తమ యిష్టం వచ్చినవారికి సర్టిఫికేట్సు యివ్వడం జరుగుతుంది.

Without any courses, without any study, without any basis and without any statute! it is not a proper thing for the University to do this.

Sri A. Balarami Reddy. On the other hand, it will help a lot of agriculturists to undergo this short course of training,

Sri T. Nagi Reddy : Where are they to undergo this training? In Tarimela, in my village?

It may be in Tarimela. There is nothing wrong. We can have these courses in Tarimela.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Short courses పెట్టిస్తూడెంట్సును attract చేయడానికి సర్టిఫికెట్సు యివ్వవచ్చును. ఆ 15 కోర్సులయినా యూనివర్సిటీ వారి చెతికే latest technique గురించి నిరడానికి అవకాశం వుంటుంది. వానికి సర్టిఫికెట్సు యివ్వవచ్చును, దానికి యేమి అభ్యంతరం? తప్పులేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆంధ్ర యూనివర్సిటీ 3 months courses నడుపుతోంది. అయితే అడ్మిషన్ కావాలంటే statute వుండాలి. అది లేకుండ చేయడానికి వీలులేదు. Everything should be guided by statute or regulation. ఆ కోర్సు 15 రోజులో. పది రోజులో, ఆ conditions statutes లో సంగతులే చెప్పాలో నాకు అర్థంకావడం లేదు.

Mr. Speaker: Now I am putting the amendment to vote.

The question is :

Add the following words at the end of sub-clause (c) of Clause 38 :

"and the manner of resolving the disputes in respect thereof".

The amendment was adopted.

Mr. Speaker : The question is *:*

That clause 38 as amended do stand part of the Bill,

The motion was adopted.

Clause 38, as amended, was added to the Bill.

Clause 39

Sri T. K. R.Sarma : Mr. Speaker Sir, I beg to move :

Add the following at the end of sub-clause (1) of Clause 39.

'In consultation with the Board.'

Sri Vavilala Gopalakrishnayya: Mr. Speakerr: Sir, I beg to move.

In sub-clause (6) of clause 39, after the words 'sub-section (1) shall, insert the words "be published in the Andhra Predesh Gazette."

M. Speaker: Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ దయారు చేసిన దాటిని గజెట్‌లో పబ్లిష్ చేస్తే మంచిది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: గజెట్‌లో పబ్లిష్ చేయాలంటే కొంచెం difficulty వున్నది. ఇది statutes గా చేసిన వెంటనే గజెట్‌లో వేస్తే, దీనిని అసెంబ్లీ ముందు పెట్టవలసి వుంటుంది గనుక అసెంబ్లీలో modify చేయడంగాని, అసలు లేకుండాచేయడంగాని, చేసే అవకాశంవుంటున్నప్పుడు ముందుగానే గజెట్‌లో పబ్లిష్ చేయడం కాగుండదు, అయితే కాపీ అసెంబ్లీ లైబ్రరీలోవుంటుంది. అందువల్ల gazette publication అవసరంలేదని భావిస్తున్నాను.

ఈ క్లాజులో printer's devil వున్నది.

"In the third sentence of subclause (6) of Clause 39 "and if it is not in session, in the session...."

అనేది omit అయింది. అది లేకపోతే clear meaning రాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ start చేసినప్పుడు ఆ statutes గజెట్‌లో పబ్లిష్ అవుతాయి.

Every statute promulgated by the Vice-chancellor is being published definitely and positively. I do not know what is ... ...

శ్రీ ఎ. బలరామిరెడ్డి: First Statute గవర్నమెంటు చేస్తుంది. బోర్డు పర్మనెంటు పూర్వం గవర్నమెంటు చేస్తుంది. అది అసెంబ్లీముందు పెడతాము. అసెం

క్లిలో చాటిని మార్చవచ్చును. అందువల్ల ముందుగా గజెట్‌లో వేసి, తదుపరి మార్చుట్లే కష్టము.

Mr. Speaker : The question is :

Add the following at the end of sub-clause (1) of cl. 39.

"in consultation with the Board."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

In sub-clause (6) of clause 39, after the wods "sub-section (1) shall," insert the words "be published in the Andhra Pradesh Gazette."

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

That Clause 39, as corrected, do stand part of the Bill.

The motion was adopted.

Clause 39, as corrected, was added to the Bill.

Clause 40

Mr. Speaker : The question is :

That Clause 40 do stand part of the Bill.

The motion was adopted.

Clause 40 was added to the Bill.

Clause 41

Sri Vavilala Gopalakrishnayya :— Mr. Speaker, Sir, I beg to move :

Add the following at the end of Clause 41 :

"And be caused of to be placed before the Legislature for their consideration."

Mr. Speaker :— Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ క్లాజులో చెప్పిన Annual Report అసెంబ్లీముందు పెట్టించాలి.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : Annual Accounts Audit, Reports అవన్నీ ఈ రెండు శాసన సభలముందు పెట్టాలనే ప్రొవిజన్ ఇందులో వున్నది. యీ Annual Report అనేదానిని ఈ Table పైన పెట్టడం మంచిదికాదు. కావాలంటే లైబ్రరీలో పెడతాము.

శ్రీ టి. నాగిరెడ్డి : Annual Report-ఇక్కడ Table పైన పెట్టితేనే సభ్యులు చర్చించడానికి అవకాశం వుంటుంది.

That is only an automatic procedure whether the House will have a right to discuss the Annual Report. When it is placed on the Table of the House, it will give us an advantage to discuss the whole matter in the House if we feel it necessary.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : మిగతారిపోర్టుల్ని సాధారణముందు పెట్టినప్పుడు, ఈ రిపోర్టులోని విషయాలుకూడ చర్చించవచ్చును. అందువల్ల ఇది అవసరంలేదు.

Mr. Speaker :— The question is :

Add the following at the end of Clause 41 :

"And be caused of to be placed before the Legislature for their consideration".

The amendment was declared negatived.

Sri Vavilala Gopalakrishnaiah : pressed for a division.

The House divided : Ayes 33 : Noes 75 : Neutrals Nil :

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

That Clause 41 do stand part of the Bill.

The motion was adopted.

Clause 41 was added to the Bill.

Clause 42.

Mr. Speaker :— The question is :

That clause 42 do stand part of the Bill

The motion was adopted.

Clause 42 was added to the Bill.

Clause 43

Sri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move :

"delete sub-clause (1) of clause 43"

Sri Vavilala Gopalakrishnaiah : I beg to move :

"delete sub-clause (5) of clause 43";

"delete sub-clause (8) of clause 43";

"In sub-clause (8) of clause 43, for the words "three years" substitute the words "ten years".

Sri T. K. R. Sarma : Sir, I beg to move :

"In sub-clause (5) of clause 43, delete the words" and the decision of the Government in the matter shall be final".

Mr. Speaker : Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీనుండి తీసుకొన్న కాలేజికి కాంపెన్సేషన్ యిచ్చే విషయం మంత్రిగారు కాస్తకాదిపై చేయ మని కోరుతున్నాను. ప్రస్తుతం ఈ యూనివర్శిటీ ఆపరేషన్ హైదరాబాద్ను

మాత్రమే పరిమితమవుతుందని మూడేండ్లలోగా, మొత్తం ఆంధ్రప్రదేశ్ ఏరియా అంతకు వస్తుందని అన్నారు. మూడు సంవత్సరాలు చాలా ఎర్లీ అవుతుంది. అందుకు పది సంవత్సరాల టైమ్ పెడితే, ఈ యూనివర్సిటీ ప్రభావం చాలావరకు అన్నిచోట్లకు తెలుస్తుంది. ఇప్పుడు కొన్ని కాలేజీలు తీసుకొంటున్నాము, కొన్ని ఎక్స్టెన్షన్ చేస్తున్నాము. గవర్నమెంటుదగ్గర ఉన్న కాలేజెస్ అన్నీ పరిపూర్ణంగా యూనివర్సిటీ స్థాపనం అవటానికి పది సంవత్సరాల టైమ్ పెడితే, మనం కొంత అనుభవం తెలుసుకొన్నవారం అవుతాము. కనుక 3 సంవత్సరాలకు బదులు, పది సంవత్సరాల తర్వాత అని చేర్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామరెడ్డి : అనేకసార్లు దీనినిగురించి చెప్పాను. అసలు కాలేజీలన్నీ ఒక యూజమాన్యంక్రిందకు తెచ్చి, అక్కడ ఉన్నటువంటి కరెక్యులమ్‌లో యూనిపర్శిటీ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కాలేజీలను మనం ఈ యూనివర్శిటీకి ట్రాన్స్ఫర్ చేస్తున్నామని చెబుతూ మళ్ళీ వాటిని తీసివేయాలంటే అది పిచ్చిపని కాదని మనవిచేస్తున్నాను. ఉస్మానియా యూనివర్సిటీక్రింద పనిచేస్తున్న కాలేజీలకు కాంపెన్సేషన్ విషయం అడిగినారు. ప్రతి యూనివర్సిటీ యాక్టులో ఉన్నటువంటి విషయమే అది. కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్‌ను తృప్తిపరచటానికి కూడ ఇటువంటి క్లాజు అవసరము. కాని అక్కడ మరం కాంపెన్సేషన్ ఇవ్వబోయేది లేదు. ఎందుకంటె అక్కడి బిల్డింగ్స్ అవి ప్రభుత్వాఫ్‌తో కట్టినవి. కనుక కాంపెన్సేషను ఇవ్వటం అనవసరము. కాని, ఏదైనా వాటి మధ్య విభేదాలు వచ్చినపుడు దానిని గవర్నమెంటే తీర్చాలి. మళ్ళీ కోర్టుకుపోయి వ్యవహారం చేసేదానికి వీల్లేకుండా ఉండేటట్లుగా దానికి అధికారం యివ్వబడింది అంతేకాని వేరే ఏమిలేదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : The question is :

Delete sub-clause (1) of Clause 43.

The amendment was negatived.

Mr. Speaker : The question is :

Delete sub-clause (5) of Clause 43.

The amendment was negatived.

Mr. Speaker : The question is :

In sub-clause (8) of Clause 43, delete the words "and the decision of the Government in the matter shall be final."

The Amendment was negatived.

Mr. Speaker : The question is :

Delete sub-clause (8) of Clause 43.

The amendment was negatived.

Mr. Speaker : The question is :

In sub-clause (8) of Clause 43, for the words "three years" sub-stitute the words "ten years"

The amendment was negatived.

Mr. Speaker : The question is :

That Clause 43 do stand part of the Bill.

The motion was adopted.

Clause 43 was added to the Bill.

Clause 2

Sri Vavilala Gopalak ishanyya : Mr. Speaker, Sir I beg to move :

In sub-clause (b) of clause 2, after the words "farm forestry" insert the words "co-operative farming, joint farming co-operatives.

In sub-clause (e) of Clause 2 for the word "Board" substitute the word "Senate."

Mr. Speaker : Amendments moved.

శ్రీ. వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఎగ్రికల్చర్ డెపినిషన్ లో కో-ఆపరేటివ్ ఫార్మింగ్, జాయింట్ ఫార్మింగ్ కో-ఆపరేటివ్స్ కూడ చేర్చాలని నా ఉద్దేశ్యము. దీనిలో లాండ్‌రిఫారమ్స్ అన్న సబ్‌జక్ట్ పెట్టారు. ఎగ్రికల్చర్ లో లాండ్‌రిఫారమ్ అన్నది ప్రత్యేక సబ్‌జక్ట్ కాదు. దానియొక్క ఇంపాక్ట్‌లో వీళ్ళకు ఎడ్యుకేషన్ ఇవ్వాలని అభిప్రాయం ఎప్పుడైతే వచ్చిందో, దాంతోపాటు కో-ఆపరేటివ్ ఫార్మింగ్, జాయింట్ ఫార్మింగ్ కో-ఆపరేటివ్స్‌యొక్క ఇంపాక్

కూడ యీ ఎగ్రికల్చర్‌లో ఏర్పడటం చాలా అవసరంగా ఉంటుంది. కో-ఆపరేటివ్ ఫార్మింగ్, జాయింట్ ఫార్మింగ్ కో-ఆపరేటివ్స్ - అది గవర్నమెంట్ డిక్లేర్ చెసిన పాలసీ, సెకెండ్ పాలసీ, థర్డ్ ఫైవ్ యియర్ ప్లాన్-మిడ్‌టర్మ్ ప్లాన్‌లో రి-ఎప్రయిజల్‌లో కూడ క్లియర్‌గా చెప్పారు. అండ్ రిఫారమ్స్ సరిగా జరగలేదని చెప్పారు. అది కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ద్వారానే చెస్తామని గవర్నమెంట్ చెప్పింది. దానిని ఇంప్లిమెంట్ చేయడానికి కావలసిన ఎడ్యుకేషన్, ఎక్స్‌టెన్షన్, ఎక్స్‌పీరియన్స్ దానిలో చేర్చితే బాగుంటుందని యీ రెండుకూడ దానిలో చేర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : ఎగ్రికల్చర్ డెఫినిషన్‌లో కో-ఆపరేషన్ అన్నపదం ఇన్‌క్లూడ్ చేసిఉన్నాము. కో-ఆపరేటివ్‌కు సంబంధించిన అన్ని విషయాలు అక్కడ చేర్చడానికి వీలుంటుంది. కాబట్టి యీ కో-ఆపరేషన్ అన్నపదం ఉన్న తరువాత కో-ఆపరేటివ్ ఫార్మింగ్, జాయింట్ ఫార్మింగ్ కో-ఆపరేటివ్స్ అన్న పదములు అవసరం లేదని మనవి చేస్తున్నాను

Mr. Speaker : The question is :

In sub-clause (b) of Clause 2 after the words "farm forestry" insert the words "co-operative farming, joint farming co-operatives."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

In sub-clause (e) of Clause 2 for the word "Board" substitute the word "Senate."

The amendment was negatived.

Mr. Speaker : The question is :

That Clause 2 do stand part of the Bill.

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 1.

Sri Vavilala Gopalakrishnayya :— Mr. Speaker, Sir, I beg to move :

For sub-clause(1) of Clause I substitute the following:

This Act may be called the Andhra Pradesh Rural University Act, 1963.

Mr. Speaker : Amendment moved.

(Pause)

I think there was enough discussion about it.

శ్రీ. వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఎగ్రికల్చర్ యూనివర్సిటీ అనే పేరుకుబదులు రూరల్ యూనివర్సిటీ అని పేరుపెట్టాలని కోరుతున్నాను. గాంధీగారు వ్రాసిన ఒక పుస్తకంలో ఉన్న ఒకవిషయం మనవిచేస్తాను.

The establishment of Rural University would revolutionise college education, related to national interests.

యావత్ గ్రామ జీవితానికి సంబంధించిన విషయాలను గురించిన విద్య నేర్పితేనే అది నిజమైన విద్య అవుతుంది లేకపోతే కాదన్నారు. ఇప్పుడు యీ విధంగా పేరుమార్చి, కనీసం రూరల్ ఎట్‌మాస్‌ఫియరైనా క్రియేట్‌చేస్తే కాస్తం టుందని నా ఉద్దేశ్యం. రూరల్ యూనివర్సిటీ అని పేరు ఉంచే మిగతా కార్య క్రమాలు తరువాత ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చును. కనుక నాయొక్క యీసవరణ అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. బలరామరెడ్డి : క్లాజు 3 చర్చ సందర్భంలో మనవి చేశాను. ఇందులో ఎగ్రికల్చర్, దాని రిసర్చ్, దాని ఎడ్యుకేషన్, ఎక్స్‌టెన్షన్ ఇవి - ప్రధానంగా తీసుకోవాలని ఉద్దేశించాము. కనుక వారి సవరణ అంగీకరించటానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker ; The question is :

For sub-clause (1) of clause I substitute the following:

This Act may be called the Andhra Pradesh Rural University Act, 1963.

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That clause 1 do stand part of the Bill".

The motion was adopted. Clause 1 was added to the Bill.

Preamble.

Mr. Speaker: The question is:

That preamble do stand part of the Bill.

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri A. Balarama Reddy:—Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh Agricultural University Bill, 1963 as reported by the Regional committee be read a third time".

Mr. Speaker: Motion moved.

శ్రీ. టి. నాగిరెడ్డి: అధ్యక్షా, మనం యీ నాడు ఒక ప్రధానమైన చట్టాన్ని పాస్ చేస్తున్నాము. దాని ప్రధానమైన ఉద్దేశ్యం — ఆంధ్రదేశంలో ఎగ్రికల్చర్ ప్రొడక్షన్ చాలా తక్కువగా ఉన్న కారణంచేత ప్రధానంగా యీ చట్టం పాస్ చేస్తున్నామన్నది మన దృష్టికి వచ్చింది. కాని, ఎందుకుగాను ప్రొడక్షన్ అభివృద్ధి కావటం లేదు అన్నది జాగ్రత్తగా పరిశీలించుకుంటే, యీ చట్టం పాస్ చేసి యీ యూనివర్సిటీ క్రింద రిసర్చ్, ఎక్స్టెన్షన్ ఇచ్చినట్లయితే తప్పనిసరిగా మన దేశంలో ప్రొడక్షన్ పెరుగుతుంది అన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే, అది పొరపాటని, తప్పని నేను ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను. ఈ యూనివర్సిటీ ఆ కార్యక్రమాన్ని మాత్రం నెరవేర్చలేదు అన్న విషయాన్ని ప్రభుత్వం ఎంతత్వరగా తన దృష్టికి తెచ్చుకొంటే అంతమంచిది. అమెరికా దేశంలో ఇలాంటి యూనివర్సిటీ ఏర్పడినపుడు బ్రహ్మాండంగా అక్కడ భూములు దండిగా వున్నవి. మనుష్యులులేరు, మనుష్యులు తక్కువగా ఉన్నప్పుడు, ఆ భూములు సేద్యం చేయవలసివస్తే దానికి ఒక మెకానికల్ కల్టివేషన్ అవసరమయినది. అటువంటి మెకానికల్ కల్టివేషన్ జనానికి అందించటానికిగాను ఒక వ్యవస్థ నిదానంగా గ్రో అయినది. అమెరికాలో ఇట్లా అసెంబ్లీలో కూర్చుని, పాస్ చేసి, యీ విధంగా ఆమలు జరపడం ద్వారా కాదు వచ్చింది. అలాంటి పరిస్థితులలో ఏర్పడినటువంటి కొన్ని లాండ్ కాలనైజేషన్‌కు సంబంధించిన అభిప్రాయాలను ఈనాడు మనం భారతదేశంలో ఎగ్రికల్చర్ అభివృద్ధికిగాను దీనిని తీసుకువస్తున్నామని చెబితే,— ఇది మనదేశంలో ఉన్న

authority లేదని, దీనివల్ల మనం యింకా direct గా జనంలోకి పోగ్గలుగుతామని మంత్రిగారు చాల చెప్పారు. ఏ విధంగా duplication of authority పెరగబోతున్నదో నేను అధ్యక్షులవారికి చాలసార్లు clauses లో చూపించాను. ఈ Universityలో Director of Agriculture, Director of Research అని వరసగా ఈ డైరెక్టర్ల పెంపుదల ఎక్కువ అవుతున్నది. Administarative centre మనకు తెలుసు. ఒక సెక్రటరీతో డైలుదేరితే అతని క్రింద Joint Secretary. అతని క్రింది Assistant Secretary. అతని క్రింద Deputy Secretary. ఒక్కొక్క సెక్రటరీకి ఒక్కొక్క Office. ఈ ఆఫీసులలో సూపరింటెండు లేకపోతే head clerk. వానికి subordinate clerk. We have seen it with our eyes. We have experience, you Strted a department. It grows even without your knowledge. That is a fundamental point which a Government should understand and which the Ministry should take care of. ఈ రోజున duplication of work జరగబోతున్నది. Agriculture department కు, Universityలో మనం అభివృద్ధిచేస్తూ ఉండే Agriculture Departmentకు co-ordination ప్రారంభించ దలచుకున్నాము. ఇదంతా duplication, complication తప్ప simplification కాదు అనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. Financesకు మనం చాల కష్టపడుతున్నాము. దేనికి చూచినా డబ్బులేదు అంటున్నాము. ఈ సందర్భంలో ఎక్కడ నుంచో రు. 75 లక్షలు వస్తాయని. కోటి రూపాయలు వస్తాయని, ఈ నాడు non-recurring expenditure కు కోటి 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం అంటే recurring expenditure సంవత్సరము, సంవత్సరము రు. 5 లక్షలు ఖర్చుపెట్టడం ఈ ప్రభుత్వానికి plans లేవు. priorities లేవు, ఏది పెంపుదల చేస్తే దేశానికి ఉపయోగం, ఏ department గాని. ఏ plan product గాని మనం create చేస్తే, వానివల్ల ఫలితాలు వస్తాయని ఆలోచించకుండా priorities లేకుండా, non-plan method లో ఈ నాడు ఈ plan అమలు జరుపుతున్నారు అనే దానికి యింతకు మించిన దృష్టాంతం వే రొకటి లేదని ఖచ్చిత మైన అభిప్రాయం. ఇప్పుడు bill pass అవుతోంది. మీరు pass చేసినటువంటి ఈ బిల్లును, మీరు అనుకొన్నటువంటి వాటికి దగ్గరకు వచ్చేటట్లుగానైనా జాగ్రత్తగా ఎప్పటి కప్పుడు పరిశీలించి reports తెప్పించండి, దీనిని ఆచరణలో పెట్టేటప్పుడు మంచి results వచ్చేటట్లుగా ప్రయత్నం చేయండి అని నేను కోరుతున్నాను.

శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య : అభిప్రాయ భేధాలతో మనం చర్చలు చేసుకొన్నాము. చివరకు Bill pass చేశాము. Bill pass చేసిన తరువాత వచ్చే కార్యక్రమం చాల చిక్కువగా ఉన్నది. ఉదాహరణకు West Godavari District లో package scheme మొత్తం review చూస్తే American

Ford Foundation వారు ఒక పెద్ద report వ్రాశారు. Agricultureకు ఎన్ని చేసినప్పటికి land reforms అమలు జరిపి, దానికి కావలసిన guarantee tenure వానికి యివ్వనన్నాళ్ళు చేసినదంతాకూడ యితర ఖర్చులు అవుతుందిగాని దానికి కావలసిన prerequisites పూర్తికాలేదు అని వారు దానిలో చెప్పారు. సామాన్య వ్యవసాయంలో చిన్న రైతాంగం 12 ఎకరాలనుంచి 8 ఎకరాలలోపు ఉన్నవాళ్ళు ఎక్కువ develop చేస్తారు అని. American review అనే పేపరులో అమెరికన్స్ వ్రాశారు. ఒక పెద్ద article వ్రాసి ఏ ఏ రాష్ట్రాలలో ఎట్లా పరిణామాలు వచ్చినాయో చూపించి మన ఆంధ్ర రాష్ట్రంలో చిన్న చిన్న భూస్వాములు యింతవరకు ఎంత పని చేయగలిగినారో, పెద్దవాళ్ళవల్ల production ఎట్లా పెరగలేదో అదికూడ చెప్పారు. నేను యితరులు చెప్పినది చెప్పలేదు. ఈ idea అక్కడనుంచి వచ్చినది కనుక వాళ్ళయొక్క ఆలోచనలు అమలు జరపడానికి ప్రయత్నించి నప్పటికీ land reforms, prerequisites of the peasants చేయక పోయినట్లయితే లాభం లేదు. ఆహార పదార్థాలు తయారు చేసినప్పుడు ధరవరులలో అనేకమైన లేడాలు వచ్చి ఎవడైతే ఉత్పత్తి చేస్తున్నాడో అతనికి అనుభవానికి అధిక ధర పెట్టి కొనుక్కోవలసి వస్తున్నది. అమ్మేటప్పుడు తక్కువధరకు అమ్మవలసి వస్తున్నది. దానికి కావలసిన Insurance వగైరా చేసినప్పుడే theoretical గా జరిగేటటువంటి వ్యవసాయం జరుగుతుంది. Extension యిదివరకు జరగలేదు. Research యిదివరకు జరగలేదు కనుక దానిని పెంచుతున్నాము అంటున్నారు. ఆంధ్ర దేశంలో అక్కడక్కడ research centres ఉన్నాయి. వాటిని intensify చేసే ప్రయత్నం చేయండిగాని concentration అనే ప్రయత్నంతో వాటిని dilute చేసే ప్రయత్నం చేసినట్లయితే నష్టపడతాము. ఆ ప్రమాదం ఉన్నది. అందువల్ల ఆ Universityలో జరిగే దానిని ప్రజలకు ప్రయోజనంగా దేశానికి ప్రయోజనంగా అధికారోత్పత్తికి ప్రయోజనంగా చేసి భారత దేశాన్ని స్వయంసమృద్ధం చేయడంలో, advanceగా ఉన్నటువంటి ఆంధ్ర agricultural economy యింకా advance అయ్యేటట్లు చూడమని చెపుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అధ్యక్షా, శ్రీ వాగిరెడ్డిగారు మాట్లాడుతూ mechanical application avoid చేయవలెనని చెప్పారు. మొట్టమొదట బిల్లు ప్రవేశ పెట్టేటప్పుడు, తరువాత చర్చలకు reply చేసేటప్పుడు చెప్పాను. ఇతర దేశాలలో ఉన్న విధానాలను తీసుకువచ్చి యిక్కడ ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యం ఏమాత్రం కాదు. University establish చేయాలనే దానిలో గవర్నమెంటు యొక్క ఉద్దేశ్యం చెప్పినాను. మన దేశానికి ఏది మంచిదో, మన research ని అభివృద్ధి చేసుకొనే దానికి ఏది మంచిదో అనుదినం నూతన పద్ధతులలో technical knowledge ఒకవేళ ఇతర దేశాలనుంచి తీసుకోవచ్చుగాని మన దేశానికి, మన రైతులకు మన పరిస్థితులకు అనుకూలమైన విధంగా ముందుకు పోవాలని ప్రయత్నం చేస్తున్నాము గాని ఇతర

దేశాలలో ఉండే పద్ధతిని తు. చ. తప్పకుండా copy కొట్టి ఈ దేశంలో ప్రవేశపెట్టాలని ఉద్దేశ్యం మాత్రం లేదని నేను వారికి గట్టిగా హామీ యిస్తున్నాను. Production పెరగాలి అంటే Agriculture Department కు ఉండే burden కొంత తగ్గించి కేవలం production అనేది target గా వారికి యిచ్చి దానిని వాళ్ళద్వారా సాధించడానికి ప్రయత్నం చేయాలి గాని research, extension, education ఈ భారం అంతా వాళ్ళపైన పెట్టి పని చేయమనడం న్యాయం కాదు. ఈ భారం వాళ్ళపైనుంచి పోయినప్పుడే soil research, soil analysis, package programmes, కంటూర్ బండింగ్ మొదలైన కార్యక్రమాలు అంతా అభివృద్ధి చేసి, రైతులకు కావలసిన క్రొత్త విధానాలంతా నేర్పించి జాగ్రత్తగా వ్యవసాయం చేసుకొనేదానికి కావలసిన అప్పు కూడ యివ్వాలి. ఇప్పుడు మనం ఎంత చేసిన గాని అనేకమంది చిన్న రైతులకు చేయవలసిన ఉపయోగం సకాలంలో చేయకపోవడం వల్ల production తగ్గిపోతున్నదని నాగిరెడ్డిగారు చెప్పినారు. వారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. చిన్న వ్యవసాయదారులకు కావలసిన సహాయం చేయవలసిన ఉద్దేశ్యముతోనే ప్రభుత్వం యీనాడు ముందుకు పోతున్నది. రిజర్వు బ్యాంకు ద్వారా గాని, కో ఆపరేటివ్స్ ద్వారా వారికి మెక్సుగా లోన్సు యిచ్చి సహాయం చేస్తున్నాం అంతే గాక, చిన్న రైతులు, పంట పండిన తరువాత అప్పులు తీసుకోవాలనే విధానాన్నికూడ ప్రవేశపెడుతున్నాం. ఈ పద్ధతుల ద్వారా వెడుతూ, అగ్రికల్చర్ డిపార్టుమెంట్ పై కొంత కార్యభారాన్నితగ్గించి, ప్రొడక్షన్ పెర్చేవిధంగా చేస్తున్నామని మనవిచేస్తున్నాను

తరువాత, లాండ్ రిఫార్మ్స్, సెలెక్టివ్ లేని యీ దేశంలో ప్రొడక్షన్ తగ్గిపోతున్నదని experts చెప్పినట్లుగా కూడా వారు చెప్పారు, అందుకనే మనం లాండ్‌రిఫార్మ్స్ చట్టాన్ని తెచ్చుకున్నాం. అన్ని రకాలైన కట్టుదిట్టాలతో సెలెక్టివ్ బిల్లును ప్రవేశపెట్టుకుంటున్నాం. వాటిని గూర్చి నేను ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. టాప్ హెవీ ఎక్స్‌పెండిచర్ తగ్గించమని కూడా నాగిరెడ్డిగారు చెప్పారు. ఊరికే expenditure పెర్చేయాలనే వుద్దేశంలో ప్రభుత్వం లేదు, అయితే అగ్రికల్చర్ రిసెర్చికి మాత్రం యిప్పుడు మనం ఖర్చుఅవుతున్నదికూడా స్వల్పమేనని మనవిచేస్తున్నాను.రైతులకు అవసరమైనంత knowledge లేకపోవడంవలన పైరు పంటలు నష్టమయే, ప్రమాదముంది అందువలన రిసెర్చిపై ఎక్కువ ఖర్చుచేసి,ఆ ఫలితాలను రైతాంగానికి అందీయడంద్వారా పైరు పంటల నష్టాన్ని తగ్గించవలసి వున్నది. ఆ విధంగా రిసెర్చిపై యింకా ఎక్కువగా ఖర్చుచేయవలసిన అవసరమున్నది. చర్చను ముగిస్తూ ఇందులో duplicacy avoid చేయాలని నాగిరెడ్డిగారు చెప్పిన విషయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. దీనిని avoidచేయాలనేవుద్దేశ్యంతో బిల్లు తీసుకురావడం జరుగుతున్నదని కూడా గమనించాలి. రాష్ట్రంలో అధికోత్పత్తి సాధించడానికై ప్రభుత్వం కృషి చేస్తున్నదని వారికి హామీ యిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :— The question is :

"That the, Andhra Pradesh Agricultural University Bill 1963 (as reported by the Regional Committee) be read a third time.

The motion was adopted.

Mr. Speaker :— The Minister for Municipal Administration will move the Andhra Pradesh Municipalities Bill, 1963.

THE ANDHRA PRADESH MUNICIPALITIES BILL, 1963.

Sri A. Venkataramayya :— I beg to move :

"That the Andhra Pradesh Municipalities Bill, 1963 be read a first time".

Mr. Speaker :— Motion moved.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎ. వెంకట్రామయ్య : అధ్యక్షా, 1963 సంవత్సరపు ఆంధ్రప్రదేశ మునిసిపాలిటీల బిల్లును మొదటిసారి చదువుటకై మీ అనుమతిని కోరుతున్నాను.

అధ్యక్షా,మునిసిపాలిటీలకు సంబంధించి ఆంధ్రదేశములోను, తెలంగాణా ప్రాంతములలోను వేరు వేరు విధానాలతో కార్యక్రమాలు జరుగుతున్నవి. ఆంధ్రదేశములో అమలులోనున్న 1920 వ సంవత్సరపు చట్టము, 1956 వ సంవత్సరపు తెలంగాణా చట్టమును ఈ రెంటిని సమన్వయపరిచే అవకాశం వచ్చినది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చక్కటి పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టాలనే ముద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది, పట్టణాలలో వారే చక్కగా పరిపాలన సాగించుకునే నిమిత్తం ఒక సుసాంప్రదాయాన్ని కూడా తీసుకురావడం జరుగుతున్నది. ఇది పూర్వకాలం,వేదకాలాలనుండి పెద్దలు చెబుతున్నదే. ఋగ్వేదంలో 10వ మండలములో,91వ సూత్రంలో మండలాల గూర్చి, సంఘాల ఏర్పాటుగూర్చి చక్కగా చెప్పడం జరిగింది, అలాగే, ఆధర్వణవేదంలోని ఏడవ కాండలో 12 వ సూత్రంలో యిటువంటి కార్యక్రమాన్ని గూర్చి చెప్పడం జరుగుతున్నది. ఆ ప్రజాస్వామ్యబద్దమైన సుసాంప్రదాయాలను ఏర్పాటుచేస్తూ పెద్ద మార్పులతో యీ బిల్లు తీసుకువస్తున్నాము. భారతదేశంలోనే గాక, అనేక యితర దేశాలలోకూడా పూర్వం కొన్ని సంఘాలద్వారా, కమిటీలద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తూ వుండేవారు అయితే, బ్రిటిషువారు తమయొక్క పలుకుబడి పోకుండా వుండే నిమిత్తం ముసిపాలిటీ పరిపాలనావిధానాలకు సంబంధించి, ఉద్యోగులను నియమించి, కార్యక్రమాన్ని నిర్వహించడం మనకు తెలిసిన విషయమే. ఆ విధానం యిప్పటివరకూ ఆచరణలో వుండనే వున్నది, ఆ విధంగా కాకుండా పరిపా

లనా విధానాన్ని నిర్వహించే నిమిత్తం అక్కడి ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ ఒక సంఘం ఏర్పాటుచేసి, ఒక కమిటీని ఏర్పాటుచేసి కొనసాగించాలనేది యీ బిల్లులో ముఖ్యమైన ఉద్దేశమని నేను ప్రత్యేకంగా తమకు మనవిజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఈ బిల్లులో కొత్తగా ఏర్పాటుచేసిన విషయాలను చెబితే బాగుంటుంది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య : బిల్లులో కొత్తగా ఏర్పాటుచేసిన విషయాలనే నేను మనవి జేస్తున్నాను. బిల్లులో ముఖ్యమైనది ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్మాణం. సింగిల్ ట్రాన్స్‌ఫరబ్ల్ వోటింగు సిస్టం ప్రకారమే యిది ఏర్పడుతుంది. కమిషనర్‌గా కాకుండా అక్కడ సెక్రటరీగా వారు కూర్చుని వారు ప్రధానమైన కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశాలు ఏర్పాటుచేయడం జరిగింది. ప్రజాప్రతినిధులుంటారు. కాబట్టి tax encroachments కు సంబంధించిన కార్యక్రమాలు సెక్రటరీకి యివ్వడం జరిగింది. M.L.As. కు M.L.Cs కు కూడ అందులో ఏర్పాటు చేయడం జరిగింది, ఇది యిదివరకు లేదు. M..L.Cs, M L.As. గ్రామ ప్రాంతాలలో వుండేవారు ex-officio-members గా వుండడానికి provisions వుందని మనవి చేస్తున్నాను. చైర్మన్ను, వైస్ చైర్‌మన్‌ను ఎన్నికలలో గాని, వారిపై వచ్చే అవిశ్వాస నిర్మాణాల విషయములోగాని వీరికి ఓటింగులేకుండా కూడావుందని మనవిచేస్తున్నాను. పట్టణాలకు సమిష్టిగా ఒక plan వేసేప్పుడు యీ ex-officio member గా వుండే అసెంబ్లి కౌన్సిలు మెంబర్సుకు ఓటింగు హక్కు వుంటుంది కాని యితర కార్యక్రమాలు విషయములో ఓటింగు హక్కు వుండడానికి వీలులేదని సూచన ప్రాయంగా వుందని మనవి చేస్తున్నాను. M.L.As, M.L Cs కూడా Chairman గా గాని Vice Chairman గా గాని contest చేయడానికి కూడా అవకాశం లేదు. పట్టణాలలో పరిపాలనా విధానం చక్కగా తెలిసిన పెద్దలు వుంటే ఒకరిని Elderman గా తీసుకొని ఆ కౌన్సిలు ఎన్నిక చేసుకోడానికి అవకాశం ఉన్నది వారికికూడా ఓటింగు హక్కు లేదు. చైర్మను, వైస్ చైర్మను పదవులకు రావడానికికూడా అవకాశం లేదు. పన్నులు విషయంలో ధనికులకు, బీదవారికీ తేడా మాపించాలని, కొద్ది ఆస్థి ఉన్నవారికి తక్కువ taxఎక్కువ ఆస్థి ఉన్నవారికి ఎక్కువ tax ఉండేటట్లు graded taxation కూడా ఏర్పాటు చేయడం జరిగింది. బకాయి లేకుండా 25 సంవత్సరం tax ఒకేసారి కట్టిన వారికి rebate కూడా యివ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది, ఒక area లో 25 వేలమంది population ఉన్నట్లయితే ఆ ప్రాంతమున్నూ వారి అనుమతిలో పురపాలక సంఘంగా ఏర్పాటుచేయడానికి ఇందులో అవకాశం కలుగజేయడం జరిగింది. ఇప్పటి ఆంధ్ర అక్టులో octroi tax లేదు, కొంచంగానా అక్టులో వున్నది. దానిని గురించి వాదోపవాదాలున్నాయి. గౌ. సభ్యుల అభిప్రాయం స్వీకరించిన తరువాత దానిని గురించి ఒక చక్కని నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనుకొంటున్నాను. పురపాలక సంఘాలు నిర్వహించ బడాలంటే, ప్రజలకు సౌకర్యాలు చేయాలంటే

ఆర్థిక స్థోమత కలిగించడానికి అవకాశాలుండాలి. గౌ. సభ్యులు అందుకుగాను తగు సూచనలు చేయవలసివుందని వారి దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర తెలంగాణాలలోని రెండు చట్టాలను సమన్వయ పరచాలని తెచ్చిన ఈ బిల్లులో చక్కని కార్యక్రమాలు నిర్వహించుకోడానికి వీలున్నది. పరివర్ధమంగా ఆంధ్రరాష్ట్రంలో నూతనమైన చైతన్య వంతమైన బిల్లు ఈ సభ సమక్షంలో, గౌ. సభ్యుల ఎదుట వున్నదని మనవిచేస్తూ తమ నుంచి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (యల్లందు) అధ్యక్షా, దీర్ఘకాలంగా మనం ఎదురు చూస్తున్న మున్సిపాలిటీల బిల్లు సమగ్రరూపంలో యీనాడు మనముందుకు వచ్చింది. ఎజెండాలో వున్నదానినిబట్టి మంత్రిగారు ప్రతిపాదించిన దానిని బట్టి యీబిల్లు సెలక్టు కమిటీకి వెళ్ళవలసి వున్నది, అక్కడ అనేక మార్పులకుకూడ అవకాశం వుంటుందనుకుంటాను. నాకు తట్టిన విషయాలు సూచనప్రాయంగా చెబుతూ, ఏవిధంగా సవరించడం అవసరమో ఆసేది మనవి చేస్తాను. క్లాజు(3)లో 25 వేలకు పైగా జనాభావున్న ప్రతి ప్రాంతాన్ని తప్పనిసరిగా మున్సిపాలిటిగా declare చేస్తామని, యితర సందర్భాలలో ప్రభుత్వం అవసరమనుకుంటే declare చేయవచ్చు అనిపెట్టారు. 25 వేలకుపైగా జనంవున్న ప్రతిస్థలం declare చేస్తామంటే మున్సిపల్ కార్పొరేషను సంగతి ఏమవుతుంది? ఇది మున్సిపల్ కార్పొరేషను ఆక్టును రద్దుచేస్తుందా? ఆ ఏరియాకుకూడ వర్తిస్తుందా? ఇతరప్రాంతాలలో ప్రభుత్వం అవసరం అనుకున్నప్పుడు 25 వేల జనాభాకు తక్కువ వున్నచోట కూడ దీనిని వర్తింప జేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అనుమానాస్పదంగా వుంది. M. L. A.కు అవకాశం యిస్తామన్నారు. వీరు యిదివరకే సమితుల లోను సభ్యులుగా వుంటున్నారు. ఆ సభ్యత్వం; అర్హతలు ఏమవుతాయి, అక్కడ యిక్కడ dual role play చేస్తారా? సమితులలోను, జిల్లా పరిషత్తులలోను వుంటూ, మున్సిపాలిటీలలోకూడా సభ్యులుగా వుంటారా? Local authorities తో ఏదైనా ఒకచోటవుంటే సరిపోతుందని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు చేసినచోట ఒక ఆఫీసరును ఏర్పాటు చేస్తామని క్లాజు (7)లో వుంది. అసలు కొత్తగా ఏర్పాటు చేయడమనే సమస్య ఎందుకు వస్తుంది? పంచాయితీలు ఏర్పడ్డాయి. Major Panchayats వున్నాయి. 25 వేల జనాభాకుపైగా వున్నవాటినే మున్సిపాలిటీలుగా మార్చే చర్య తీసుకోవచ్చు. Local Authorities తో cover కాకుండా ఒక్క గ్రామంగాని, పట్టణంగాని లేనేలేదు. పంచాయితీగా గాని, మరొక రూపంలోగాని పనిచేస్తున్న Local authority ని తాత్కాలికంగా మున్సిపాలిటీగా అంగీకరిస్తున్నామని. ఎన్నికలకు అవసరమైన ప్రాథమిక ఆ కమిటీయే చేయవలసి వుంటుందని ఎందుకు తెలుపరాదు. ఎన్నికల ప్రాతిపదిక తయారుచేయడానికి ఒక ప్రత్యేక అధికారి ఎందుకు? 8వ క్లాజులో రిజర్వేషన్స్ గురించి Proviso to Clause 8 (1) (c)

Provided that no seat shall be reserved for the Scheduled castes or the Scheduled Tribes if at the last census they constituted more than one half of the total population of the municipality.'

మున్సిపాలిటీలలో Scheduled eastes, Tribes-one half of the population కు above పోయే అవకాశ మున్నదని ప్రభుత్వం ఆలో చిస్తు న్నదా? అయితే అట్టి ఉదాహరణకూడ చెప్పవలసిన అవసరం వుంటుంది. క్లాజు (3) లో 25 వేల జనాభాకు తక్కువగావున్న మున్సిపాలిటీగా declare చేయవచ్చినవి. మున్సిపాలిటిలను పెంచే ఆలోచనవస్తే చిన్న చిన్న గ్రామాలను కూడా మున్సిపాలిటీలుగా declare చేయడంద్వారా Scheduled Tribes, Castes population 50% కంటే ఎక్కువ వున్నట్లయితే రిజిష్టరుకు వుందదనే పద్ధతిలో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఊహకు అందని విషయం. Municipality పెట్టదలచుకున్నప్పుడు ఆ area లో 50% and above షెడ్యూల్డు కాస్టు, ట్రైబ్స్ పాపులేషను వుంటుందని ఆలోచించడం సరైన విధానం కాదనుకుంటాను. Scheduled Castes కు, Tribes కు reservation కు సంబంధించి 1/4 మించి వుండడానికి వీలులేదంటున్నారు. ఎందువల్ల? వారి పాపులేషను పర్సంటేజినిబట్టి దామాషా ప్రకారం seats యివ్వాలని పంచాయితీ బిల్లులో తెచ్చిన పద్ధతిలో ఇక్కడ ఎందుకు వుండకూడదో ఆలోచించాలని కోరుతున్నాను. మున్సిపాలిటీ కాన్స్టిట్యూయన్సీలు డివిజన్ విషయంలో last census ను ఆధారం చేసుకొని చేస్తామని, as it is గా 10 సంవత్సరాలుంటాయని అన్నారు. మద్రాసులో 10 సంవత్సరములకు ఒకసారి సెన్సస్ జరుగుతాయి. ఒకసారి census అయినాక census జరిగేవరకు as it is గా continue అవుతాయని, ఒక ఏరియాను యెందులో నైనా కలపాలంటే ఎందులో కలపాలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని యిక్కడ పెట్టారు. ఈ రకంగా పెట్టడంవల్ల ఎన్నో అనర్థకాలకు దారి తీస్తుందనేది అనుభవం తెలుసుకున్నాము. ఈ సెషన్‌లోనే గుంటూరు మునిసిపాలిటీకి సంబంధించి చర్చకువచ్చింది. అయిదువేల ఓటర్లున్న ప్రాంతాన్ని ఒక నియోజకవర్గం గాను రెండువేల ఓటర్లున్న ప్రాంతాన్ని ఒక నియోజకవర్గంగాను విభజన చేయడం, ఇలా పెద్దఎత్తున తారుమారు చేయడంవల్ల స్వప్రయోజనాలకు ఉపయోగపడేట్లు party in power సృష్టించిందని మేము అంటే కాదని వారు అనవచ్చును కాని result మాత్రం ఆ రకంగానే కనబడుతోంది. గుంటూరు మునిసిపాలిటీలో దాదాపు 25 వేల నుండి నలుగురిని ఎన్నుకుంటే ఆరువేల మందికూడా నలుగురిని ఎన్నుకునేటట్లు నియోజక వర్గాలకు delimit చేయడం జరిగింది. విజయవాడలోకూడా షెడ్యూల్డు తరగతుల వారు ఎక్కువగా వున్నచోట షెడ్యూల్డు తరగతులవారికి సీటు పెట్టకుండా జనరల్ జనాభా ఎక్కువగా వున్నచోట పెట్టారు. ఈ రకంగా పుండపంవల్ల ఇటువంటి అన్యాయాలు జరగడానికి వీలుంటుంది. పంచాయితీలకు ఏర్పాటు చేసిన విధంగానే ఓటర్ల లిస్టును ఆధారం చేసుకొని దానిని మొత్తం సీట్లతో divide చేయడంవల్ల ఈ రకంగా

ఇరుగుతోంటని పదేపదే ప్రభుత్వాన్ని విమర్శించడానికి అవకాశం పోగొట్టడమే కాకుండా proper representation రావడానికికూడా అవకాశం వుంటుంది. కాబట్టి పంచాయితీలలో ఏర్పాటు చేసిన మాదిరిగానే అమెండ్ చేయడానికి చూడాలని కోరుతున్నాను. Disqualification of voters క్రింద అనేకం చెప్పారు. ఎవరైనా సర్వీస్‌నుంచి డిస్మిస్ చేయబడితే అతడు వోటరుగా చేరడానికి అనర్హుడని చెప్పారు. ఏ చట్టంలోను పార్లమెంటుకు గాని శాసన సభలకుగాని గ్రామ పంచాయితీలకుకాని ఏ local authority కి అయినా కాని ఇటువంటి అనర్హత పెట్ట బడలేదు. Dismiss అయినవారు candidate గా నిలబడడానికిఅనర్హతఉంటే వుండవచ్చును. వోటరుగా చేరడానికికూడా అనర్హుడు అవుతాడని క్లాజు 12 లో చూపించారు. అది సరియైనది కాదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. Qualification of Candidates లో చాలామంది పనికిరారని అంటూనే విలేజి ఆఫీసర్లు మునిసిపాలిటీకి contest చేయడానికి ఉపయోగపడతారని disqualification ఉండదని పెట్టారు. బలవంతాదారులు, సీరడిలవంటి చిన్నవారికి పంచాయితీల చట్టంలో ఇదివరలో disqualification ఉండేది. తరువాత దానిని హైదరాబాదు గవర్నమెంటు తీసివేసినది. దానిని తిరిగి పెట్టడంవల్ల గ్రామసీమలలో పేదవారికి అన్యాయం చేసినవారవుతారు; తీసివేయాలంటే ప్రభుత్వం అంగీకరించలేదు, అటువంటప్పుడు గ్రామాధికారులు మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనవచ్చునని కవున్సిలరు కావడానికి తద్వారా చైర్మన్ కావడానికి గ్రామాధికారికి అవకాశం ఉంటుందని పెట్టడం న్యాయమైనది కాదేమో అలోచించాలని కోరుతున్నాను. ఆరునెలలు శిక్ష పడ్డవారందరికి disqualification పెట్టారు. గ్రామపంచాయితీల చట్టం విషయంలోకూడా ఇట్లాగే వచ్చినపుడు Representation of the People Act ను అధారం చేసుకొని 2 సంవత్సరాలు పెడితే సరిపోతుందని గుర్తించారు. ఇందులోకూడా దానిని అంగీకరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇందులో ex-officio members కొంతమంది ఉన్నారు. వారికి చైర్మెన్ ఎన్నికతోకాని దింపడంతో కాని నిమిత్తం లేకుండా works సంబంధించిన వ్యవహారాలలో మాత్రమే వోటింగు అధికారం ఉంటుందని ఇతర సందర్భాలలో ఉండదని అన్నాను. ఈ క్లాజులో (Clause 22) (1) Every council shall elect one of its elected councillors to be its Chairman. (2) The council shall elect one of its elected councillors other than the chairman to be its vice-chairman." అన్నాడు. Council అన్నపుడు elected members, ex-officio members అందరూ కలిస్తేనే కవున్సిలు అవుతుంది. Elected members లో నుంచి చైర్మెన్‌ను ఎన్నుకోవాలంటున్నారేకాని ex-officio members చైర్మెన్ ఎన్నికలో వోటు చేయకూడదనే అర్థం ఇందులోలేదు, మంత్రిగారి అభిప్రాయం అదే అయితే దానిని అక్కడ స్పష్టంగా చెప్పాలని అందుకు అనుగుణంగా క్లాజును మార్చాలని కోరుతున్నాను. ఏగ్జిక్యూటివ్ కమిటికి ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిపై వోటింగు పెట్టామంటున్నారు, ఇందులో ఒక ప్రమాదంఉంది. లక్ష జనాభాకు లోబడిన

మునిసిపాలిటీలో 5 గురు మెంబర్లు మాత్రమే కమిటికి ఉంటారని ఇందులోఉంది. ఛైర్మెన్, వైస్ ఛైర్మెనులను ex-officio members గా తీసివేస్తే మిగిలిన ముగ్గురిని మాత్రమే ఎన్నుకోవడానికి వీలుంటుంది వీరిద్దరు కలిసి ముగ్గురిలో ఏ ఒక్కరిని లోబరచుకున్నా మిగతావారితో నిమిత్తం లేకుండా మొత్తం వ్యవహారం అంతా నడిపించుకు పోయే ప్రమాదం ఉంది. ఈ strength ను పెంచవలసిన అవసరం ఉందేమో ఆలోచించాలి. works committee; పద్ధతినిమార్చి స్టేటు కాబినేటు పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ కమిటిలను ఎందుకు తెస్తున్నారు? Various works కు సంబంధించి కమిటీలుంటే ప్రతి work ను తీసుకొని పనిచేయడానికి అవకాశం ఉండేది. అధికారం వికేంద్రీకృతమై ఎవరో ఒకరే పెత్తనం చెలాయించి మునిసిపాలిటిని తప్పుడు పద్ధతిలోనికి పోకుండావుండే పద్ధతినిమార్చి అయిదుగురితో ఏడుగురితో పెత్తనం అప్పగించవలసిన అవసరం ప్రభుత్వం ఎందుకు feel అయింది? ఇది మునిసిపాలిటీల నడకను చెడగొట్టడానికి ఉపయోగపడుతుందేమో ఆలోచించాలని కోరుతున్నాను. Powers and functions of municipal authorities— ఛైర్మెన్ కాని ఎగ్జిక్యూటివ్ కమిటీకాని కవున్సిలుకులోబడి ఉంటాయని అనుకుంటాము. కాని కవున్సిలు ఏ ప్రైనా కాగితం కోరితే ఛైర్మెన్ ఇవ్వను అని అనవచ్చును. కవున్సిలుకు అవ్వటికి ఇవ్వను తప్పదు అని అంటే ఆయన కలెక్టరుకు వ్రాస్తాడుట. కవున్సిలుచేత ఎన్నుకోబడిన ఛైర్మెన్ ఏవో కొన్ని కారణాలు ఊహించుకుని ఆ కారణాలను చూపించి కవున్సిలు అడిగిన కాగితాలను చూపించకుండా ఉంచవచ్చును. అధికారాలను ఎవరికో కొద్ది మందికి అప్పగించే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది. Power of the council to pass motion of no-confidence అనేదికూడా ఇచ్చారు. మొత్తం సభ్యులలో సగంమంది కలిసి నోటీసు ఇవ్వాలని 3/5 మెజార్టితో పాసయితేనే no confidence motion ప్యాసయినట్లుగా పరిగణింప బడుతుందనే భావం కన్పిస్తోంది. Elected members మాత్రమే ఇందులో పాల్గొంటారని చెప్పినప్పటికి నోటీసు యివ్వడానికి కవున్సిలులో సగంమంది అన్నారు కాబట్టి ex-officio members కూడా చేరడంవల్ల elected members లో 3/4 వంతులో అంతకు మించో చేరితేనేకాని నోటీసు ఇవ్వడం కుదరదు. అసెంబ్లీ సభ్యులు, కవున్సిలు సభ్యులు town లోనే ఉంటారు. వీరందరిని కలుపుకుని మొత్తంలో సగంమంది notice ఇవ్వాలంటే అసలు నోటీసు ఇవ్వడమన్న దే పెద్ద సమస్య అవుతుంది. దాని విషయంలో తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. ఛైర్మెన్ ఒక సమావేశానికి అధ్యక్షత వహించినపుడు ఎవరైనా point of order raise చేస్తే business నడిపించి తన నిర్ణయాన్ని ఎప్పుడో చెబుతాడట. చట్టం అనుసరించి రూల్సు అనుసరించి అసలు మీటింగు జరపడానికే అవకాశం లేదని point of order raise చేసినపుడు మీటింగుగాను నడిపివేసి తరువాత ఎప్పుడో decision చెప్పడం అనే పద్ధతి సరైనది కాదు, ఏదైనా point of order వచ్చినపుడు వెంటనే decision ఇచ్చి ముందుకుపోవాలికాని ఛైర్మెన్ ఆ విధంగా చాటవేసే అవకాశం ఇవ్వడం సరైనదికాదు, క్లాజు 49 (3) లో ఒకసభ్యుడు ప్రవర్తన సచ్ఛకపోతే ఏదైనా చట్టవిరుద్ధంగా వున్నట్లయితే ఛైర్మెనుకు

ఆయనను వెళ్ళగొట్టే అధికారం ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఆయిదుగురే ఉండే చోట, ప్రవర్తన సచ్చలేకని ఇద్దరిని పంపివేస్తే, మిగిలిన ముగ్గురు ఇష్టంవచ్చినట్లు చేసుకొని unanimous గా చేసుకున్నామని చెప్పుకోవచ్చును అంతకంటే దీనివల్ల ఉపయోగం ఉండదు. ఏదో ఉన్నత స్థాయిలోవున్న శాసనసభ స్పీకరు మొదలైనవారికి ఉండే అధికారాలను మునిసిపల్ చైర్మెన్‌కు ఇవ్వడం సరైనది కాదేమో పరిశీలించాలని కోరుతున్నాను. ఒకవేళ వారి ప్రవర్తన అయిషా నచ్చనపుడు వెళ్ళగొట్టే అధికారం చైర్మెన్‌కు కాకుండా కమిటీకి వదిలితే కొంతమేలుగా వుంటుంది. ఇష్టం వచ్చిన వారిని వెళ్ళగొట్టే అధికారం కల్పించడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

సెక్షన్ 57 ద్వారా మునిసిపల్ చైర్మన్‌ను తొలగించే అవకాశాన్ని ప్రభుత్వం తీసుకొంటున్నది. 3/5th మెజారిటీతో చైర్మన్‌పై No-confidence motion pass చేయడానికి అవకాశం యిస్తున్నాము. అవసరమనుకొన్నట్లయితే ఆయనను తొలగించడానికి గవర్నమెంటు తన చేతులలో అధికారాలను వుంచుకొనడం జరుగుతోంది. మెజారిటీ అభిప్రాయాన్ని తెలుసుకోడానికి యెందుకు ప్రయత్నం చేయకూడదని మనవి చేస్తున్నాను. ఇలా చైర్మన్‌ను తొలగించే అధికారం ఒక పార్టీ తన చేతులలో వుంచుకొనడం ఒక పార్టీ అంటే ప్రభుత్వం ఒక పార్టీ కాబట్టి తన చేతులలో వుంచుకొంటే దాని పరిణామాలు యే రకంగా వుంటున్నవి మనకు అనుభవంలో తెలుస్తున్నది. మెజారిటీ లేకపోయినప్పటికి చైర్మన్ పదవి నుంచి తప్పుకోనంటాడు అనుకోండి. ఆ చైర్మన్ తప్పులు చేస్తున్నాడని ప్రభుత్వం అనుకొంటే అతనిపైన charge sheet ని తయారుచేసి ఆ మునిసిపాలిటీకి పంపి, అభిప్రాయాలు తెలుసుకోవాలి. అక్రమాలు చేస్తూవుంటే మెజారిటీ సభ్యులు అతనిని వుంచుకోవాలనికోరరు. 3/5th మెజారిటీ లేకపోతే అతనిని తొలగించడం సాధ్యం కాదు. మెజారిటీ సభ్యులు వ్యతిరేకిస్తున్నపుడే, లేనిదీ తెలుసుకోకుండా ప్రభుత్వం తన కిష్టం వచ్చిన రీతిగా తొలగించడానికి అధికారం పుచ్చుకొనడం సబబుకాదు, న్యాయసమ్మతం కాదు. ఒక రకంగా ప్రత్యర్థులకు అన్యాయం చేయడానికి ఈ క్లాజు వుపయోగపడుతుంది తప్ప యేమాత్రం చేకూర్చదని మనవి చేస్తున్నాను. ఇలా remove చేయబడినవారు 6 నెలల వరకు తిరిగి elect కావడానికి వీలులేదని అన్నారు. ఆ చైర్మన్ మెజారిటీని score చేస్తాడు. Ex-officio members అతనిని యెన్నుకోడానికి సిద్ధపడతారు. Elected members అతనిని దింపుతారు. మరల అతనిని 6 నెలల వరకు యెన్నుకోడానికి వీలులేదనే పద్ధతి ప్రవేశపెట్టడం సబబుకాదు, న్యాయం కాదని మనవి చేస్తున్నాను. Executive Committee ని remove చేయడానికి అవకాశాన్ని తన చేతులలో పెట్టుకున్నారు. అప్పుడు చైర్మన్, వైస్‌చైర్మన్ గతి ఏమవుతుంది. వీరుకూడ ex-officio మెంబర్సు కదా. వీరిమీద no confidence motion ని pass చేసినట్లే కదా అర్థం. అందువల్ల యిది పరిశీలించవల

సిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. ఇలా రద్దు చేయబడిన executive committee members 5 సంవత్సరాల వరకు యెన్నుకోబడకూడదని పెట్టారు. అది ఏ మాత్రము ప్రజాస్వామిక విధానాలకు అనుగుణముగా లేదు. పెత్తందారి విధానాలకు మాత్రమే మార్గదర్శకముగా వున్నదని మనవి చేస్తున్నాను, ఇక supersession Supersede చేయడానికి కొన్ని సందర్భాలలో మునిసిపాలిటీని అడిగితే ఆ మునిసిపాలిటీ సమాధానము ఇస్తుంది. అది సరిగా లేదని supersede చేయడానికి అవకాశం వుంది. ఈ ఆయుధాన్ని ప్రతిపక్షాల చేతులలోవున్న మునిసిపాలిటీలపైన ఉపయోగించడానికి ప్రభుత్వము పూనుకొంటుందని, జరుగుతున్న అన్యాయాలను, దుర్మార్గాలను అరికట్టకము కోసము ప్రయత్నము చేయడము లేదని అనుభవములో కన్పిస్తున్న విషయము. ఈ మాట అంటే ఒప్పుకొనేది లేదని ఈ మధ్య మంత్రిగారిని కలిసినపుడు అన్నారు. అక్రమాలు జరిగితే ఎవరినైనా శిక్షిస్తాము. అక్రమాలు జరుగక పోతే ప్రతిపక్షమువారిని అయినప్పటికి శిక్షించాలని దురుద్దేశముతో లేము. ఖమ్మంవిషయములో show cause notice ఇచ్చినపుడు representation ఇచ్చారు. న్యాయంగా ఆలోచించి అక్రమాలు జరుగకపోతే అన్యాయము జరుగకుండా చూస్తామని అన్నారు. ఖమ్మం మునిసిపాలిటీకి ఇచ్చిన నోటీసులో ఒక్క నయాపైసకూడా misappropriation వున్నట్లులేదు. కిల్లీ కొట్టు పెట్టుకోడానికి అవకాశము యిచ్చారని, హోటలు పెట్టుకోడానికి అవకాశము ఇచ్చారని, ఈ పెర్మిషన్స్ ఇచ్చే సందర్భములో చైర్మన్ తన స్వంత బుద్ధిని ఉపయోగించాడని చార్జెస్‌తో notice ఇవ్వడము జరిగింది. ఇక వేములవాడ మునిసిపాలిటీ వుంది. వారు డబ్బు కాజేసారని నేరం ఆపాదింపబడితే ప్రత్యేకముగా గవర్నమెంటు ఆఫీసియల్సును పంపి enquiry చేయించారు. 50 పేజీల రిపోర్టును అందజేశారు. అక్కడున్న చైర్మన్, వైస్‌చైర్మన్, ఒక కౌన్సిలర్ క్లర్కు కలిసి మునిసిపాలిటీడబ్బును అపహరించారని వారిపైన క్రిమినల్ కేసు పెట్టవలసినదిగా కలెక్టరు ద్వారా సూపరెండెంటుకు Executive Officer ద్వారా సబ్ ఇనస్పెక్టర్‌కు వ్రాయడము, వారు కోర్టుకు proceed కావడం జరిగింది, వారువచ్చి గవర్నమెంటుకు represent చేసుకొన్నారట. అప్పుడు డబ్బు తిన్నారు కనుక వారిని ప్రజలు తప్పించారు. నేరము తప్పిపోయింది కనుక వారిపైన case పెట్టవలసిన అవసరము లేదు అని caseని withdraw చేసుకున్నారు ఈబిల్లును pilot చేస్తున్నమంత్రిగారి హయములోనే ఇది జరిగింది, ఇంతకన్న అక్రమము, పక్షపాతము వేరే వుంటుందంటే నమ్మజాలను. అట్లాగే హుజూరాబాదులో అక్కడి చైర్మన్ 10 వేల రూపాయలు కాజేసారని శాసన సభలో అనేకసార్లు చర్చకు వచ్చింది. ఆయనను ఎందుకు రక్షించారు. వాడు ఖద్దరు బట్టలు వేసుకొని కాంగ్రెసువారితో తిరుగుతూ వుంటారు. అంతకుమించిన qualification ఏమీ ఆయనకులేదు. ఇట్లాకోర్టుకుపోయిన కేసులనుకూడ ఉపసంహరించుకొనడంజరిగింది. పక్షపాతము చూపిస్తున్నారంటే కొంతమంది పెద్దలకు కోపము రావచ్చు. ఎన్నికల కాలములోనే రాజకీయాలు వుంటాయితప్ప ఎన్నికల తరువాత ఏపార్టీకు సంబం

దించిన మంత్రి వచ్చినా ప్రతిపక్షము చేతులలో వున్న మునిసిపాలిటీలు అయినప్పటికి civic receptions ఇస్తూ వుంటాయి. దురదృష్టవశాత్తు ఖమ్మంమునిసిపాలిటీ ప్రతిపక్షము చేతుల్లో వుంది. అక్కడకు మునిసిపాలిటీల మంత్రిగారు వచ్చినపుడు civic reception ఇచ్చారు. "మీరు కమ్యూనిస్టు పార్టీని ఎన్నుకొన్నారు కాబట్టి మీకు ఏమీ పనులు జరగవు" అని మంత్రిగారు ప్రజలకు సలహా యిచ్చారు.

శ్రీ ఎ. వెంకట్రామయ్య : కమ్యూనిస్టుపార్టీ చేతుల్లో వుంది కాబట్టి ఏ పనులు జరుగవు అని అన్నట్లు రుజువు చేస్తారా ?

శ్రీ కె. యల్. నరసింహారావు : పత్రికలలో చూశాము. అక్కడ చైర్మన్ వున్నాడు.

శ్రీ ఎ. వెంకట్రామయ్య : ఏ పత్రికలో చూశారు ?

శ్రీ కె. యల్. నరసింహారావు : అన్ని పత్రికలలో వచ్చింది. కాంగ్రెసు వారు వున్నారు అందరూ వ్రాన్నారు. ఒకవేళ ఉద్యోగములోఅనిపించే దానిని accept చేయడము పెద్దల లక్షణము. దానిని కాదని వెనుకకు పోవడానికి ప్రయత్నము చేయడం సరికాదేమో అని మనవి చేస్తున్నాను. మినిష్టరు వచ్చినప్పుడు రిసెప్షన్ ఇవ్వాలా వద్దా అనేది చర్చనీయాంశంగా తయారవుతున్నది.మునిసిపల్ మినిష్టరుగారువచ్చినప్పుడు సివిక్ రిసెప్షన్ ఇవ్వటం గౌరవంగా మనం అనుకొంటాము. దానిని పొందటం వారికి కూడా గౌరవమే. కాని దానిని పార్టీ పాలిటిక్స్‌కు ఉపయోగించుకొనేపద్ధతి ప్రవేశపెడితే అది మంచిది కాదు.ఎన్నికలముందు మేము గెలిస్తేప్రజలనందరినిరెండు కళ్ళుమాదిరిగా చూస్తామని చెప్పిన మాటలు తరువాత ఆచరణలో సరికాదని తేలిపోతున్నది. సప్లైవ్రాక్ సంబంధించి, ప్రొసిడెంట్ రిమూవల్‌కు సంబంధించి ప్రభుత్వం తన చేతుల్లో వుంచుకోవటం సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. కొంపలు మునిగిపోయే పరిస్థితులు ఏర్పడినప్పుడు వారి మీద చర్యలు తీసుకోటానికి అవసరమయిన పద్ధతిలో ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచేసి, ఎంక్వయిరి చేసి రద్దు చేయటానికి అవసరమయిన చర్యలు తీసుకొనే పద్ధతి ప్రవేశపెట్టాలి కాని అణువణువునా పార్టీ పాలిటిక్స్ వున్న పెద్దల చేతుల్లో యివి వుండటం న్యాయంకాదని సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. కంట్రోల్ విషయం చూస్తే ప్రతి చిన్న తీర్మానాన్ని కూడా ప్రక్కకు పెట్టే అధికారం కలెక్టరుకు ఇవ్వబడింది. గవర్నమెంటుకు వుంది. తీర్మానంతో నిమిత్తం లేకుండా అక్కడి వర్క్స్ చేయించే అధికారం కలెక్టరుకు ఇవ్వబడింది కాని ఆ వర్క్సు చేయించి డబ్బు ఇచ్చేయమని చెప్పే అధికారం లేక తానే స్వయంగా యిస్తారని చెప్పటం ప్రజాస్వామ్య విధా

నానికే విరుద్ధమని మనవిచేస్తున్నాను, ఈవిధంగా చేసి నిరంకుశ పెత్తందారి విధానాన్ని మునిసిపాలిటీలలో ప్రవేశపెట్టటానికి ఈ బిల్లు ద్వారా ప్రయత్నిస్తున్నారు. దీనిగురించి డీర్వంగా సెలక్టు కమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను. మద్రాసు యాక్టును ఆధారం చేసుకొని బేసికల్‌గా దీనిని డ్రాఫ్ట్ చేశాము. హైదరాబాదులో వున్న ఆక్ట్రాయ్ మొదలైనవి జోడించటానికి ప్రయత్నం చేస్తామని అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో చెప్పారు. మద్రాసు యాక్టు స్వాతంత్ర్యానికి 27 సంవత్సరాలకు పూర్వం చేయబడింది. అప్పుడు దానిని ఏ తలకాయ పెట్టుకు వ్రాశారో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాదు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పది సంవత్సరాలకు చేయబడింది. మేము చదివినంత మేరకు దానికన్న ఇది ప్రొగ్రెసివ్‌గా వుంది. అందువల్ల అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని, దేశంలో నూతనమైన చైతన్యం పర్వడ్డ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామికంలో వికేంద్రీకరణ అన్ని స్థాయిలలో కల్పించి తద్వారా మేము చేయాలనుకొంటున్నాము కాబట్టి ఆది నేరుగా జరిగేటట్లు చూడవలసిందని, ఆవిధంగా చట్టంలో రూపొందించవలసిందని, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్రాయటం సబబు కాదని ఆట్టి మార్గాన్ని విసర్జించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

श्री रामचन्द्रराव कल्याणी (Makthal) (मकथल):—मैं लोकल एडमिनिस्ट्रेशन मंत्रीजी द्वारा प्रतावित बिल का समर्थन करते हुए कुछ विषयों पर आपके द्वारा सरकार का ध्यान आकर्षित करना चाहता हूं।

आम तौर पर सिटी म्युनिस्पालिटीज की स्थिति इतनी गिरी हुई है कि वे कुछ काम नहीं कर सकते। मैं खास तौर पर तेलंगाना म्युनिस्पालिटीज के बारे में कहूंगा। उनको पहले से भी किसी प्रकार की सहायता नहीं दी जाती थी। हैदराबाद हुकूमत के समय इसका एक फंड होता था, और जिले में कलेक्टर हेड होने के नाते वहीं का प्रेसीडेंट हुआ करता था, और जो शाही फंड आता था वह उसी जगह इस्तेमाल हुआ करता था। इसके कारण जिले में जो और म्युनिस्पालिटीज होते उनको किसी प्रकार की आर्थिक सहायता नही मिलती थी। इसमें संदेह नही कि हम अपने देश के लिए प्लांस बना रहे हैं। फस्ट फाइव इयर प्लान, सेकण्ड फाइव इयर प्लान, थर्ड फ़ाइव इयर प्लान। इन्हें भी आप देखें तो आपको मालूम होगा कि सिटी म्युनिस्पालिटीज के लिये किसी प्रकार की आर्थिक व्यवस्था के संबंध में नहीं सोचा गया। छोटे छोटे ग्रामों में समितियों और ज़िला परिषदों को हुकूमत हर प्रकार की सहायता देते हुए और उन पर लाखो रुपये खर्च करते हुए उन ग्रामों की हालत दुरुस्त करने की कोशिश कर रही है। लेकिन सिटी म्युनिस्पालिटीज को देखा जाय तो उनके लिये तीसरे प्लान में भी किसी प्रकार की सहायता की योजना नहीं रखी गई है। यही कारण है कि आम तौर पर सिटी म्युनिस्पालिटीज अपने आलाना अखरजात को भी पूरा नहीं कर सकते। ऐसी हालत में वह लोगों के लिये क्या एमिनिटीज दे सकती है। इसलिये मैं हुकूमत से प्रार्थना करना हूं कि वह म्युनिस्पालिटीज केअस्तित्व को बाकी रखने और उनके कार्य को बढाने के लिये ज्यादा से ज्यादा सहायता करे तो अच्छा होगा। उन्हें न तो एड दी जाती है और न कोई ग्रांट दी जाती है। जब म्युनिस्पालिटीज सामने आकर सरकार से प्रार्थना करती है कि हमारी आर्थिक स्थिति खराब है हमारी सहायता कीजिये तो उनसे कहा जाता जाता है कि आप लोन के लिये अप्लिकेशन दीजिये। जब लोन अप्लिकेशन दी जाती है तो संबधित विभाग उसकी जांच करके यह उत्तर देता है कि आपकी आर्थिक स्थिति ठीक नहीं है, आपके सोरसेस आफ़ इनकम (Sources of income) ठीक नहीं है, इसलिये आपको लोन नहीं दिया जा सकता। बताइये ऐसी हालत में वह कहां जायें, क्या करें। इसलिये मैं हुकूमत से कहूंगा कि आप उनके लिये कोई न कोई रास्ता

निकालिये और जिस प्रकार आप समितियों और जिला परिषदों को सहायता देते हैं इसी प्रकार इनकी सहायता का भी कुछ न कुछ प्रबन्ध कीजिये। इससे पहले हुकूमत अपने अखराजात के नाम पर उनसे साढे बारह प्रतिशत लेती थी। अब उसको खत्म करके केवल एकचुवल एक्सपेनडीचर (actual expenditure) लिया जा रहा है। इससे सिटी म्युनिस्पालिटीज की हालत ठीक होती जा रही है। फिर भी यह है कि बड़े बड़े शहर होने के बाद भी वहां वाटर वर्क्स का प्रबन्ध नहीं है। यदि आप जनता को पीने के लिए मीठे पानी का एक गिलास भी ठीक तौर से न दे सके तो सोचने की बात है कि जनता की किस प्रकार से सेवा कर रहे हैं। कई कई म्युनिस्पालिटीज ऐसे हैं जहां पीने के लिए पानी नहीं है वहां के लोगों को मीठे पानीके लिए दो-दो चार चार फर्लांग दूर जाकर बावलियों से पानी लाना पडता है। तीसरे फाइव इयर प्लान में हम उनके लिए कुछ नहीं कर सके। कम से कम चौथे पंचवर्षीय योजना में इस बारे में कोई प्रबन्ध करना आवश्यक है।

अब मैं मास्टर प्लान के सम्बन्ध में दो चार शब्द आपके सामने कहना चाहता हूँ। आज हालत यह है कि पहले तो हम किसी जगह मास्टर प्लान का ओर ध्यान नहीं देते और जब वह सिटीज अपने अपने ढग से डेवलप हो जाते हैं तो हुकूमत मास्टर प्लान के द्वारा स्कीम बनाती हैं। ऐसी सूरत में कई मकानों और दूकानों को गिराना पडता है सड़को की चौडाई में लाखों रुपयों की आवश्यकता होती है। पहले ही से म्युनिस्पालिटीज की आर्थिक स्थिति खराब है। फिर उनको इन स्कीम्स पर इतना रुपया खर्च करने के लिए कहा जाये तो वे इन काम को पूरा नहीं कर सकते। जिसके कारण वह शहर जिस तरह से डेवलेप होना चाहिए नहीं होता। इस लिए मैं कहूँगा कि शहरों के लिए पहले ही से मास्टर प्लान तैयार करवाये जायें इसके अनुसार शहर डेवलेप हो सकते हैं। लोगों को भी कोई बाधा नहीं होती। और म्युनिस्पालिटीज भी अपना काम आसानी से पूरा करके शहर को डेवलप कर सकते हैं। वरना होता यह है कि एक मास्टर प्लान बनाने में ही म्युनिस्पालिटी को आठ दस हजार रुपया खर्च करना पड़ता है। यदि उसके अनुसार काम न हो सके तो यह रखम भी व्यर्थ हो जाती है। मैं हुकूमत से प्रार्थना करूँगा कि वह खुद अपने खर्च से हर सिटी म्युनिस्पालिटी के लिए एक मास्टर प्लान बनाकर देदे ताकि उसके अनुसार शहर डेवलप हों।

इसके बाद आक्ट्राय के संबंध में कुछ कहूंगा। आमतौर पर तेलंगाना में आक्ट्राय लागू है। इसमें शक नहीं कि उससे छोटी छोटी

सिटी म्युनिस्पालिटीज को काफी आमदानी हो रही है। लेकिन इसके कारण जनता में एक प्रकार का भय पैदा हो रहा है क्योंकि यह अनाज और कपड़े पर भी लागू है। मैं कहूँगा कि कम से कम अनाज और कपड़े पर जो जनता के इस्तेमाल की आम चीज है, यह टैक्स न हो। आप स्प्रिट, वाइन और इसी प्रकार की लगजुरी गुड्स (Luxury goods) पर आक्ट्राय ले सकते हैं। लेकिन जनता के आम इस्तेमाल की चीजों और विशेषकर अनाज और कपड़े को इस टैक्स से माफ रखा जाना चाहिए। आप दूसरे कमोडिटीज पर टैक्स को बढाकर इस कमी को पूरा कर सकते हैं। इसके लिए एक कमेटी बिठा कर जाँच की जा सकती है।

इसी संबंध में मैं एक और बात आपके ध्यान में लाना चाहता हूँ। म्युनिस्पालिटीज को अधिकार दिया गया है कि वे अपने अपने तौर पर किसी भी तारीख को आक्ट्राय नाफिज करें। इसका परिणाम यह हो रहा है कि एक जगह एक साल टैक्स लगाया जाता है। दूसरी जगह दूसरे साल टैक्स कुछ बड़ी-बड़ी म्युनिस्पालिटीज अपनी गरज के तहत आज तक भी आक्ट्राय नाफिज नहीं किए हैं। जो छोटी छोटी म्युनिस्पालिटीज हैं वे अपने पास लागू कर लिए हैं जिसके कारण ग्रामीण जनता में एक प्रकार की बेचैनी पैदा हो गई है। और वहाँ के लोग यह कहते हैं कि बड़े-बड़े शहरों में और बडी बडी म्युनिस्पालिटीज में तो यह टैक्स नहीं लिया जाता और हमारी छोटी सी म्युनिस्पालिटी में हम पर यह बोझ क्यों लादा जारहा है इस एनामली (Anomoly) को दूर करने के लिए बेहतर होगा यदि सरकार ही अपनी ओर से यह टैक्स लागू करने की कोई तारीख निर्धारित कर दे कि वहाँ इस तारीख से टैक्स लागू होगा। या कम से कम जिलेवारी तारीख मुकर्रर कर दे कि फलां जिले में फलां तारीख से आक्ट्राय नाफिज किया जाए। इस प्रकार सरकार कोई पालिसी तय करे तो ठीक होगा।

इसी प्रकार हेल्थ और सेनेटिरी इंस्पेक्टर्स के बंबंध में मैं एक विचार सभा के सामने रखना चाहता हूँ। हमारे पास हेल्थ इंस्पेक्टर्स अलग अलग हैं। सेनिटरी इंस्पेक्टर्स पहले म्युनिस्पल एडमिनिस्ट्रेशन के तहत रहते थे। अब यह होरहा है कि हेल्थ इंस्पेक्टर्स को सेनिटरी इंस्पे रर्स की जगह और सेनीटरी इंस्पेक्टर्स को हेल्थ इंस्पेक्टर्स की जगह पर ट्रांस्फर किया जा रहा है। इसमें संदेह नहीं कि इन दोनों पोस्ट्स का काम मिलता जुलता है। फिर भी एडमिनिस्ट्रेशन रिपोर्ट आदि का जो काम है उसमें हेल्थ इंस्पेक्टर निपुण नहीं होता। इसी प्रकार सेनिटरी इंस्पेक्टर, हेल्थ से संबंधित

कामों को ठीक ठीक तौर पर नहीं कर सकता। यदि उनसे इस प्रकार ट्रांस्फर किए जाए तो वे अपने कामों में ६, ६, ८, ८, महीनों में निपुण नहीं हो सकते। और इसके कारण कई कठिनाइयाँ पैदा होती हैं। इसलिए मैं सरकार से प्रार्थना करूँगा कि सेनिटरी इंस्पेक्टर्स को म्युनिस्पल एड-मिनिस्ट्रेशत के तहत और हेल्थ इंस्पेक्टर को हुकूमत ही के तहत रखा जाकर दोनों को अलग-अलग ही रखा जाय तो काम ठीक ढंग से चल सकता है।

एगज़िक्युट्यु कमेटी के संबंध में विरोधी दल के कुछ सदस्यों ने पाँच सदस्यों के रखे जाना पर टीका की। मेरे विचार में पांच सदस्य काफी हैं। इससे अधिक रखने से क्या लाभ। एक्ट में पढें तो मालूम होगा कि जो आम समस्याएँ होती हैं उनके बारे में तो चनरल बाडी ही में निर्णय लेती है। वही रेजोल्युशन पास करती है एगज़िक्युट्यु कमेंटी का काम तो केवल इस निर्णय को कार्यान्वित करना है। इसके लिए इस कमेटी में पाँच सदस्य काफी हैं। और इतने मेम्बर बहुत अच्छी तरह से काम कर सकता है। यदि एगज़िक्युट्यु कमेटी ठीक तरह से काम नहीं करती तो जनरल बाडी इस पर विचार कर सकती है। इन बातों को ध्यान में रखा जाये तो मुझे विश्वास है कि म्युनिस्पालिटीज अच्छे ढंग से काम कर सकेंगी। इन शब्दों के साथ मैं अपने विचारों को पूर्ण करता हूँ।

శ్రీ సి. డి. నాయుడు : అధ్యక్షా, మన పురపాలక శాఖ మంత్రిగారు రాష్ట్రానికి కంతటికి ఒక సమగ్రమైన బిల్లు తేవడము చాల బాగుంది. ఈ బిల్లులో కొన్ని ముఖ్యవిషయాలు కల్పించ బడినవి. దానిలో చైర్మెన్‌కు ఎగ్జిక్యూటివ్ కమిటి ఏర్పరచి కమీషనరుగావున్న వారిని సెక్రెటరీగా మార్చడం జరిగింది. ఆ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌మెన్‌కు అన్ని ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఇవ్వడముకూడ సూచింప బడింది. మన అనుభవమును బట్టి ఈ విధముగా మున్సిపాలిటీలలో అటు ఎగ్జిక్యూటివ్‌కు ఇటు ప్రజాప్రతినిధులకు జరిగేకష్టాలవల్ల ఈ యొక్క సవరణ తేవడం జరిగిందమకుంటున్నాను. కాని ఈ విధముగా ప్రజాప్రతినిధులకు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఇవ్వడం కూడ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని నేననుకుంటాను. ఎందుకంటే ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ఒక పాలసి మేకర్సుగా వుండి ఏవో కొన్ని తీర్మానాలు చేసిన దానిని ఇన్నిరోజులుగా కమీషనర్ గా వుండేవారు ఎగ్జిక్యూటు చేయడం జరుగుతుంది. కాని కొన్ని రూల్స్‌కు విరుద్ధముగా విషయాలను మాత్రము ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఈ బిల్లు ప్రకారము ప్రజా ప్రతినిధులే తమతీర్మానాలను ఎగ్జిక్యూటు చేయడం జరిగిందంటే దానిలో కొంతో గొప్పో పక్షపాతము misuse చేయడానికి discrimination వుండడానికి అవకాశముంటుంది. ముఖ్యముగా ప్రజాస్వామ్యములో ప్రజా ప్రతినిధులయొక్క విధులు వేరు, ఎగ్జిక్యూషన్ అనేది వేరుగా విభజింప బడినపి కాబట్టి ఆ విధముగా ప్రజా ప్రతినిధులకే ఇటువంటి అధికారము ఇవ్వడం వల్ల ఇటువంటి పక్షపాతము మిస్‌యూజ్ చేయడం జరుగుతుంది గనుక సక్రమంగా సెలక్టు కమిటీలో చర్చించాలని నేననుకుంటున్నాను. ఇంకొకటి ఈ బిల్లులో ముఖ్యమైన విషయము ఎగ్జిక్యూటు కమిటి ఏర్పరిచారు. ఆ ఎగ్జిక్యూటు కమిటీలో తప్పకుండ చైర్మెన్ వైస్ చైర్మెన్ వుండడముజరుగుతుంది.ఇక ముగ్గురు సభ్యులుమాత్రము ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ ప్రకారముఎన్ను కోవడమువల్లఆ చైర్మన్ పార్టీవారేఎక్కువగా వుంటారని ఎగ్జిక్యూటు కమిటీయొక్క స్ట్రెంతు ఎక్కువగా పెంచినప్పుడు ప్రజాస్వామ్య ప్రతినిధులందరు అన్నివర్గాలవారు దానిలో వుండడానికి అవకాశముంటుందని నేననుకుంటున్నాను. ఈ విధముగా ప్రజాప్రతినిధులకే ఇటువంటి అధికారం, తమ తీర్మానాలను ఎగ్జిక్యూటు చేసే అధికారముకూడా ఇవ్వదలచినట్లయితే ఎన్నికలపద్ధతినే మార్చడం జాగుంటుందేమోనని నేను సూచిస్తున్నాను. ఇప్పుడు కొన్ని వార్డులతరపున కౌన్సిలర్లు కంటెస్టు చేసి కౌన్సిల్లఎన్నికలైన తరువాత ఒక చైర్మెన్ రావడం జరుగుతుంది. తరువాత వైస్ చైర్మెన్ కౌన్సిల్ చే ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ విధముగా ఇన్ని అధికారాలు ఇవ్వడంవల్ల ఈ పార్టీ తత్వాలు లేకుండ అటు వార్డువ్యవహారాలు లేకుండ ఒకే బౌన్ యాంబిట్‌గా తీసుకొని ఎందరు సభ్యులకు అందరు అభ్యర్థులు ఒక మున్సిపాల్టీలో నామినేషన్లు వేస్తారు. వారి నామినేషన్‌కూడ నిర్ణయించబడుతుంది. ఆ సంఖ్యను అందరూ కూడా అంటే మున్సిపల్ ఏరియాలో వున్న ప్రతీ ఓటరుకూడ ఎన్నుకున్నారంటే వారి కేపార్టీ వుండదు. ఒకవార్డు బేసిస్‌లో ఒక

పార్టీప్రచారము వుండదు. కాబట్టి మున్సిపాలిటికి నిర్ణయించబడిన సభ్యులందరికికూడ ఓటిర్లచే ప్రిఫరెన్సు ప్రకారము ఎన్నుకోబడినట్లయితే ఎటువంటి అధికారము చెలాయించక దానిలో పక్షపాతముండదు. అటుతర్వాత ఈ విధంగా ఎన్నుకోబడిన సభ్యులకు ఓట్లు సంపాదించిన ప్రజల అభిప్రాయము అందుకున్నవారిని చేర్మన్‌గాను, రెండవ వారిని వైస్ చేర్మన్‌గాను మిగత ఎన్నుకొనబడినవారిని ఆర్డర్ ప్రకారము ఈ ఎగ్జిక్యూటు కమిటి పెట్టినట్లయితే ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండ నిజముగా ప్రజల మన్ననలనుపొందినవారు కాబట్టి పట్టణంయొక్క అభివృద్ధికి చక్కగా పాటుపడే పరిస్థితి ఏర్పడుతుందనే అభిప్రాయముతో ఇటువంటి ఎన్నికల విషయములో కూడ ఒక మార్పు ఈ బిల్లులో తేవడం మంచిదని నేననుకుంటున్నాను. ప్రతి మున్సిపాలిటికి డబ్బు కావలసి వుంది. ఎందుకంటే అనేక కార్యక్రమాలు చేయవలసి వుంది. ఈ సమావేశములో ప్రతి సమావేశములోకూడ ఏదో ఒక విధముగా మన బిల్లుకాని ఇంటిగ్రేటెడ్ బిల్లుగాని ప్రతి బిల్లులోకూడ టాక్సేషన్ పద్ధతి వస్తున్నది, కాబట్టి ఏ విధముగా ప్రజలకు మరం నచ్చచెప్పాలో అర్థము కాకున్నది, అనేక విధాలుగా ఆందోళన, అనేక విధాలుగా చర్చలు జరుగుతూ వుండగా ఈ బిల్లులోకూడ క్రొత్తగా ఆక్ట్రాయి టాక్సేషన్ తేబడింది. ఆ ఆక్ట్రాయి టాక్సేషన్ అనుసరించి మూడవ షెడ్యూల్‌లో చూస్తే నిజముగా ప్రతిఒకవస్తువును, ప్రతిమనిషి, ప్రతి పల్లెకుండి పట్టణానికి వచ్చినప్పుడు అందరికికూడ ఈ ఆక్ట్రాయి టాక్సేషన్ వర్తిస్తున్నదన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే ఇప్పటికే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి- ఈ ధరలు పెరుగుతున్న పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసు. అనేక విధాల ఆందోళనకూడా జరుగుతుంది. భరించరాని ధరలు వుండేప్పుడు యిటువంటి octroi tax మున్సిపాలిటికి యివ్వడం యొక్కువ ధరలు పెరగటమే కాకుండా ఒక harrasment or unnecessary consequences కూడా - యిటువంటి పరిస్థితులు ఏర్పడుతాయి- ఇటువంటి octroi tax కాని advertisement tax కాని వేయకూడదని నా అభిప్రాయం- Section 84 క్రింద Sub-Section clause 5(1) లో capital value ను అనుసరించి property tax వేయబడుతుందని మాత్రమే చెప్పబడింది. capital value మీద property tax వేయడంవల్ల, ఎక్కువగా భరింపరాని tax పడుతుంది. ఇప్పటికి 100కి 30.32 వరకు పెరిగిందని యీ rental value మీద tax విధించాలని, ఆ taxationకూడా కనీసం 17½% మించకుండా, వేయడం వల్లనే అనుకూలానికు ఒకనెల జీతముగ మాత్రం మున్సిపాలిటికి చేరవచ్చును. అప్పుకు భరించే- శక్తి ప్రజలలో వుంటుందనే విషయం గుర్తించాలని, rental value మీదనే property tax వేయాలని అనుకుంటున్నాను. Section 84 Sub-Clause 5, క్రింద Exemption clauseలో graded taxation అనికూడా మంత్రిగారు చెప్పిచ్చారు. బాగానే వుంది. కాని clause 81 'B' క్రింద, ఎప్పుడు provide చేయబడుతుందో drainageకు ముందు

గానే పన్నులు వసూలుచేయడం మంచిది కాదు. కనీసం drainage scheme ప్రవేశపెట్టిన తరువాత, ప్రభుత్వంనుండి వచ్చిన తరువాత, యీ scheme యిన్ని సంవత్సరాలలో అమలు పెట్టబోతున్నామని చెప్పి తరువాత యీ drainage tax వసూలు చేయడం సమంజసంగా వుంటుందని అనుకుంటున్నాను. ఈ ఆదాయం యీ విధంగా పెరగడానికి అనేక మార్గాలు లేకపోలేదు. మనందరికి తెలుసు. మున్సిపాలిటీయొక్క toll compensation 1939 సంవత్సరం ఆదాయం ననుసరించి, toll compensation ప్రభుత్వానికి యీ నాడు ప్రతి ఒక మున్సిపాలిటీ యివ్వడం జరుగుతుంది. Municipality ఆదాయంకొరకు యీ toll compensation యిచ్చేమార్గం ప్రభుత్వం ఆలోచించినట్లయితే మున్సిపాలిటీయొక్క ఆదాయం పెరుగుతుంది. ఇంకొకటి entertainment taxను యీ నాడు ప్రభుత్వం collect చేస్తూ, దీనిలో 10% వరకు collection charges తీసుకునే విషయం ప్రభుత్వానికి తెలుసు– కాని వాస్తవంగా చూస్తే యీ entertainment tax మున్సిపాలిటీకి చేరవలసిన విషయం. కాని collection ప్రభుత్వములో వుంది కాబట్టి వాస్తవంగా లెక్కల ప్రకారంగా తేలేది 2.3% collection charges యిస్తున్నారు. Collection charges 10% వరకు కావని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈ తేడా మున్సిపాలిటీలకు చేరునట్లు చూడాలని అనుకుంటున్నాను. ముఖ్యంగా యీ మున్సిపాలిటీ areaలో వుండే electricity consumers యిచ్చే tax ఆ Municipality areaలో వుండే electricity consumers నుండి వచ్చే ఆదాయాన్ని. లాభాన్ని. మున్సిపాలిటీకి చేరునట్లు ప్రభుత్వం చేసినట్లయితే నిజంగా మున్సిపాలిటీల ఆదాయం పెరగడానికి అవకాశం వుంది. ఒక సభ్యుడు సూచించినట్లు sales tax collectionలో 15% వరకు మున్సిపాలిటీలకు అందజేసినట్లయితే బాగుంటుంది. ఈ drainage scheme చాలా ముఖ్యమైన scheme కాబట్టి ప్రతి మున్సిపాలిటీలో యీ schemeను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం తక్షణమే ప్రయత్నించాలి. దీనికి కావలసిన అవకాశాలు యివ్వించాలి. అనేక Schemes వున్నాయి, prevention of diseases, prevention of epidemies వీటిలో అనేక schemes కింద ఖర్చు పెట్టే డబ్బు తగ్గుతుంది. పట్టణం పరిశుభ్రంగా వుంటుంది. కాబట్టి యీ విషయాన్ని గమనించి ప్రతి మున్సిపాలిటీలోను drainage Scheme పెట్టాలని కోరుతున్నాను. Central Government వారు యిచ్చిన slum clearanceకు ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వడం లేదు. Central Government aidతోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా కొంత aid ఇచ్చి ప్రతి మున్సిపాలిటీలోను slum clearance schemeను తక్షణమే అమలు జరుపడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నించాలని మనవిచేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటాను.

శ్రీ పి. వీరభద్రరావు (రాజమండ్రి) : అధ్యక్షా, చాలా కాలమునుంచి వేచి వున్నటువంటి మున్సిపాలిటీ బిల్లు మీ ముందుకు వచ్చినందుకు మంత్రిగారికి అభినందనలు తెప్పక తప్పదు—ఇదివరకు Act ప్రకారం కౌన్సిల్ కు గాని chairman కు గాని executive powers ఉండేవి కావు. కౌన్సిలుకొన్ని works sanction చేయాలంటే కమీషనర్ కు చెప్పివాటిని చేయించడం తప్ప ప్రజలు యేమన్నా చెబితే ఆ విషయాన్ని execute చేయించే అవకాశం వుండేది కాదు. ఈ బిల్లువల్ల chairman కు executive committee కి కూడా అటువంటి అధికారాలు లభించాయి అందుచేత దానిని అందరు అభినందించవలసి వున్నది. అంతేగాని దీనివల్ల పక్షపాతం జరుగుతుందని ఈ అధికారం ఉండకూడదని నమ్మకం కలిగిన వాడిని నేను కాదు ముఖ్యంగా clause 8 లో reservation of seats వున్నాయి. అందులో స్త్రీలకు కూడా స్థానాలున్నాయి. స్త్రీల స్థానాలు ఎప్పుడూ ఒకే ward లోనే వున్నట్లయితే కొంత అన్యాయం జరుగుతుందని నా అభిప్రాయం. ఒక rotation పద్ధతిని, అయిదు సంవత్సరాలో, పది సంవత్సరాలో అయిన తరువాత యితర wards లో కూడా స్త్రీలకు స్థానాలు యిచ్చే యేర్పాటు చేయాలని నా వుద్దేశం. అంటే reserve seats వున్న వాటిలో తప్ప తతిమ్మా wards లో rotation పద్ధతిని చేసినట్లయితే, తతిమ్మా wards లో వున్న స్త్రీలకు కూడా మునిసిపాలిటీలో పాల్గొనే అవకాశ ముంటుంది. తరువాత section 12 లో ఒక గవర్నమెంటు ఉద్యోగిగాని, మున్సిపాలిటి ఉద్యోగి గాని dismiss అయినట్లయితే అతని జీవిత కాలము ఓటింగు హక్కు లేకుండా పోయింది. ఏ ఆరు నెలలో జైలు పడి అయిదు సంవత్సరాలు అయిపోయిన తర్వాత ఒక వ్యక్తి కౌన్సిలరుగా నిలబడవచ్చు. ఇక్కడేమీ dismiss అయిన ఉద్యోగికి జీవిత కాలం ఓటు లేకపోవడం కొంచెం అన్యాయంగా వుంటుందేమో పది సంవత్సరాలో, 15 సంవత్సరాలో దాటిన తరువాత ఓటు చేసే హక్కు యిచ్చినట్లయితే బాగుంటుందని నా అభిప్రాయం. తరువాత section 1 లో కనీసం నెలకు ఒక meeting వుండాలనేది వుంది మూడు మీటింగులు absent అయినట్లయితే ఆ elected councillor sease అయిపోతాయి కాని ex-officio councillors కు అది వర్తించదు. అదే విధంగా arrears వున్నాయి. Arrears కట్టకపోయినట్లయితే elected councillorship sease అవుతుంది. Ex-officio councillors కు అదికూడా వర్తించదని నేను భావిస్తున్నాను, ఎందుకంటే M.L.A గాని M.L.C. గాని అతడు వున్నంత కాలము ex-officio councillor గా వుంటారని వేరొక్కన బడింది. కనుక arrears కట్టడానికి కూడా వర్తించదని నేను అనుకుంటున్నాను. మంత్రిగారు clarify చేయవలసిందిగా అభిప్రాయము. Section 41 లో executive committee కి పదివేలకు మించకుండా contract యిచ్చే అధికారం వుంది. ఇదివరకు contract committee అనేది వేరుగా వుండేది. ఇప్పుడు కూడా ఆ విధంగా ఒక 1000 వరకు contracts యిచ్చే అధికారానికి వేరుగాయింకో contract committee

పర్వరచినట్లయితే యెక్కువమంది కౌన్సిలర్స్ municipal affairs లో పాల్గొనే అవకాశం లభిస్తుందని నేను భావిస్తున్నాను. ఆ విధంగా యెక్కడ వీలైతే అక్కడ కొత్తగా కొన్ని కొన్ని కమిటీలు వేసి councillor కు అవకాశమిచ్చే ఏర్పాటు చేయాలని నా విజ్ఞప్తి. Executive committee కి అన్ని powers యిచ్చారు. Resolutions carry out చేయడానికి, తరువాత ఆఫీసర్స్ అందరుకూడా ఆexecutive committee ఆఫీసులో వుండేటట్లు sections వున్నాయి. కనుక executive committeeలో వున్నటువంటి membersఅయిదుగురుగాని ఏడుగురుగాని-యేదైనా resolution pass అయినట్లయితే దానిని ఏడుగురు చెప్పే అవకాశము కలుగుతుంది దీనిని బట్టి. ఉదాహరణకు పది roads sanction చేసినట్లయితే ఏడుగురు ఆఫీసర్స్ విధిగా చెప్పాలి. ఒకవేళ యీ పని చేయమని ఒకరు, రెండవ వారు యింకో పని చేయమని చెబుతే ఇది చాలా కష్టంగా వుంటుంది. అందుచేత connecting link గా chairman ను పెడితే బాగుంటుందని నా ఉద్దేశము, అక్కడ on behalf of the Executive committee the chairman is authorised to give instructions to the officers to carry out his resolutions అనేది ఒక sentence add చేసినట్లయితే యీ యిబ్బంది కలుగదని నా ఉద్దేశము. Section 73 కొంత confuse గా వుంది. ఎందుకంటే అందులో కొన్ని powers ఉద్యోగస్తులవి. Secretary క్రింద Health Officer, Town Planning Officer Engineering సిబ్బందికి punishment యివ్వడానికి ఆఫీసర్స్‌కు అధికారముంది. అదే విధంగా Executive committeeకి కూడా కొన్ని powers యిచ్చారు, dismiss చేయడం మొదలైనటువంటి powers ఈ Executive committeeకి ఏ విధంగా వస్తాయో అది కొంచెము వివరించాలి. ఈ officers charges frame చేసి Executive committee పెడుతారో లేకపోతే Executive committee firitiative తీసుకొని యేదైనా charges frame చేసి వాటికి punishment యిస్తారో, అది తెలియదు. అది కొంచము మంత్రిగారు వివరించవలసినదని నా మనవి, తరువాత సభ్యులు చెప్పారు. capital value మీద వేయడం అనేటటువంటిది కొంత అసమంజసంగా వుంది. అది కొంచం కష్టంగా వుటుందేమో. graded taxation వుంటుందని వారు చెప్పారు. Rental value మీద వేస్తేనే న్యాయంగా యీ పన్ను విధించడం జరుగుతుందేమోనని నా వుద్దేశం. సులభంగా ఎక్కడైతే వస్తుందో అక్కడ పన్ను వేయడానికి వీలవుతుంది. అందుచేత ఈ విధముగా చేయడం మంచిదేమోనని నా ఉద్దేశం. తరువాత ఈ ఆక్ట్రాయివన్ను అనేది చాలా కష్టమైనటువంటిది ఇదివరకు road wargins లో వస్తువులు అమ్మినట్లయితే వాటికి ఆ సీలు మాదిరిగా పన్ను వేయడం జరిగేది. Auction వేయడం, ఆ విధంగా ఒక contractor దగ్గరనుండి municipality కొంత డబ్బు పుచ్చుకోవడం ఆ contractor ఆ సీలు విధించడం జరుగుతున్నది. కొత్తగా Octroi

వన్ను వేసినట్లయితే villages నుండి పట్టణాలకు వచ్చే వస్తువులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ముఖ్యంగా వేదవారు తెచ్చే ప్రతి దానిమీద వేయవలసి వస్తుంది. Octroi అంత మంచిది కాదేమోనని నా సూచన. Ex-officio councillorsకు మామూలు సభ్యులుగా పార్గొని ఓట్ చేసే అధికారం వున్నది, కాని chairman election, చైర్మన్‌మీద no confidence motion పెట్టడానికి అధికారం లేదు కొందరు సభ్యులు ఇది వున్నదా లేదా అనే సమస్య తెచ్చారు. అందులో elected councillors chairman ను ఎన్నుకోవాలన్నారు. elected councillors అనడంతోనే M.L.As. M.L.Cs.కు అధికారం వుండదు. తరువాత no-confidence motion కు సగం మంది సంతకం పెట్టాలనే అవకాశంకూడా అందులో చూపించారు ఒక గొ. సభ్యుడు చెప్పేది, సగం మంది అంటే ఇది అర్థం కావటం లేదు. M.L.As, M.L.Cs వుంటారు కదా అని చెప్పారు. Sanctioned Strength లో సగం మంది అంటే elected councillors లో సగం మంది అనేకాని ఇంకొకటి కాదు. తరువాత ఈ property taxes మీద appealకు గవర్నమెంటు ఒక కమిటీని నియమిస్తుందని చైర్మన్, సెక్రటరీ, గవర్నమెంటు appoint చేసే officer ఒకరు. వీరి కన్ను ఈ ముగ్గురితో బాటు ఒక ఇద్దరిని కౌన్సిలర్స్‌ను వేసినట్లయితే బాగుంటుందని నా అభిప్రాయం. వారికి కూడా కొంత represent చేసే అవకాశం కల్పించాలని నేను కోరుతున్నాను Joint Select Committeeలోనుంచి Assemblyలో వచ్చినతరువాత అయినా సరే ఇటువంటి సవరణ చేసుకోవచ్చు.ఈబిల్లు చాలా బాగుంది. ప్రజలనుంచి ఎన్నుకోబడే representatives కు అనేక అవకాశాలున్నందుకు మంత్రిగారిని అభినందిస్తూ యింతటితో విరమిస్తున్నాను,

శ్రీ కె. సత్యనారాయణ : అధ్యక్షా, ఈ చట్టంలో ప్రధానంగా కార్యవర్గం ఏర్పాటు, అలాగే ఇదివరకు commissionerగా ఉన్నటువంటి అధికారిని కార్యదర్శిగా చేసి కార్యవర్గానికి Councilకు, Chairmanకు లోబడి ఉండేటట్లుగా నియమించినామని చెప్పి రెండు ముఖ్యమైనటువంటి మార్పులు కనబడుతున్నవి. ఈనాడు కార్యవర్గాన్ని మనము ఏర్పాటు చేస్తున్నప్పుడు గతంలో executive authority, elected Council Chairmanలకు మధ్య అనేకమైన duties లోను, నిర్వహణలోను అనేక అభిప్రాయభేదాలు రావడం, కొన్ని ప్రతిష్టంభనలు రావడం ప్రతిచిన్న విషయంలోను గవర్నమెంటువరకు రావడం జరుగుతూ ఉండేది, Council యొక్క తీర్మానాలను, మంచిచెడ్డలను అమలుజరపడం అనేటటువంటిది, కార్యవర్గాన్ని ఏర్పాటుచేసి ఆ కార్యవర్గానికి ఇప్పుడు కొన్నిఇవ్వడం లేదు. ఇవ్వడం సరియైనదిగానే కనబడుతున్నది. ఒకరకంగా మంచిదనే అనుకుంటున్నాను. అయితే కార్యవర్గానికి కొన్ని అధికారాలు ఇస్తున్నారు. ఇంకా పాతనుంచి విడవడానికి కొంత భయం కనబడుతున్నది. కొన్ని సందర్భాలలో ఉదారతగా కార్యవర్గానికి మెచ్చు అధికారాలు ఇవ్వడంకూడ కనబడుతున్నది. ఎందువల్ల

Council అంటే భయం. కార్యవర్గం మొత్తంగా కౌన్సిల్ యొక్క అధికారాలను ushrp చేసే అవకాశాలున్నాయి అనేటటువంటి భయం మాత్రం కనబడుతున్నదని నేను మనవి చేస్తున్నాను. పాతనుండి విడవడ లేని ఒక పరిస్థితి రెండువైపుల కనబడుతున్నది. కమిషనర్ చేసే appointments విషయం తీసుకోండి. గతంలో రు. 50 లోపు appointments అన్నీ Commissioner appoint చేస్తూ ఉండేవాడు ఈ నాడు గతచట్టంలో Commissioner అధికారాలు తగ్గిస్తున్నామని కార్యదర్శి అయిపోతున్నాడని. అతను councilకు, executiveకు లోబడి ఉండాలని అంటున్నాము. కాని ఈనాడు ఇచ్చిన అధికారం చూస్తే 80 రూపాయలలోపు ఉద్యోగాలన్నిటికి కార్యదర్శికి అధికారం ఇస్తున్నాము. ఇది అవసరం అంటే అర్థ మేమిటి ? ఇదివరకు Appointment Committee అని చెప్పి Chairman, Commissioner. ఇద్దరు ఎన్నుకోబడిన సభ్యులు ఉండేవారు. వాళ్లు ఆనాడు 50 రూపాయలకుపైన బిల్ కలెక్టర్, L.D.C. వంటి appointments ఇవ్వడానికి అవకాశం ఉంది. కాని చట్టంలో ఉన్నటువంటి ఈ clauses ప్రకారం రు. 80లలోపు.అంటే ఈ L.D.C.Bill Collectorనుకూడా వర్గం appoint చేసే అవకాశం లేకుండా పోతుంది. ఇదివరకు ఉన్న rightsను, ఇదివరకువున్న previleges ను, appointments విషయంలో ఈనాడు ఈ చట్టం కుదిస్తున్నదని మనవిచేస్తున్నాను. ఇది సరియైనది కాదు. కార్యదర్శి ఎప్పుడైతే Council కు, Chairmanకు లోబడి వ్యవహరించాలని అనుకుంటున్నామో కార్యదర్శి ప్రతి 2 సంవత్సరాలకు, 3 సంవత్సరాలకు transfer అయ్యేవాడు — ఉద్యోగస్తుల మంచి చెడ్డలు చూడవలసినది కార్యవర్గం. అటువంటప్పుడు appointments కార్యదర్శికి ఇవ్వవలసిన అవసరం లేదు. Menial appointments కానివన్నీ ఏ scalesవి అయినప్పటికిని కార్యవర్గానికి ఇవ్వడం సబబు అని చెబుతున్నాను. మొత్తం కార్యవర్గానికి పెచ్చు అధికారాలు ఇస్తున్నాము. Council యొక్క అధికారాలను burntచేస్తున్నాము అనేటటువంటిది స్పష్టంగా కనబడుతున్నది. ఇదివరకు Contracts Committee అనేది ఉండేది. Contracts వెయ్యిరూపాయలలోపు మాత్రం పరిష్కారం చేసుకోవడానికి contractorsకు ఎన్నుకోవడానికి అవకాశం ఉన్నది. కాని ఈ చట్టంలో contracts సందర్భంలో కార్యవర్గాన్ని పెడుతున్నాము. ఈ కార్యవర్గానికి రు. 10 వేల వరకు Contractorsను ఎన్నుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాము. రూ 10,000ల పైబడినటువంటి పనులే కౌన్సిల్ ముందుకు వస్తాయి. ప్రతి మునిసిపాలిటీలోను ఎక్కువపనులు మూటికి 99 పనులు, రు. 10,000లకు మించనివే. రు. 10,000లకు మించిన పనులు మూటికి 1 మాత్రమే ఉంటుంది. అందువల్ల చాదాపు 99% అవసరాల్ని, major contracts కూడా ఈ రకంగా ఇవ్వడమనేది సబబు కాదు కౌన్సిల్‌కు అధికారం ఇవ్వడం న్యాయం. వెనుక ఉన్న వెయ్యిరూపాయలకు– schedule

rates పెరిగినాయి కనుక 2వేల రూపాయలు చేయండి. అంతేకాని 10వేల రూపాయల contractsను ఎన్నుకోవడం executiveకు ఇవ్వడం చాలా పొచ్చు అనుకుంటున్నాను, 2 వేల రూపాయల పై బడ్డ పనులను పరిష్కారంచేసే అధికారం Councilకు ఉండాలని మనవి చేస్తున్నాను. అలాగే ఉద్యోగులను తొలగించడం. ఉద్యోగులకు fine వేయడం మొదలైనవాటిలో కార్యవర్గానికి అధికారం ఇస్తున్నాము. ఈయవలసినదే, ఎన్నుకోబడిన కార్యవర్గం ఉద్యోగులపై అజమాయిషీకి అవకాశం ఉండాలి, punishmentsకు అవకాశం ఉండాలి. అయితే dismissal అలాంటి చర్యలు తీసుకొన్నప్పుడు అది అన్యాయమని ఉద్యోగి అభిప్రాయ పడినపుడు appeal చేసుకొనే అవకాశం, provision చట్టంలో కన్పించడంలేదు. ఇటువంటివాటిలో తప్పకుండా councilకు అవకాశం ఉండాలి. Executive యొక్క చర్యపై appeal చేసుకొనే అవకాశం ఉండాలి, ఆ రకమైన అవకాశం లేకపోయినట్లయితే చాలా నష్టం వస్తుంది. ఇతర విషయాలలోకి వచ్చినపుడు ex-officio members విషయం అస్పష్టంగా ఉన్నది. స్పష్టంగా ఉన్నది ఏమిటంటే Chairmanకు గాని, Vice-Chairmanకుగాని, కార్యవర్గంసభ్యుడుగాగాని ఎన్నుకోబడే అర్హత లేదు. అలాగే no confidence motionలో పాల్గొనకూడదని కూడా ఉన్నది. అయితే ఆల్టర్‌మన్ విషయం వచ్చేటప్పటికి పాల్గొనే అవకాశం ఉన్నదని చెప్పాడు. వాటిలో పాల్గొనకూడదంటే ఇతరవిషయాలలో పాల్గొనవచ్చునని ఉన్నది. ఆ రకమైనటువంటి అవకాశము లేకుండాపోతే, చాలా కష్టమని నేను అభిప్రాయ పడుకున్నాను. ఆలాంటి provision కలిగించాలని మనవిచేస్తున్నాను. ఇక ex-officio members విషయం గురించి ఇందాక మంత్రిగారు చెప్పింది స్పష్టంగా లేదు. దీనిలో స్పష్టంగా ఉన్నది ఇది. Chairmanగా గానీ, Vice-Chairmanగా గాని కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోబడనూలేదు. ఎన్నుకొనే అర్హత ఇతనికి లేదు అనేటటువంటిది స్పష్టము. అలాగే no-confidence motionలో పాల్గొనకూడదనేది స్పష్టము. అయితే Chairmanగా, ఎన్నికలలో Chairman విషయం చెప్పుకున్నప్పుడు మాత్రం స్పష్టంగా పాల్గొనే అవకాశం ఉన్నది అని చెప్పారు. వీటిలో మాత్రము పాల్గొనకూడదంటే, ex-officio M. L. A. గాని M. L. C. గాని ఇతరవాటిలో పాల్గొనవచ్చును అనేది స్పష్టంగా ఉన్నదా అంటే ఆ విషయంలో మాత్రం స్పష్టంగా లేదు. నేను మనవి చేసేది, ఏదో ఒక position మనము తీసుకోవాలి. Ex-officio Membersకు, మనము అన్ని ఎన్నికలలోను, Chairman ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశము ఇచ్చినప్పుడు, Vice-chairman ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశము ఇచ్చినప్పుడు, కార్యవర్గము ఎన్నికలలో ఓటుచేసే అవకాశము ఇవ్వవలసి వాళ్ళు ఎన్నుకోబడే హక్కు లేకపోవచ్చు, కాని తన ఓటు ఇంకొకరికి no confidence motionలో అలాంటి అవకా

శము ఇవ్వవలసి యుంటుంది. అలా లేకపోతే ఆది సరిఅయినదికాదు. లేదా, ex-officio memberను అసలే ఎన్నుకునేది వద్దు. no-confidence motionలో ఎప్పుడూ అవసరం లేదనే అభిప్రాయమూ ప్రభుత్వముది? నాకు అర్థము కావడము లేదు. అందువల్ల, ex-officio membersకు Chairmanను Vice-Chairmanను ఎన్నుకునేటటువంటి హక్కు మనము ఇచ్చినప్పుడు కార్యవర్గములకు తమయొక్క అభిప్రాయాన్ని, విశ్వాసాన్నిగాని, అవిశ్వాసాన్నిగాని ప్రకటించేటటువంటి హక్కుకూడా యివ్వటం సబబని మనవిచేస్తున్నాను.

ఇక ప్రధానంగా ఈ చట్టము, ప్రభుత్వానికి సంబంధించినటువంటి విషయాలలో పాతకాలమునాటి వరవడిలోనే ఉన్నది. పాతకాలమునుంచి విడివడటానికి ఈ చట్టములో ఏ రకమైన ప్రయత్నంగాని, మార్పుగాని కన్పడడం లేదు. అని మనవి చేస్తున్నాను. ఇందాక మిత్రులు చెప్పారు. నేను ఆ విషయాలలోకి పోను. Wards విభజన, seatsయొక్క కేటాయింపు ప్రభుత్వముయొక్క ఇష్టా ఇష్టాల మీద ఆధారపడే జరుగుతుంది. అన్యాయాలకు, అక్రమాలకు తమయొక్క పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకునే తీరుగా అనేక సంఘటనలు జరుగుతున్నాయని అనేక ఉదాహరణలు శాసనసభ వేదికమీద చర్చింప బడుతున్నాయి; మనము వింటున్నాము, ఇలాంటి అవకాశాలు ప్రభుత్వానికి ఎందుకు ఉండాలని మనవి చేస్తున్నాను. ఏదో నిర్దుష్టమైన నిబంధనలు పెట్టండి. పంచాయతీ చట్టములో పెట్టినట్లు, లేకపోతే, మొత్తము మునిసిపాలటి అంతటిని, ఇందాక C. D. నాయుడుగారు చెప్పినట్లు, ఒక unitగా తీసుకొని దామాషా పద్ధతిని single transferable vote పద్ధతిని పెట్టి ఎన్నికలు జరపాలి. కాని wards విభజన చేయాలన్నప్పుడు, ఆ పంచాయితీలో, ఉన్నటువంటి ఓట్లను as far as possible equalగా, మొత్తము అక్కడి seatsతో భాగించి, ఆ single seats wards పెట్టి వ్యవహరించండి. అలా కాదు, ఆ గ్రామాన్నిగాని ఆ పట్టణాన్ని 4 భాగాలుగా, 3 భాగాలుగా చేసి, పెద్ద constituencies ఉంచే మంచిదే. అలా అనుకొంటే. ఎక్కడా కూడా single transferable vote పద్ధతిని పెట్టండి., రెండూ చేయవచ్చు. ప్రభుత్వానికి ఇష్టమైతే ఒక wardలో మూడు seats చేయవచ్చు. లేకపోతే ఒక seat ఉంచవచ్చు. తరువాత, మనము ఎన్ని అధికారాలు ఇచ్చినప్పటికిని, wardsయొక్క విభజన, seats కేటాయింపు, తరువాత ఎన్నికలు జరపడం అనేటటువంటిది చాలా ప్రధానమైనటువంటిదని నేను మనవిచేస్తున్నాను. మరి దీనిలోగనుక ప్రజాస్వామిక మైన పద్ధతిని అనుసరించక పోయినట్లయితే, అన్యాయాలు అక్రమాలు జరుగుటకు అవకాశము లేకుండా ఉండటానికి ఒక నిర్దుష్టమైన ఆదేశములు చట్టములో లేకపోయినట్లయితే, తప్పకుండా గతములో జరిగినరీతిగా జరగడానికి అవకాశము ఉంటుంది. అధికారము ప్రభుత్వము చేతిలో ఉన్నట్లయితే, దానిని తమ పార్టీయొక్క ప్రయోజ

వాలకు వినియోగించడానికి అవకాశము ఉన్నది. అటువంటి అవకాశము లేకుండా, wards విభజనలోను, ఎన్నికల పద్ధతిలోను, నిర్దుష్టమైన నిబంధనలు ఉండవలసిన అవసరం ఉన్నది. ఎన్నికల విషయంలో ఎక్కడ కూడా ఉదహరించలేదు. కార్యవర్గములో మాత్రము దామాషా పద్ధతిని single transferable పద్ధతిని పెట్టారు. chairman ఎన్నికల విషయం చెప్పారు. కాని, మామూలు మునిసిపల్ elections. wardsలో మొబర్ల ఎన్నిక సందర్భంలోను, secret ballot అని గాని marking system అనేదికూడా ఉదహరించలేదు అని నేను మనవి చేస్తున్నాను. అలాగే ఒక ముఖ్యమైన విషయం నేను ప్రభుత్వదృష్టికి తేవడం అవసరం అని అనుకుంటున్నాను. గత మద్రాసు మునిసిపాలిటీస్ Actలో ఏ provisions అయితే ప్రభుత్వానికి ఉన్నాయో ఆ provisions అన్నీ అందులో ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, అవకాశాలు అన్నీ as it is గా ఇక్కడకు తీసుకువచ్చి దీంట్లో పెట్టబడినాయి. ఏ రకమైన మార్పులు దీంట్లో తీసుకురాలేదని మనవి చేస్తున్నాను. Sections 56, 61 ప్రకారం. council మీద. ప్రభుత్వానికి controlling authorities ఉన్నాయి. అలాగే జిల్లాకలెక్టర్లకు 62, 63, 64 Sections ప్రకారం controlling authority ఉన్నది. తప్పు చేసినా దానిని సరిదిద్దడానికి, ఆపడానికి అవకాశము ఉన్నప్పుడు, ఒక resolution చేయడానికిగాని, suspend చేయడానికిగాని, divert చేయడానికి గాని, అవకాశము ఉన్నప్పుడు నేను అడిగేది, ఒక మునిసిపాలిటీ చేసేటటువంటి తప్పు ఏమిటి? ఒక తప్పుచేస్తాం అని అనుకొన్నప్పుడు, District Collectorకు కొన్ని అధికారాలు ఇస్తున్నాము. District Collector ఈ తీర్మానం తప్పు అనో, ఒప్పు అనో చెప్పి నప్పుడు, దానిని సరిదిద్దడానికి అవకాశము councilకు ఇచ్చినప్పుడు, అదే విధంగా గవర్నమెంటుకూడా ఒక పొరబాటు చేస్తున్నారని అన్నప్పుడు అది నా దృష్టికి తెచ్చి సరిదిద్దమని అడగండి. దానిని మార్చండి, అది వేరే విషయము కాని ఇలాంటి ప్రధానమైన అధికారాలు, powers మునిసిపాలిటీలమీద ఉన్నప్పుడు, గవర్నమెంటు యొక్క ప్రధానమైన అధికారిగా District Collector ఉన్నప్పుడు, removal dessolve supersessionఅనేటటువంటి అధికారాలు ప్రభుత్వానికి అవసరమాఅని అడుగుతున్నాను,మునిసిపాలిటీ ఆజ్ఞాయిషీ చేయడానికి ఒకపొరపాటుచేస్తే సరిదిద్దడానికి అధికారాలు జిల్లాకలెక్టరుద్వారా ప్రభుత్వానికి ఉన్నాయి. ప్రభుత్వానికి నేరుగా అధికారాలుచట్టములో పెట్టబడినాయి, అలాంటప్పుడు,ఈ removal, dissolve, supersession అనేటటువంటి అధికారాలు ప్రభుత్వానికి తీసివేయాలని నేను మనవి చేస్తున్నాను, ఎప్పుడుకూడా ఈ powers అనేటటువంటివి ప్రతివక్షంమీద వినియోగించుకోడానికి; తమ పార్టీ ప్రయోజనాల కోసం క్రింద ఉన్నటువంటి తమ నాయకుల యొక్క పెత్తనానికిలోంగి వ్యవహరించడానికి దారితీసేటటువంటి విధంగా వుంటాయి. ప్రభుత్వానికి ఉండవలసిన అవసరంలేదు. ప్రభుత్వం మునిసిపాలిటీ

లను, councils ను guide చేసే విధంగా, తప్పులు correct చేసే విధంగాఉంటే తప్ప, ఇటువంటి అధికారాలు తమకు ఉంచుకోకూడదు. Local Bodies కు ఒక సమగ్రమైన స్వాతంత్ర్యము, అవకాశము ఉండాలి. ఒక serious mistake చేస్తున్నప్పుడు, దానిని correct చేయడానికి, controlling authority. అవకాశాలు ప్రభుత్వానికి ఉన్నాయి. వాటిద్వారా ఆ mistakes సరిదిద్దేటటువంటి దృష్టిలో ఉండాలేతప్ప మరొక రకంగా ఉండకూడదని మనవి చేస్తున్నాను. దీనిని ఏ కారణంచేతనైనా వారు అంగీకరించక పోయినట్లయితే, ఉన్న అధికారాలు పోగొట్టుకోడానికి వారికి ఇష్టము లేకపోయినట్లయితే, కనీసం ప్రభుత్వము ఒక recommendation గా council కు పంపండని చెప్పుతున్నాను. ఒక chairman ను remove చేయాలని అనుకొంటే, ఇదిగో మీ chairman యిలా వ్యవహరిస్తున్నాడు అని ఒక అభిప్రాయాన్ని council దృష్టికితెచ్చి, నా ముందు పెట్టండి, దానిని simple majority ఆమోదించినప్పటికీ, అతనిని తొలగించే విధంగా ఉండాలితప్ప, arbitrary గా తొలగించే టటువంటి పరిస్థితి ఉండకూడదు, అది న్యాయంకాదు, అటువంటి అవకాశాలు ఉండనవసరంలేదని మనవి చేస్తున్నాను.

తరువాత, disqualifications విషయంలో, వాటాదారులుగా ఉండడానికి direct గా అతని పేరుతో ఉండకూడదుగాని Share holder గా మాత్రము ఒక council తో వ్యవహారంచేసేటటువంటి ఒక సంస్థలో ఉండవచ్చు. అది disqualifications క్రింద రాదు అని వున్నది. ఈ provision ఎప్పుడైతే ఇక్కడ ఉన్నదో, దీనినుంచి అనేక Sections లో amendments వస్తున్నాయి. Section 50 ఏమి చెప్పుతున్నదంటే, ఒక council కు ఏదైన ఒక సంస్థలో interest ఉంటే దాన్ని గురించి council వ్యవహరించేటప్పుడు, అతను ఆ సమావేశములో పాల్గొనకూడదు, ఓటు చేయకూడదు అనేటటువంటిది మనము పెడుతున్నాము. అసలు మునిసిపాలిటీతో వ్యవహరించే టటువంటి ఏ సంస్థలోనైనా సభ్యుడుగా ఉన్నవాడేకాదు, వాటాదారుగా ఉన్నవాడుకూడా Municipal council లో contest చేసే అవకాశము ఇవ్వకండి. ఆ విధంగా ఇవ్వనప్పుడు, తరువాతవచ్చే గందరగోళము, chairman అతనిని బయటికి పొమ్మనడం, అతను పాల్గొనడానికి వీలులేదని చెప్పడం ఇదంతా అవసరం లేకుండా పోతుంది. Chairman కు అలాంటి interest ఉంటే, అతను chairman గా ఉండనవసరంలేదు. ఒక contract సంస్థలో వాటాదారుగా ఉన్నవాడు Chairman గా ఉండేటటువంటి అవకాశము లేదు అనేది disqualifications సందర్భములోనే ఉదహరించడం మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఆరు నెలలకుపైగా శిక్షింపబడినటువంటివారు councillor గా contest చేయకూడదు అని చెప్పుతున్నాను. Representations of the People Act లో 2½ years అని time ఉన్నది. Panchayat Act సందర్భంలో వారు దానిని ఆమోదించారు, Representation of the People Act లో మాదిరి మనము పెట్టుకొన్నాము. అదే

విధముగా 2½ years పైబడి శిక్షింప బడినవారిని వేకుండా చేయడం న్యాయంగాని ఆరునెలలు పెట్టడం సరియైనది కాదని మనవి చేస్తున్నాను.

తరువాత, exemption విషయంలో, ఇదివరకు Act లో 18 రూపాయలు rental value మీద 12 రూపాయలవరకు council కు అధికారము ఉన్నది. కాని ఈ నాడు ఇది printer's devil అనుకొంటాను, ఇది ఇక్కడికి వచ్చేటప్పటికి capital value గా మారుస్తున్నాము. మనము, capital value గా మారిస్తే 36 రూపాయలకు మించకూడదని అంటున్నారు. అంటే గతములో 300 రూపాయలు పెట్టుబడి గలిగిన ఇళ్ళను పన్నుమించి మినహాయించేటటువంటి అవకాశము మునిసిపాలిటీకి ఉన్నది, కాని ఈ నాడు మనము చెప్పుతున్నది, propety tax, capital value మీద అనిచెపుతూ, అది 36 రూపాయలు అంటున్నాము. 36 రూపాయలు కిమ్మతు గలిగిన ఇల్లుగాని స్థలంగాని ఎక్కడైన Municipal area లో ఉంటుందా అని అడుగుతున్నాను, అందువల్ల నేను మనవి చేసేది ఇదివరకు act లో ఉన్నట్లుగా 36 రూపాయలు rental value ఉన్నటువంటి buildings ను exempt చేయడానికి మాకు అవకాశము కావాలని councils represent చేసినాయి. ఆ రకంగానైనా చేయండి, లేకపోతే 600/– రూపాయలు కిమ్మతుగల ఇళ్ళను మినహాయించడానికి అవకాశం కల్పించడం న్యాయంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

The House then adjourned to meet again at 5 P.M.

The House re-assembled at Five of the clock

(Mr. Speaker in the Chair)

GOVERNMENT BILL

The Andhra Pradesh Municipalitis Bill, 1963

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్ష, ఈ సెషన్ అంతా Integrated Laws session గా మనం చెప్పుకోవచ్చును. రెండు ప్రాంతాలలోని పంచాయితీ కమిటీల ఇంటిగ్రేషన్ బిల్, అదే ప్రకారం కో-ఆపరేటివ్ సొసైటీస్ బిల్, ఇప్పుడు మ్యునిసిపాలిటీల బిల్లు ఇవన్నీ ఇంటిగ్రేషన్ అనే పేరుతో వస్తున్నవి. వీటిలో ప్రధాన మార్పులు ఏమైనా ఉన్నవా అంటే ఇదివరకు పాత చట్టాలలో ఉన్న పాత భావాలే, ఆ సెక్షన్లు అలాగే ఉంచి, గవర్నమెంటుకు కావలసిన ప్రివిజన్లు కొన్ని అదనంగా తగిలించుకొని ఈ చట్టాలు చేయడం సాంప్రదాయంగా వస్తోంది.

ఈ మ్యునిసిపాలిటీల బిల్లు చూసినప్పుడు క్లాజు 3 లో The Government, by notification in the Andhra Pradesh Gazette Shall..... There is no option for the Government. It is obligatory on the part of the Government to declare any area with a population of not less than 25,000. 25,000 ఆనాభా ఉన్న ప్రతి

లోకల్ ఏరియాను తప్పనిసరిగా, గవర్నమెంటు, మ్యునిసిపాలిటిగా ప్రకటించడానికి ఇందులో పొందుపరచబడింది. not less than 25 000 అని చెప్పిన తరువాత ఆదే క్లాజులో and may, in any other case, declare their intention to constitute such local area as a municipality అన్నారు. అంటే 25,000 లకు తక్కువ ఉన్న పాపులేషన్నికూడా declare చేసే అధికారం గవర్నమెంటు ఇందులో పొందుపరచుకొనడం జరిగింది. అది పది వేలో, లేక పది హేనువేలో లేక అయిదు వేలో, లేక ఒక మునిసిపలు వార్డో, లేక గ్రామమో ఆది ఏమిటి అనేది లేకుండ ఏ పాపులేషన్నయినా ఏ local area అయినా, irrespective of population- గవర్నమెంటు కావాలంటే మ్యునిసిపాలిటీగా ప్రకటించవచ్చును. అదీ ఈ సెక్షన్ ఉద్దేశం. గ్రామ పంచాయితీల బిల్లులో 15 వేల జనాభా దాటితే 17 మంది మెంబర్సుతో పంచాయితీ కమిటీ ఉండాలని పెట్టినపుడు, ఈ బిల్లులో less than ల5,000 ఏదైనా మ్యునిసిపాలిటీ ఉంటే 16 మంది కౌన్సిలర్సు ఉండాలని చెప్పారు. గవర్నమెంటు ఈ అధికారాన్ని చేతుల్లో పెట్టుకుంటే రేపు పంచాయితీకమిటీనైనా మ్యునిసిపాలిటీగా మార్చడానికి అవకాశం వున్నది. ఈ క్లాజు 3 ప్రకారం ఈ కొత్తగా constitute అయిన మ్యునిసిపాలిటీలకు ఇందులోని క్లాజు (7) వర్తిస్తుంది అన్నారు, Not withstanding anything in this Act, when a municipality is constituted for the first time, the Government may appoint a Special Officer. 6 నెలలకు వేస్తారు. ఒక గ్రామ పంచాయితీలో less than25,000 ఉంటే దానిని మ్యునిసిపాలిటీగా ప్రకటిస్తే,అక్కడ ఉన్న elected body ఈ క్లాజు 7 తో వడిసిపోతుంది. It will come to an end అపుడు ఒక Special Officer ను నియమిస్తారు, ఒక గ్రామ పంచాయితీ కమిటీకి ఎన్నికలు జరిగి, అక్కడ ప్రభుత్వం అనుకున్న పార్టీకి మెజారిటి రాకపోతే, దానిని మ్యునిసిపాలిటీగా declare చేసి ఈ 7 వ క్లాజు ప్రకారం Special Officer ను వేసి, తదుపరి ఆ మ్యునిసిపాలిటీకి ఎలక్షన్ జరపడానికి అవకాశాలు ఇస్తున్నారు. ఆటువంటి అవకాశాలకు తావు లేకుండ, స్పష్టంగా ఏ local area మ్యునిసిపాలిటీగా చేయదలచుకున్నారో అది ఇందులో స్పష్టంగా పొందుపరచాలి, అన్ని అవకాశాలు ఇవ్వడం బాగుండదు.

•

వార్డు విభజన విషయం వున్నది. ఇదివరకు చెప్పారు. ఇప్పుడున్న వార్డే ఉంటా మన్నారు. ఇప్పుడున్న వార్డును ఇలాగే ఉంటాయి transitory-by-law ఏర్పాటు చేసుకొన్నారు. కొత్తగా మ్యునిసిపాలిటీలు వస్తే ఏమి చేయాలనేది దానిలో పొందుపర చారు, అయితే వీటన్నింటిలో గవర్నమెంటు తనకు కావలసిన అధికారం స్పష్టంగా పొందుపరచడం బాగుంటుంది గాని discretion కొరకు అధికారం ఆట్టిపెట్టుకొనుట మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఘనం రోజూ చూస్తున్నాము, వార్డుల విభజన

పక్షపాతంగా చేస్తూ ప్రతి పక్షాల బలాన్ని చీల్చడానికి వినియోగపడేటట్లు చేస్తున్నారు, పంచాయితీ బిల్లులోకూడ వార్డు విభజన విమర్శ వచ్చినప్పుడు చెన్నా రెడ్డిగారు స్పష్టంగా చెప్పారు. మొదటి వోటరు నుంచి 200 వోటర్ల వరకు తప్పనిసరిగా ఒక constitutions 200 కన్న ఎక్కువ ఉండటానికి వీలులేదు, తక్కువ ఉండటానకి వీలులేదు. as far as possible ఆ రకంగా పంచాయితీ కమిటీల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, మ్యునిసిపాలిటీ వార్డును విభజన ఏర్పరచలేదు. మొత్తం మ్యునిసిపల్ యేరియాను ఒక యూనిటీగా తీసుకొని వారందరికి వోటింగ్ అధికారాలు ఇచ్చి, అక్కడ నుంచి ఎన్నుకోదలచుకొన్న వారందరినీ ఎన్నుకుంచే చాల బాగుంటుంది.ఒకటే constituencyచేసి అక్కడ ఉన్న వోటర్స్ అందరు అక్కడ కావలసిన మొత్తం మెంబర్సు అందరినీ proportional reprsentation ప్రకారం ఎన్నుకొనేట్లు చేయాలి. ఈ బిల్లులో Executive Committeeఅనే ఒక కొత్త సాంప్రదాయంసృష్టించడం జరిగింది. దానికి మాత్రం proportional representation పద్ధతిన మెంబర్సును ఎన్నుకోవాలన్నారు. మంచిదే, కాని మ్యునిసిపలు వార్డు ఇష్టం వచ్చినట్లు విభజన చేసి ఎన్నికలు జరిపి, అక్కడ వచ్చిన వారిలో Executive Committee కొరకు proportional representation ఇచ్చినంత మాత్రాన లాభం లేదని ఖచ్చితంగ చెబుతున్నాను.మొత్తం మ్యునిసిపలు మెంబర్సు proportional representation పద్ధతిలో ఎన్నుకోబడి అందులోనుంచి Executive Committees ఈ పద్ధతి ప్రకారము ఎన్నుకోబడితె అప్పుడు మ్యునిసిపాలిటీ ప్రజాస్వామికంగా ఉంటుంది. కాబట్టి మంత్రిగారు తప్పనిసరిగా ఈ సూచనను అంగీకరించి అమలు పరచాలి, సెలక్టు కమిటీ స్టేజిలో దీనిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. డిస్ క్వాలిఫికేషన్ గురించి ఒక క్లాజు పెట్టారు. గవర్నమెంట్ సర్వీసునుండి డిస్ మిస్ అయినవారు వోటర్‌గా కూడ ఉండటానికి వీలు లేదని వ్రాశారు. అతడు ఎలక్ట్ కావటానికి వీలులేదని డిస్ క్వాలిఫై చేయవచ్చునుగాని, అసలు వోటర్‌గా ఉండటానికే వీలులేదని అంచే,అది మన కాన్‌స్టిట్యూషనుకు విరుద్ధమని మనవిచేస్తున్నాను, కాబట్టి అది తీసివేయమని కోరుతున్నాను. ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఏమి అధికారాలు వుంటాయి. కౌన్సిల్‌కు ఏమీ అధికారాలు వుంటాయి, కౌన్సిల్ పైన ఎగ్జిక్యూటివ్ కమిటీ అధికారం చెలాయిస్తుందా ? లేక కౌన్సిల్‌కు లోబడి వుంటుందా? సెక్రటరీ అధికారాలేమిటి ? మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ యొక్క అధికారాలు ఏమిటి? వాటిని ఇందులో చక్కగా పొందుపరచలేదు. ఎగ్జిక్యూటివ్ కమిటీకి యీ చట్టంద్వారా ఇవ్వబడిన పవర్సును కౌన్సిలు చలాయించటానికి వీలు లేదని. ఆ అధికారాలను ఉపయోగించటానికి వీలులేదని స్పష్టంగా చెప్పారు, ఎగ్జిక్యూటివ్‌కమిటీ—అదొక ఇండిపెండెంట్ బాడీ, అది కౌన్సిల్‌తో సంబంధంలేకుండా, ఒక్కొక్కప్పుడు కౌన్సిలుపై అధికారం చెలాయించేటట్లుగా భావం వచ్చేటట్లు యీ

బిల్లులో పొందుపర్చారు. కౌన్సిల్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌లో సర్వాధికారాలు కలిగివుంటుంది కాబట్టి, కౌన్సిల్ నుండి ఎన్నుకోబడి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉంటుంది కాబట్టి మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ సౌలభ్యంకొరకు చట్టంలో నిర్వచించబడిన కొన్ని అధికారాలు ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఇవ్వటం జరుగుతుంది, అయితే ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఇచ్చినటువంటి అధికారాలు కౌన్సిల్ ఆసలు చేలాయించటానికి వీలులేదు అని చెబితే దానివల్ల చాలా నష్టమున్నదని మనవిచేస్తున్నాను. దానివల్ల ఎగ్జిక్యూటివ్ కమిటీ కౌన్సిల్ యొక్క రెండూ తగాదాలు పడుతూ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ పిన్‌పుల్‌గా నడవటానికి అవకాశము ఉండదని నేను మనవిచేస్తున్నాను, ఎగ్జిక్యూటివ్ కమిటీని కూడ రద్దుచేసే అధికారం ప్రభుత్వం తీసుకొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీని నియామకంచేసే అధికారం కౌన్సిల్‌కు వున్నప్పుడు దానిని రద్దుచేసే అధికారంకూడ కౌన్సిల్‌కు వుండాలి, కాని అది ప్రభుత్వం తనచేతిలో పెట్టుకొన్నది. ఏవో కొన్ని కారణాలవల్ల ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దుచెసిరపుడు అందులోవున్న మెంబర్స్ అందరూకూడ రద్దు కావింపబడతారు,

Has been dismissed from the service of the Government, Municipality or local authority from misconduct and has been declared by a competent authority unfit for further employment in public service.

అన్నప్పుడు అందులో చైర్‌మన్‌కూడ ఒక మెంబరే, చైర్‌మన్ కూడ పోతాడా? చైర్‌మన్‌కూడ డిస్‌క్వాలిఫై అవుతాడా? ఎక్స్‌అఫిషియో వైస్ చైర్‌మన్ ఉంటాడు. అతడుకూడ డిస్‌క్వాలిఫై అవుతాడా? వారిద్దరు డిస్‌క్వాలిఫై అయినపుడు, ఎగ్జిక్యూటివుకమిటీ మొత్తం డిస్‌క్వాలిఫై అయినపుడు ఆ మునిసిపల్ కౌన్సిల్ ఏమవుతుంది? ఆ చైర్మన్ ఏమవుతాడు, ఆ వైస్‌చైర్మన్ ఏమవుతాడు అన్నది ఇందులో పొందుపరచలేదు, ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉండకూడదు. ఈ అధికారం కేవలం ఆ మునిసిపాలిటీకే ఉండాలి. మునిసిపాలిటీని రద్దుచేసే అధికారం ప్రభుత్వం తనచేతిలో పెట్టుకున్నది. అంతేగాక మునిసిపల్ చైర్‌మన్‌ను, మునిసిపల్ వైస్‌చైర్‌మన్‌ను, ఆ మునిసిపల్ మెంబర్స్‌లో ఎవరినైనాకూడ ఏవైనా కారణాలమీద ప్రభుత్వం తీసివేయడానికి అధికారం కలిగి వున్నది. గ్రామ పంచాయితీ యాక్టులోఉన్న ప్రొవిజన్స్ తీసుకువచ్చి ఇందులో పెట్టటం జరిగింది తెలంగాణా మునిసిపల్ యాక్టులో చైర్‌మన్‌ను తీసివేసే అధికారం లేకుండెను, వైస్‌చైర్‌మన్‌ను తీసివేసే అధికారం ఆ చట్టంలో లేదు. మునిసిపాలిటీ సక్రమంగా నిర్వహింపబడనపుడు — ఆటువంటి బలమైన కారణం ఉంటేతప్ప మునిసిపాలిటీని సూపర్‌సీడ్ చేసే అధికారం ప్రభుత్వానికి లేకుండెను. కాని ఇందులో

ఏమి చేశారు? మునిసిపాలిటీని సూపర్‌సీడ్ చేసే అధికారం, డిజాల్వ్ చేసే అధికారం, మునిసిపల్ చైర్మన్‌ను తీసివేసే అధికారం ప్రభుత్వంచేతిలో పెట్టుకొన్నారు. నో కాన్‌ఫిడెన్స్ మోషన్‌కు అవకాశం ఇందులో కల్పించారు. నో-కాన్‌ఫిడెన్స్ మోషన్ పాస్ కావాటానికి 2/5 మెజారిటీ కావాలని యీ బిల్లులో పొందు పర్చారు. మొత్తం మెంబర్స్‌లో సగంమంది సైన్ చేయాలి అన్నారు, నో-కాన్‌ఫిడెన్స్‌మోషన్‌కు మెంబర్స్‌కు అధికారం లేనటువంటి పద్ధతిలో దానిని రూపొందించారు. మునిసిపాలిటీని, ఎగ్జిక్యూటివ్ కమిటీని, రద్దుచేయటానికి, మునిసిపల్ చైర్మన్‌ను తీసివేయటానికి గవర్నమెంట్ సర్వాధికారాలు తనచేతిలో పెట్టుకోవటం బాగుండలేదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో నిత్యం ఇంటర్‌ఫియర్ అయ్యేదానికి అవకాశం కల్పించుకొన్నది. మునిసిపాలిటీ పాస్ చేసిన ఏ రిజల్యూషన్ అయినా, ఏపర్మిషన్ అయినా, ఏ ఆర్డర్ అయినా కలెక్టర్ కేన్సిల్ చేయవచ్చునన్నారు. మునిసిపాలిటీస్ డెమాక్రటిక్ బాడీస్ అని చెబుతారు మునిసిపాలిటీకి అన్ని అధికారాలు ఇస్తున్నామంటున్నారు. కాని ప్రభుత్వం ఒకవైపు కలెక్టర్ ఒకవైపు మునిసిపల్ వ్యవహారాలలో ఇంటర్‌ఫియరై, వాటిపై సర్వాధికారాలు కలిగిఉండటం అంటే — అది మునిసిపాలిటీలు ప్రజా స్వామికంగా బ్రతకటానికి తోడ్పడదని మరని చేస్తున్నాను. కలెక్టర్ మునిసిపాలిటీకి ఫలానాఫలానా పనులు చేయవలసిందని ఆర్డర్ పంపించి, ఇన్ని రోజులలోపల ఆపనులు చేయవలెనని సైరక్షన్స్ యిచ్చే అధికారం ఉంది. క్లాజులు 61, 62 లలో యీ అధికారం ఇచ్చారు. ఒకవేళ ఆపని వారు నిర్వహించకపోతే స్పెషల్ ఆఫీసర్ ద్వారా ఆ పని చేయించటానికి కలెక్టరుకు అధికారాలు ఉన్నవి. మునిసిపాలిటీని సూపర్‌సీడ్ చేసే ముందు, 61, 62 క్లాజుల ప్రకారం ప్రభుత్వం ముందు మునిసిపాలిటీస్‌కు నోటీసు యిచ్చి, ఆ నోటీసులు వారు కంప్లయి చేయకపోతే 57, 58, 59 క్లాజులప్రకారం చర్య తీసుకుంటే బాగుంటుందిగాని, 57, 58, 59 క్లాజులద్వారా తీసుకొనే చర్య క్లాజులు 61, 62 కు లోబడి ఉండకుండా ఉంటే అది డెమాక్రటిక్ కంట్రోలుకు విరుద్ధమని మరని చేస్తున్నాను. క్లాజు 61 లో ఉన్నదిసికు చదివి వినిపిస్తాను—

If at any time it appears to the Government that a council, Chairman or executive committee has made any default in performing any duty imposed by or under this Act or any other enactment for the time being in force, they may, by order in writing fix a period for the performance of such duty.

క్లాజు 62లో కూడ అవే పవర్స్ జిల్లా కలెక్టరుకు డెలిగేట్ చేయబడినవి, 57, 58, 59 క్లాజులలో కమిటీని డిసాల్వ్ చేసే అధికారం ప్రభుత్వం పెట్టు

కున్నారు. 61, 62 ప్రకారంగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్స్ పాటించకుండా ఉన్నట్లయితే లేక గవర్నమెంట్ యిచ్చిన ఆర్డరు పాటించకుండ ఉన్నట్లయితే క్లాజు 57, 58, 59 అమలులోకి వస్తుంది అన్నట్లుగా యీ బిల్లులో పెట్టండి. అందులో కొంతవరకు న్యాయముంటుందని మనవి చేస్తున్నాను. అప్పీల్స్‌లో ఏమి అన్నారంటే — సెక్రటరీ ఇచ్చిన ఆర్డరుకు అపీల్ చేసుకోవాలంటే ఎగ్జిక్యూటివ్ కమిటీకి, ఎగ్జిక్యూటివ్ కమిటీయిచ్చిన ఆర్డరుకు అపీలు చేసుకోవాలంటే కౌన్సిల్‌కు — ఇచ్చారు. జ్యుడిషియల్ అథారిటీకి సెకండ్ అపీల్‌కుగాని, రివిజన్‌కుగాని — యిందులో పొందుపర్చలేదు, ఇప్పుకున్న పద్ధతిలో జ్యుడిషియల్‌కు పోయి చెప్పు కొనే అవకాశం ఉంటున్నది. ఇప్పుడది లేకుండా చేశారు ఇప్పుడొక చిన్న పర్మిషన్ కావాలంటే ఎగ్జిక్యూటివ్ కమిటీకి పోవాలి. ఎగ్జిక్యూటివ్ కమిటి ఐదుగురు మెంబర్స్‌కు తక్కువ కాకుండా ఉన్నటువంటి బాడీ. ఆ ఐదుగురు మెంబర్స్‌వెంబడి తిరుగుతూ వుండాలి. వారిని అన్నివిధాల సంతృప్తి పరచటానికి ప్రయత్నం చేయాలి. ఈ పర్మిషన్ లాంటి చిన్న చిన్న వ్యవహారాలుచేసే అధికారం వైస్ చైర్మన్‌కో. సెక్రటరీకో ఉంటే బాగుంటుందికాని, యీ చిన్నచిన్న వ్యవహారాలుకూడ ఒకబాడీకి ఇవ్వటం—అది ప్రాక్టికల్‌గా చాలాకష్టానికి దారితీస్తుంది. ప్రతి చిన్న విషయానికి మునిసిపల్ ఆఫీసుచుట్టు ఏళ్ళ తరబడి తిరగవలసి వస్తుంది. ఈ బిల్లులో ఇంకోటి చెప్పారు. 14 రోజుల్లో పర్మిషన్ యివ్వకపోతే— పర్మిషన్ ఇవ్వబడినట్లు భావించ బడుతుందని అన్నారు.

As against the Act ఎప్పుడు వస్తుందో, అసలు permission ఇవ్వడమా, permission యిచ్చినట్లుగా భావించడానికి వీలుంటుందా లేదా అనే అనుమానానికి దారితీస్తుంది. గ్రామ పంచాయితీ కమిటిలో second appeal District Munisiff కు యివ్వడం జరిగింది అదే ప్రకారంగా యిందులోకూడా Judicial authority కి ఉంచే న్యాయంగా ఉంటుంది. Select Committee సందర్భంలో ఈ సూచనలన్నిటిని పొందుపరచడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. Democratic గా ఉండేవే మేముకూడ కోరుతున్నాము. కాంగ్రెసువైపు వాయకూడ కోరుతున్నారు కాబట్టి వీటన్నిటిని ఒప్పుకుంటే బాగాఉంటుంది. యిన్నాళ మునిసిపాలిటిలలో wards యొక్క పరిస్థితి ఏమిటి ? Slum clearance యొక్క పరిస్థితి ఏమిటి ? అక్కడ ఉన్నటువంటి చెత్తచెదారం అంతా ఎలావున్నది. అవి నిజంగా beautiful municipalities గా ఉన్నాయా ? ఒక్కొక్క ward లో బ్రహ్మాండంగా సిమెంటురోడ్లు వేసిఉంటే, ఒక్కొక్క ward లో కనీసం మట్టిరోడ్డు ఉండదు, అటువంటి పరిస్థితులు ఉన్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు మునిసిపాలిటినంతా ఒకటే constituencyగా చేసి మునిసిపల్ మెంబర్స్ అందరు proportional representation లో ఎన్నుకోబడి, executive committee ని proportional representation లా ఎన్నుకోబడి ఈ పదవులన్నీ

democratic గా ప్రభుత్వం నడిపినవాడు నిజంగా మునిసిపాలిటి చాల బాగుంటుంది. వీటన్నిటిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకుంటారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. సీతయ్యగుప్త (బీగంబజారు) : అధ్యక్షా, పురపాలక శాఖామాత్యులు ఆలపాటి వెంకట్రామయ్యగారు తెలంగాణా ఆంధ్ర ఏకీకరణచేసే ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను, ఇందులో ముఖ్యంగా ఆక్ట్రాయ్ పన్ను విషయం ముందు మాట్లాడదలచుకున్నాను. ప్రజాయుత రాజ్యంలో ఒక ప్రదేశంనుంచి యింకో ప్రదేశానికివస్తే, ఒక ఊరునుంచి యింకోవూరుపోతే ఈ సుంకం ఏ మాత్రం పనికిరాదు. సమంజసమైనదికూడ కాదు. బ్రిటిష్ కాలంలో, నైజాం ప్రభుత్వ కాలంలో ఏ ప్రదేశంనుంచి యిక్కడికి దిగుమతి అయినప్పటికి సుంకం అనేది ఏర్పాటు చేసినాడు. మనం యిప్పుడు national integration కావాలని అంటున్నాము అటు వంటప్పుడుదీనివల్లఎటువంటిపరిణామంవస్తుంది? మీ ప్రదేశం, మాప్రదేశం మీ ఊరు, మా ఊరుమేము వేరు మీరువేరు అనే feeling కూడ దీనిలో create అవుతుంది.ఇందులో corruption కూడ ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయి. Sales tax check posts ను యిదివరకు వ్యతిరేకించాము. దానిని గవర్నమెంటు కొంత ఆలకించినట్లు ఉన్నది. అక్కడ మేము collection చెప్పము Way Bill కడతాము అని చెప్పారు. ఇప్పుడు Municipality check posts పెట్టి; అక్కడ వచ్చేవాళ్ళు పోయేవాళ్ళు ఈ schedule చూసినట్లయితే సహించలేరు కష్టాలు, వంటచెరకు మొదలుకొని యావత్తు వస్తువులపై ఈ tax విధించేందుకు మునిసిపాలిటీలకు అధికారం యిస్తున్నాము. మనం ప్రజా ప్రతినిధులం, ఎటువంటి పన్నులు వేయాలి అనేది ప్రభుత్వం ముందు గమనించాలి. మొన్నమొన్ననే paper లో చూశాము. మన ఫైనాన్సు మినిష్టరుగారు తెలిచ్చారు 60% income tax వసూలు అవుతున్నది. 40% sales tax వసూలవుతున్నది. ఇదంతా corruption ఎందుకంటె— ఎక్కడ tax వేయాలి ఏమిచేయాలి అనేది మనంముందు ఆలోచించము check posts దగ్గర రు. 100, 150, 200 లు తెచ్చుకునేవాళ్ళు ఉంటారు. వాళ్ళనుకూడ మనం corruption కు దోహదం యిచ్చినట్లు అవుతుంది అనుకుంటాను. దీని విషయంలో ప్రాజాతి ప్రాయం తీసుకున్నట్లయితే మంత్రిగారికి తేటతెల్లం అవుతుంది. ఇదివరకు Hyderabad Corporation model schedule తెచ్చేందుకు ప్రయత్నంచేసి agenda తీసుకువచ్చారు. అప్పుడు ప్రజాప్రతినిధులు; ప్రజాసంస్థలు, కాంగ్రెసు పార్టీ అందరు దానిని వ్యతిరేకించారు. ఇది చాల nuisance ఇది ఏమాత్రం పెట్టకూడదు. ఇది అవినీతికరమైన పన్ను. ఏ మాత్రం విధించకూడదని కాంగ్రెసు నాయకులుకూడ తెలిచ్చారు. అప్పుడు దానిని ఆపివేయమని చెప్పారు Andhra Pradesh Municipal Chairmen's Conference లో మన Finance Minister బ్రహ్మానందరెడ్డిగారుకూడ ఈ పన్ను ఏ మాత్రంకూడ విధించకూడదని తెలిచ్చారు. జ్యూడిషీ

హాల్‌లో చీఫ్ మినిష్టర్ inagurate చేసిన Andhra Pradesh Agricultural Marketing Committee Chairman's confrence లో కూడ తీర్మానం చేశారు. ఆక్ట్రాయ్ పన్ను పెట్టవద్దని. ఎన్నివిధాలచూసినా దీనికి ప్రజాభిప్రాయం లభించదు. మంత్రిగారు యింతవరకు చాల పట్టుదలగా ఉన్నారు. కాని ఉద్ధయం మాట్లాడినప్పుడు అందరి అభిప్రాయం తీసుకొని నేను చేద్దామని అనుకొంటున్నాను. అని చెప్పారు. ఇది select commitee కి refer అవుతుంది కాబట్టి సెలెక్టు కమిటీలో సమగ్రంగా దీనిపైన ఆలోచించి యింతనిరంకుశమైన పన్నును విధించకూడదు. నైజాం ప్రభుత్వం వంటివాళ్ళు చేసేది. దీనిద్వారా corruption ను మనం చేతులారా ఎక్కువ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. ఎన్ని check posts ఉంటాయో అన్ని posts లలో కూడ ఏదో కొంతడబ్బు యిచ్చివెళ్ళిపోతాడు. ఇంకా nuisance ఏమిటంటే ఒక కట్టెలమోపు తీసుకుపోతూవుంటే దానిమీద tax పడుతుంది. ఒక బస్తా తీసుకుపోతూవుంటే దానిమీద tax పడుతుంది, ఇందులో ఎన్నివస్తువులు ఉన్నవో చూసినట్లయితే చాల విచిత్రంగా ఉంటుంది ఒక్కవస్తువునుకూడ విడువలేదు. మానవ జీవితానికి అవసరమైన essential food grains ఏవైతే ఉన్నాయో వాటన్నిటిపైనా పన్ను విధించారు. ఈ పన్ను ఏ మాత్రంకూడ ఉంచకూడదని మనవిచేస్తున్నాను. దీనిపైన బాగా ఆలోచించాలని select committee సభ్యులందరితో మనవి చేస్తున్నాను. ఇప్పుడు రకరకాల taxes ఉన్నాయి. దానికి ఒక minimise కావాలి. tax ప్రజలు యివ్వమని చెప్పరు యిస్తారు. కాని corruption కు దారితీయకూడదు. ఎవో కొన్ని taxes ఉండాలి, ఎవరి దగ్గర tax వసూలు చేయాలనేదానికి ఒక ప్రతిపాదిక ప్రభుత్వం ఆలోచించినట్లయితే బాగా ఉంటుంది. ఇదివరకే 9, 10 taxes ఉన్నాయి ఇవికాక పంచాయితీ కమిటీ, మునిసిపాలిటి విధించే పన్నులు వేరే ఉన్నాయి. కాబట్టి అవన్నీ బాగా ఆలోచించాలి. ఇదివరకు హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో Jaggery and pulses business జరుగుతూ ఉండేది. ఇప్పుడు ఆ business అంతా ఎక్కడైతే ఆక్ట్రాయ్ పన్ను లేదోఅక్కడకు shift అయిపోయింది. ఒకవేళ అన్ని మునిసిపాలిటీలకు ఆ పన్ను విధించినట్లయితే, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో business స్థంభించిపోతుంది. ఆ business వేరే రాష్ట్రాలకు shift అయ్యే అవకాశంకూడ ఉన్నది. ఉదాహరణకు, ఇప్పుడు నిజామాబాద్ ప్రాంతంలో Jaggery business ఎక్కువ అయ్యేందుకు అవకాశాలు చిక్కినాయి. కాబట్టి యివన్నీ బాగా ఆలోచించాలి. M.L.A జిల్లా పరిషత్‌లో మ్యునిసిపాలిటీలో ఉండకూడదనే clause ను సవరించాలని మనవి చేస్తున్నాను. ఒక constituency లో ఉండబడే జిల్లా పరిషత్‌గాని బ్లాక్ సమితిగాని మునిసిపాలిటీగాని ఒకదాని కొకటి చాల అన్యోన్యమైన సంబంధం ఉంటుంది. ప్రజలకు సంబంధించిన కమిటీలు కాబట్టి ఆ constituency M. L. A. అందులో ఉండాలని నా మనవి. Executive committee 10 వేల రూపాయలు ఇచ్చా

లని యిందులో ఉన్నది. కొంతమంది తక్కువ చేయాలి అని చెప్పారు. Executive Committee లో ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు వాళ్ళకుకూడ కొన్ని అధికారాలు ఉండాలి. మనం decentralization అని చెపుతున్నాము. అటువంటప్పుడు ఈ Executive Committee కి యిచ్చిన అర్హత బాగా ఉన్నది. అది అట్లాగే ఉండాలని నా మనవి చేస్తున్నాను. ఆక్ట్రాయ్ పన్నును ఆపివేయాలి వాళ్ళకు విధించే అధికారం యివ్వపద్దు: ఒకవేళ అట్లా చేసినట్లయితే ప్రజలు, వ్యవసాయదారులు వ్యాపారస్తులు అంతా దీనిని వ్యతిరేకించగలరు. ఇది ఒక గొప్ప agitation గా మారిపోగలదని మనవిచేస్తూ, దీనిని విధించకుండా చేయవలెనని మీద్వారా మునిసిపల్ ఆడ్మిని స్ట్రేషన్ మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు, (జగ్గయ్యపేట) : అధ్యక్షా. పురపాలక శాఖామాత్యులు పరిషత్ పెట్టిన మునిసిపాలిటీస్ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇందులో షెడ్యూల్డు కులాల వారికి, షెడ్యూల్డు తెగలవారికి స్థానాలను ప్రత్యేకించేపుడు అవలంబించే పద్ధతిముఖ్యమైనదిగా గమనించాలని మనవిచేస్తున్నాను. మన ప్రణాళికా శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన గ్రామపంచాయితీల బిల్లులో షెడ్యూల్డు జాతుల వారికి. ఆ యా పంచాయితీలలో 50 మంది జనాభా వుండేచోట ఒక సీటు రిజర్వు చేయాలని చెప్పారు. అదే విధంగా మునిసిపాలిటీలకు సంబంధించి కూడా 25 వేల జనాభా వున్నచోట 250 మంది షెడ్యూల్డు జాతులవారు వుంటే అక్కడ షెడ్యూల్డు జాతుల వారికి ప్రత్యేక రిజర్వు చేయాలి. 30 వేల జనాభా వున్నచోట 300 మంది జాతులవారు వుంటే అక్కడ కూడా రిజర్వేషన్ ఇవ్వాలి. 40 వేల జనాభా వుండే షెడ్యూల్డు జాతులవారు 400 మంది అక్కడ రిజర్వేషన్ యివ్వాలి. లక్ష జనాభా వున్నచోట వెయ్యి మంది షెడ్యూల్డు జాతులవారు వుంటే అక్కడ కూడ రిజర్వేషన్ యివ్వాలి. ఆ విధంగా యిస్తేనే తప్ప మా జాతులవారు పైకి రాలేరు. పురపాలక శాఖా మంత్రిగారు నేను సూచించిన విధంగా సంఖ్యను బట్టి మా జాతులవారికి రిజర్వేషన్ కేటాయించే పద్ధతి అమలు జరపవలసిందిగా కోరుతున్నాము. లేకపోతే సెన్సస్ సరిగా లేవని యితర సాకులతో మాకు జీరో మిగులుతుందని మనవి జేస్తున్నాను. ఆ రకమైన అన్యాయము మా జాతులవారికి కలుగకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే మా జాతులవారు యింకా అనాగరికతగానే వుండిపోతుందని, ఆ దృష్ట్యా సూచనలను అమలు జరపవలసిందిగా మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను,

విజయవాడ ప్రాంతంలో వున్న పాముల. బుడబుక్కల, దొమ్మర, ఎరుకల వగైరా జాతులవారికి పరిధాన వృత్తి పందుల పెంపకం. అజిత్‌సింగ్‌గారు అక్కడ స్పెషల్ ఆఫీసరుగా వున్నప్పుడు పందులు ఆ మునిసిపాలిటీ పరియాలో తిరగకూడదనుకొన్నారు. లారీలమీద ఈ పెలలో తిరుగుతూ అమాంతంగా వాటిపై బడిచంపేసి లారీలో తీసికెళ్ళడం జరిగినది. ఇది చాలా అన్యాయమైన విషయం. పందులు తిరగకుండా తగు బందోబస్తుచేయు

విధంగా, అన్యాయంగా, అక్రమంగా తీసివేయడానికి ప్రయత్నించడం ఏ విధంగా సమంజసమో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. నేను కళ్ళారా యీ అన్యాయాన్ని అక్కడ చూశాను. వారికి పందుల పెంపకం ప్రధాన వృత్తి. వారికి నష్ట పరిహారం చెల్లించి, వారికి వృత్తి చూపించి పందులు తిరగడం నిషేధిస్తే అందులో కొంత న్యాయం వుంటుంది. వారి నాడు జీవనోపాధిని కోల్పోయినారు ప్రభుత్వంవారు సానుభూతితో యీ విషయాన్ని ఆలోచించి కుటుంబానికి యింత అని వారి జీవనమునకు యివ్వడం అవసరం. వారు ఎంతో బాధపడుతున్నారు, రాత్రి పూట కూడా కవళానికి బయలు దేరుతున్నారు. పందులు తిరగ కూడదనే ప్రభుత్వ నిషేధాన్ని నేను వ్యతిరేకించడం కాదు, వినాయక విషి. భీమరాపురం. కృష్ణలంక మొదలైన చోట్ల మునిసిపాలిటీవారు సక్రమంగా వెళ్ళి క్లీన్ చేయలేని స్థితిలో వున్నారు. అటుంటి చోట్ల పందులు ఎంతో క్లీన్ చేస్తున్నవి. ఇప్పుడు పందులు తిరగడం నిషేధింపబడడం వలన ఎంతో మలినం వుండిపోయి ఆ ప్రాంతాలన్నీ అనారోగ్యంతో నిండిపోతున్నాయి. అక్కడ వుండే రైతులు ఎంతో బాధపడుతున్నారు. నేను కళ్ళారా యీ పరిస్థితిని చూశాను. ములుకులు మొదలైన ప్రాంతాల్లో ఈ పరిస్థితి చాలా ఎక్కువగా వున్నది. మెయిన్ రోడ్లపై తిరగడము నిషేధించినా, యీ ప్రాంతాలలో వాటిని తిరిగే అవకాశం కల్గకపోయినట్లయితే మలినం క్లీన్ చేయబడక అనారోగ్యం వ్యాపించి ప్రజలు ఎంతో బాధపడడం జరుగుతుంది. ఆ పరియాలో పాకీవారువచ్చి క్లీన్ చేయడం కష్టమైనపని పందులైతే తేవాటిజీవనంపాగినట్లు వుంటూంది, ఆ పల్లేశాలు క్లినుగాను వుంటాయి. కనుక ప్రభుత్వం వారు వారికి నష్టపరిహారం చెల్లించి వారిజీవనోపాధిని నిలపవలసిందిగా కోరుతున్నాను.నాకీ అవకాశం కలగజేసినందుకు తమకు నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాలిరెడ్డి : (పులివెందల) అధ్యక్షా, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలు జరిపే నిమిత్తం సమన్వయ చట్టాన్ని తీసుకురావడం హర్షదాయకమైన విషయం. ఈనాడు మనం అన్ని బిల్లులను సమన్వయం చేసుకుంటున్నాం అందులో మునిసిపాలిటీ బిల్లు కూడా ఒకటి.ఇది పంచాయితీల బిల్లు కంటే కొంచెం ఉత్తమమైనది.పంచాయితీలలో తగాదాలు ఎక్కువగా వస్తూవుంటాయి, దగ్గర దగ్గరగా వుండడం వలన ననుకుంటాను. మునిసిపాలిటీ విశాలంగా వుంటుంది. చేసుకొనవలసిన పదుపాయాలు కూడా చాలా వుంటాయి. పల్లె ప్రాంతాలను అభివృద్ధి చేయమని గాంధీగారు చెప్పారు. కాంగ్రెసు ప్రభుత్వాలు మాత్రం ఆ విషయం మర్చిపోయి. మిల్లుకట్టో, కాలేజి ఏర్పాటుచేసో వొన్ను అభివృద్ధి చేస్తున్నారు తప్ప పల్లెల అభివృద్ధి ఏమీ చేయడం లేదు. మేము పల్లెలనుండి వస్తాం, ప్రభుత్వం వీటిని మరచిపోవడం ఒక్కొక్కసారి విచారం కలుగుతూ ఉంటుంది. అయినప్పటికి ఏమీ చేసేది లేదు. ఇప్పటినుంచైనా పల్లెలకు ఎక్కువ పదుపాయాలు చేసి కొన్ని చోట్ల industries, colleges పెట్టితే అభివృద్ధి కావడానికి వీలుంటుంది. ఇందు గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ మున్సిపాలిటీ బిల్లులో నుండి

మార్పులున్నాయి. ఎన్నికలు 3-5 సంవత్సరాలకు పొడిగించడం జాగానే వుంది. మనం ఎం. ఎల్. ఏలుగా వచ్చి రెండేళ్ళయిపోయింది, ఎన్నికలు అనుకోకుండా మున్సిపాలిటీ ఎన్నికలు కూడ 5 ఏండ్ల కొకసారి జరగడం చాల జాగుంది. 25 వేల జనాభా వుండే మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలన్నారు. 27 వ క్లాజులో చైర్మను, కార్య నిర్వాహక వర్గమునకు సంబంధించి వున్నది. కార్య నిర్వహక వర్గమును ఎన్నుకొనుటలో single transferable vote పద్ధతి జాగుంది. ప్రతి పంచాయతి సమితిలోకూడ యిట్లా పెట్టాలని చెబుతున్నాము. single transferable vote ప్రకారం అయితే ఒక పక్షం వారే కాకుండా ఒకరిద్దరు యితర పక్షాలనుంచి కూడ రావడానికి వీలుంటుంది. నిరంకుశంగా ఎవరూ ఉండటానికి వీలుండదు, ఇదివరకు కమీషనరును తెలుగులో కార్య నిర్వహణకూడా అన్నారు. ఇప్పుడు కమీషనరు కార్యదర్శి అంటున్నారు. కేవలం కార్యదర్శిగా దర్శించడంకంటె నిర్వాహకుడు అంటూనే జాగుంటుంది. అందరినీ దెబ్బ తీస్తున్నదని అందరూ ఏకీభవించేది అక్ట్రాయి. ఎన్నెన్నో పన్నులు వేశాము. ఈ అక్ట్రాయి పన్ను ప్రజాసామాన్యం మీద పడుతుంది. ఇంత క్రితమే ఒక చైర్మను ఎవరుపగింజలు తిన్నా గింజలమీద పడుతుందా అంటె రైతుల మీద పడదు, వినియోగించుకొనేవారిమీద పడుతుంది అన్నారు, వినియోగించుకొనేవారు పన్ను వేస్తున్నారు కాబట్టి 5 రూ. లు కొనేది 4 రూ. లకే కొంటాము అంటారు. ఏ బాధ వచ్చినా రైతులకే వస్తోంది. ఇప్పుడు ఆక్ట్రాయి పన్ను పెట్టడం చాల విచిత్రంగా వుంది. నేను అందరితోపాటు ఏకీభవిస్తూ ఆక్ట్రాయ పన్ను లేకుండా చేస్తె సమంజసంగా వుంటుందని భావిస్తున్నాను. అక్ట్రాయ పన్ను కాఫీ పైన 1 kg కి 6 నయాపైసలు వేశారు. చక్కెర. బెల్లంపైన 50 kg. 75 నయాపైసలు వేశారు. ఉద్యోగస్తులు, మంత్రిగారు అంతా ఆలోచన చేసే వేశారనుకుంటాను. కాని యిందులో ఓవల్‌టీన్ చేర్చలేదు. మున్సిపాలిటీ ఉద్యోగస్తులు స్కెవెంజర్సుకు జీతం హెచ్చించామని చెప్పారట, ఎవరు ఎక్కించాలని ప్రభుత్వానికి క్లారిపికేషనుకు వ్రాస్తె, ఆ డిపార్టుమెంటుకు ఈ డిపార్టుమెంటుకూ మారి, ఇది మాదికాదని, Labour Departmentకు mark చేయడం, వారు కాదని Health Department కు పంపడంఇట్లా 4-5 సంవత్సరాలు జరిగిందని ఎవరో అనుకుంటుంటెవిన్నాను. ఇక్కడ మళ్ళీ ఓవల్‌టినుతేదనకుండా చేర్చవలసిన వన్నీ ఆలోచించి చేస్తే జాగుంటుందని మనవి చేస్తున్నాను.

పన్నులు అద్దె యింతకుముందు 6 మాసాలకు ఒకసారి వసూలు చేస్తుంటే యిప్పుడు సంవత్సరానికి ఒకసారి చెయాలన్నారు. సాధారణముగా బాకీల వసూళ్ళలో కూడ కోర్టులకు పోతే అడిగితే వంతుల ప్రకారం కట్టడానికి జడ్జీలు కూడ ఒప్పుకుంటారు, సంవత్సరాని కంతకూ ఒకేసారి కట్టాలంటే కట్టువారికీ, వసూలు చెసేవారికి కూడ కష్టం. కాబట్టి 6 మాసాలకు ఒకసారి వసూలు చెయాలని పెట్టితే జాగుంటుంది. ఇండ్లపైన పన్ను విషయం ఉన్నది. ఇంతకుముందు rentపైన

వేస్తుంటిరి. ఇప్పుడు ఇంటి valuation ను బట్టి దానిమీద వేస్తున్నారు. సంసారం చెసే యిల్లు50 రూ ల బాడుగకు యిస్తె యింత tax అని వేస్తుంటారు.ఇప్పుడు 400 కు బాడుగకు యిచ్చుకున్నప్పటికి 50 వేలు చేస్తుందని సంసారం ఉన్నవానికి లేనిదానికి ఒకే విధంగా వుంటుంది అట్లాకాకుండా rental value పైన పన్ను వేసే పాగుంటుందని విన్నవిస్తున్నాను. ప్రొద్దుటూరులో మున్సిపలు చైర్మను ఒక నిటింగు జరిపాడు. మిగతా సభ్యులంతా walk out చెస్తున్నామని వెళ్ళిపోవడం జరిగింది. chairman నేనుకూడ walk out అవుతున్నానని Minutes Bookలో వ్రాసి వెళ్ళిపోయాడు.అటువంటప్పుడు చట్టం ఏమిచెబుతుందని పైనుంచిక్రిందివరకూ చూశారు. ఈ బిల్లుపై సెలక్టు కమిటీలో ఆలోచిస్తారుకాబట్టి ఇటువంటిక్లిష్టసమస్యలకు తగుపర్యాట్లు చెస్తారని భావిస్తున్నాను. ఈ బిల్లును సమర్థవంతంగా చేస్తారని ఆశిస్తూ. అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) : అధ్యక్షా, మున్సిపాలిటీ మంత్రి గారు ప్రవేశపెట్టిన యీ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇది చాల మంచి బిల్లు అనే అనుకోవాలి, ప్రజలకున్న అనారోగ్యాలు యిబ్బందులు యీ శకంలో తీరుతాయనుకోడానికి వీలులేని స్థితిలో యీనాడు మునిసిపాలిటీలున్నాయి, మంత్రిగారు వెనుక ముందు లేకుండా ప్రజల ఆరోగ్యం గురించి, సౌకర్యాల గురించీ కట్టుదిట్టంగా, ఖచ్చితంగా చేయాలి. లేకపోతే — మునిసిపాలిటీల లోనివారు చాలా బాధలు పడుతున్నారు. ఇంతకుముందు మాట్లాడిన వెంకటేశ్వర్లు గారు పందులను పెంచాలన్నారు, తెల్లగుడ్డలు వేసుకొని, బజారులోకి వెడితే అవి తాసుకుపోతాయి. చెప్పుకోడానికి వీలుకాని దుస్థితి మునిసిపాలిటీలో వున్నది. అజిత్ సింగుగారు పందులను బైటకు పంపించారు, అప్పుడు కొంతమంది మహానుభావులు కోర్టులకు వెళ్ళి దావాలు వేశారు. ఇప్పుడు బెజవాడ వెడితే పందులు గబగబా పరుగు లెత్తుతున్నాయి, మునిసిపాలిటీ మంత్రిగారు వెనుకా ముందు లేకుండా కఠినంగా అమలు చేయకపోతే ప్రజలు యిది మునిసిపాలిటీ అనుకోడానికి గాని, ప్రజల సౌకర్యం కోసం మంత్రిగారు, చైర్మను; మునిసిపాలిటీ వుండాలిగాని అనుకోడానికి వీలులేని దుస్థితిలో వున్నది. పట్టణాల కంటె పల్లెటూళ్లు చాలా మెరుగు అని మనవి చేస్తున్నాను. గ్రామాలలో వర్షం కురిసిన వెంటనే బజారులో మంచం వేసుకొని కూర్చోగలడు; పడుకోగలడు, విజయవాడ మునిసిపాలిటీలో మంచము వేసుకోవడం విషయం అట్లా వుండగా వర్షం కురిస్తే లోపలనుంచి బైట అడుగువేయడానికి వీలులేని స్థితిలో బజారులున్నాయి. ఇటువంటి వాటిని బాగుచేయడానికి మంత్రిగారు సెలక్టు కమిటీలో ఆలోచించి కఠినమైన చర్యలు తీసుకుని అయినా మునిసిపాలిటీలు ఆరోగ్యవంతంగా ఉండే అవకాశాలు కల్పించాలని మనవి చేస్తున్నాను, ఆక్ట్రాయి పన్నుగురించి చాలా మంది చెప్పారు. బస్సులో వస్తూంటే సవాశేరు నెయ్యి తెచ్చుకున్నా నిద్రలో నుంచి లేచివచ్చి గొడవచేస్తాడు. ఇక్కడ ఎవరో బంధువులు, కుమార్తె అల్లుడో వుంటే ఏదో

కొంచెం తెస్తే అక్కాయి అని వసూలు చేస్తున్నారు. కావాలంటే యిండ్లే పన్నులు పెంచండి. ఈ ఆక్కాయి అనేది బాధలు పెట్టడానికి తప్ప యెందుకూ వుపయోగపడడం లేదు. దీనిని పూర్తిగా మినహాయింపు చేసే విషయం సెలక్టు కమిటీ ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అన్నింటికంటె ముఖ్యమైనది 25 వేల జనాభా ఉన్నచోట్ల మునిసిపాలిటీలు ఏర్పడతాయి; ఏ మునిసిపాలిటీలోను అంతకంటే జనాభా తగ్గదు అన్నారు. సంతోషం ఏగ్రామాన్ని అయినా 25 వేల జనాభా కలిగితేనే దానిని మునిసిపాలిటీగా చేయండని ఎవరో కోరారని, దగ్గర గ్రామాలను కలిపి మునిపాలిటీ చేస్తే పల్లెటూళ్లుగా వుండే గ్రామాలు పాడైపోయే పరిస్థితి కలుగుతుంది. అటువంటిది కలిగించవద్దు. 25 వేలు జనాభావుంటేనే దానిని మునిసిపాలిటీ చేయండి. ప్రక్క గ్రామాలను కలపాలంటే అదివేరే విషయం. ఈ విషయం clear గా వుండేటట్లు సెలక్టు కమిటీవారు చూడాలని కోరుతున్నాను. ఇవుడున్న చిక్కుబిల్లులో ఈ విషయం స్పష్టంగా లేదు. కలపడం అంటే గ్రామాలలో ఎవరో కావాలని అనవచ్చును. 18 వేల జనాభావుండే పంచాయితీ బోర్డువారు ప్రక్కన వుండే రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీ చేయాలన్నంత మాత్రంచేత చేయవద్దని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గ్రామాలు ఎదోరకంగా వున్నాయి. వాటిని తెచ్చి మునిసిపాలిటీలలో చేర్చితే విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, తెనాలి మునిసిపాలిటీలలో మాదిరే తయారు అవుతాయి. 25 వేల జనాభావున్న చోట్ల తప్ప కుండా చేయండి, బిల్లులో చెప్పారు కనుక దానిని clear గా ఉంచాలని మాత్రమే మనవి చేస్తున్నాను. కార్యనిర్వాహక వర్గానికి అధికారాలు ఇచ్చారు, సంతోషం. కాని కలెక్టరుగారికి యిచ్చిన అధికారాలు ఏమి అవుతాయి? Practical గా అమలు చేసేటప్పుడు ఇబ్బందులున్నాయేమో సెలక్టు కమిటీలో ఆలోచించాలి. కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకోవడానికి single transferable vote పెట్టారు చాలా మంచిది. అన్ని వర్గాలవారికి పార్టీలకు ప్రాతినిధ్యం వస్తుంది. కొన్ని క్లాజులు బాగా వున్నాయి. ఈ చట్టంవల్ల యే మునిసిపాలిటీ అయినా బాగుపడితే మంత్రిగారిని అభినందించవలసి ఉన్నది. ఈ బిల్లువల్ల ఏమైనా మెరుగుపడితే తప్ప ప్రస్తుత పరిస్థితి చాలా అధ్వాన్నంఅని చెప్పాలి. మునిసిపాలిటీల పేరు చెబితేనే వాసనవేసే స్థితిలో ఈ నాడున్నాయి. ఈ పరిస్థితులను మార్చేవిధంగా ఈ బిల్లులో కఠినమైన షరతులను పెట్టి, కట్టుదిట్టంగా అమలు చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) : ఆధ్యక్షా, మునిసిపల్ శాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మంత్రిగారికి ఎక్కువ అనుభవం ఉంది. వారు మంత్రికాకముందు మునిసిపల్ చైర్మెన్‌గావుండి మునిసిపల్ చట్టాలలోని ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నవారు. ఈ ఇబ్బందులను తీర్చడానికి మద్రాసు చట్టంలోని హైదరాబాదు చట్టంలోని విషయాలను దృష్టిలో పెట్టుకునే ఈ బిల్లును తెచ్చినట్లు కన్పిస్తోంది. క్లాజు 27లో ప్రతి మునిసి

పాలిటీకి ఎక్జిక్యూటివ్ కమిటిని ఏర్పాటు చేసారు. ఇదివరకు హైదరాబాదు చట్టం క్రింద మునిసిపల్ కవున్సిలుకు సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకునే అధికారం ఉండేది. డెవలప్ మెంటు, హౌల్తు అని ఈ విధంగా రెండుమూడు కమిటీలను పెట్టుకుని చేర్మెన్ లను వేసుకుని తీర్మానాలు చేస్తూండేవారు. ఆ తీర్మానాలు అమలు చేయడానికి ఎగ్జిక్యూటివ్ కమిటీపై వత్తిడి తేవడం, చేర్మెన్ల మధ్య తగాదాలు రావడంతో dual administration గా పుంచోంది. ఇపుడు 5గురు మెంబర్లతో కాని, పెద్దదైతే 7గురు మెంబర్లతో కాని ఎగ్జిక్యూటివ్ కమిటిని ఏర్పాటు చేసి చేర్మెన్ను వైస్ చేర్మెన్ను ex-officio మెంబర్లుగా వుంచినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు public administrationలో committee system of administration బాగుంటుందనే thinking ఉన్నది. జిల్లా పరిషత్తులలోను పంచాయితీ సమితులలోను కమిటీలను వేసుకున్నాము, జిల్లాపరిషత్తులో కలెక్టరుగారు స్టాన్డింగ్ కమిటీలను నడుపు తున్నారు. పంచాయతీ సమితులలో ప్రసిడెంటు నడుపుతున్నాడు. పనులు సక్రమంగా చేసుకుంటున్నారు. ఎక్జిక్యూటివ్ కమిటిని పెట్టి కవున్సిలు పాస్ చేసిన తీర్మానాలను చేర్మెన్ ద్వారా అమలు చేసి చేర్మెన్మీదనే భారం వేస్తే బాగుంటుంది. ఎక్జిక్యూటివ్ కమిటీ వుండడంవల్ల total viewతీసుకుని సమగ్రంగా సులభంగా అమలుచేయడానికి వీలుంటుంది. ఇదివరకు చట్టప్రకారం మునిసిపల్ చేర్మెన్లు నామమాత్ర ఉన్నారు. వారికి అధికారం పవర్సు ఇవ్వాలని ఒక అభిప్రాయం. చేర్మెన్లు బాగా చేస్తారో లేదో కనుక కమిషనర్ కు ఎక్కువ అధికారం ఇవ్వాలని ఒక అభిప్రాయం ఉంది. Decentralization, committee system of Government అన్నపుడు చేర్మెన్ కే అధికారాలు ఇవ్వడమా, ప్రజాస్వామికంలో కమిషనర్లకే అన్ని అధికారాలు ఇవ్వడమా అనే సమస్యను ఎక్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటువల్ల పరిష్కారం అవుతుందని భావిస్తున్నాను. ఈ క్లాజును జాయింటు సెలక్టు కమిటీలో చర్చించేటపుడుకూడా అట్లే ఉంచే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇది progressive legislation. ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ వల్ల ఎక్జిక్యూటివ్ కమిటీలో అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వస్తుంది. కవున్సిలుచేసిన తీర్మానాలపై వారందను అభిప్రాయాలు చెబుతారు. కవున్సిలు పాస్ చేసిన రెకొమ్మెండేషన్సు అమలు చేయడానికి వారికి powers ఉన్నాయి. దానిని progressive legislation కాదని ఎట్లా అంటున్నారో తెలియదు. మునిసిపాలిటి డిక్లరేషన్ గురించి కొందరు సభ్యులు క్లాజు 3లో or any other local area అనడంవల్ల ఏ విధంగా ఏర్పాటు చేస్తారో, ఈ powerను దుర్వినియోగం చేసి ఇష్టం వచ్చిన గ్రామాలకు మునిసిపాలిటీలలో చేరుస్తారేమో అని అభిప్రాయం చెప్పారు.

ఉదాహరణకు తెలంగాణాలో మెదక్ జిల్లా వుంది. సంగారెడ్డి హెడ్ క్వార్టర్సు 8 వేల జనాభా వుంది. కలెక్టరు ఆఫీసు వుంది. జిల్లా పరిషత్తు సమావేశాలు ఇరుగు

తూవుంటాయి. అటువంటి సంగారెడ్డి విషయములో 25 వేల జనాభా వుంటేనేగాని మునిసిపాలిటీ ఇవ్వము అని అంటే కోంచెము కష్టముగా వుంటుంది. అందుచేత clause (3)లో or any other area అని పెట్టడము బాగుండదని మనవి చేస్తున్నాను. కొన్ని మునిసిపాలిటీలలో చుట్టుప్రక్కలవున్న పంచాయతీలుకూడ కలసి వున్నాయి. అందువల్ల ముఖ్యమైన పట్టణాలను మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇక wardsను ఏర్పాటు చేయడములో ప్రభుత్యము తన అధికారాన్ని దుర్వినియోగము చేసినదని కొందరు కలవు ఇచ్చారు. ఈ ఏర్పాటువల్ల అధికారపార్టీవారి సభ్యులే ఎక్కువగా వచ్చారని విమర్శ చేస్తున్నారు. ఈ వార్డుల ఏర్పాటుకు, ఎన్నికలకు ఏమి సంబంధము వున్నది అని అడుగుతున్నాను. మా జిల్లాలో wards reconstitute అయిన తరువాత elections జరిగినవి. 16 మంది మెంబర్సులో 15 మంది కాంగ్రెసువారు, 1 మెంబరు కమ్యూనిస్టు వచ్చారు. వారు బ్లిక్ మీటింగు పెట్టి ఎలక్షన్ సక్రమముగా జరగలేదని ప్రకటించారు. వార్డు విభజన ఎట్లావున్నా. జనాభా ఎక్కడవున్నా వారి కార్య క్రమాలు, సేవ ప్రజలకు తెలియదా? Wards విభజనవల్ల ఏదో అన్యాయము జరుగుతున్నదికాబట్టి ఈ క్లాజులో మార్పు తీసుకొని రావాలని చెప్పడము సమంజసముగా లేదని మనవి చేస్తున్నాను. ఇక Collection of taxes Municipal Executive authorityకి ఇవ్వకుండా వేరే గవర్నమెంటు మెషినరీతో చేస్తామని చెప్పడము బాగుండదని మనవి చేస్తున్నాను. Executive Committee లో వున్న మెంబర్సు ప్రజా ప్రతినిధులు Taxesని collect చేయడము కష్టమౌతుందేమో అని అధికారులకు పవర్సు ఇస్తే బాగుంటుందని చేశారు. మునిసిపానిటీ, తన పరియాలోవున్న భూములను గవర్నమెంటు పెర్మిషన్ లేకుండా అమ్మకము చేయకూడదు. గవర్నమెంటునుంచి పెర్మిషన్ తీసుకోవాలని క్లాజు 35 (a)లో పెట్టినది చాల బాగావుంది. తెలంగాణాలోని మునిసిపాలిటీలు ఆ యా ప్రాంతములో వున్న plotsని auction పెట్టి అమ్మివేశారు. వారికి భూమి అవసరము అనే దృష్టి లేకుండా అమ్మకాలు జరుగుతాయి. మరల మునిసిపాలిటీకి కావలసినపుడు land acquisition proceedings ద్వారా భూమిని తీసుకొనే ప్రయత్నాలు చేస్తే అంత బాగుండదు. అందువల్ల ఈ క్లాజు బాగావుందని మనవి చేస్తున్నాను. ఆక్ట్రాయి టాక్సు తీసివేయాలని చాలామంది సభ్యులు కలవిచ్చారు. నేనుకూడ వారితో ఏకీభవిస్తున్నాను. దీనివల్ల తెలంగాణా మునిసిపాలిటీలకు ఏ మాత్రం ఆదాయము లేదు. Profession taxని ఎక్కువ మునిసిపాలిటీలు collect చేయడములేదు. House taxను వసూలు చేస్తున్నారు. Market taxవల్ల ఎక్కువ ఆదాయము లేదు. ఈ ఆక్ట్రాయి టాక్సువల్ల వ్యాపారులకే కాకుండా రైతులకు చాల ఇబ్బంది అవుతోంది. మునిసిపల్ పరియాకి బయటవున్న భూములనుంచి produceని తెచ్చుకొంటే ఆక్ట్రాయి టాక్సు కట్టవలసి వస్తున్నది. మునిసిపల్ పరియాలోవున్న

భూములనుంది produce తెచ్చుకొన్నప్పుడు ఆక్ట్రాయి వుండదు. ఈ భూములకు విలువకూడ ఎక్కువగా వుంటుంది. అందువల్ల ఈ ఆక్ట్రాయిటాక్సు రైతులకు చాల నష్టదాయకముగా వున్నది, కాకాని వెంకటరత్నంగారు చెప్పినట్లు పట్టణాలలో తమ పిల్లలు చదువు కొంటూవుంటే వెయ్యి, ఊరగాయలు తీసుకొనివస్తే వాటిపైన tax పడ్డమువల్ల చాల ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కనుక ఈ ఆక్ట్రాయిటాక్సును తీసివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Acting Governor గారు ఈ మధ్య రాజమండ్రిలో ఒక ఉపన్యాసములో ఇలా చెప్పారు. నేడు రేపు pass ఆయిన చట్టాలవల్ల కోర్టుల పవర్సు retrict చేయబడే ప్రయత్నాలు జరుగుతున్నవని చెప్పారు. A such result shall be final and shall not be questioned in any Court of Law. మునిసిపాలిటీ వ్యవహారాలు నడపడములో అడ్డుపడకారనే అనుమానము వున్న సందర్భాలలో ఇంజక్షన్ ఇచ్చే అవసరము లేదని చట్టము చేసుకొంటే బాగుంటుందేమో కాని 3/5th మెజారిటీ లేకుండా నోటీసు ఇవ్వబడినది. అది సక్రమముగా లేదని challenge చేసే అధికారం లేకుండా చేస్తే fundamental rights నే deny చేస్తున్నామేమో అని అనుకొంటున్నాను. అందువల్ల కోర్టుయొక్క పవర్స్ restrict చేసే క్లాజులను సెలక్టుకమిటి స్టేజిలో అయినా delete చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ. యం. రాంగోపాలరెడ్డి : (మైదారం) అధ్యక్షా, చక్కటితెలుగుభాషలో ఈ బిల్లును సభ్యులకు అందచేశారు. ఈ కమిటీలో దిద్దడానికి వీలుగా కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఏ మంత్రిగాని బాధ్యతగల పదవులలో వున్నపుడు కొద్దో గొప్పో కష్టముచేయవలసి వుంటుంది. యే మంత్రికికూడ కాలికి బూడిద తగిలిన సందర్భమున కన్పించలేదు కాని ఆలపాటి వెంకట్రామయ్యగారు బోధన్‌వచ్చినపుడు 10 అంగుళాల వర్షము కురిసినా లెక్కచేయక 2, 3 రోజులు వాడ వాడలా తిరిగి తగు నిర్ణయాలు తీసుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. మన దేశము గ్రామీణ దేశమని ప్రతీతి ఇక్కడ 25 వేల జనాభా గల పట్టణాలేమునిసిపాలిటీలుగా పరిగణింపబడుచున్నవి.

ఇతర దేశాలలోని ప్రదేశాలతో పోలిస్తే ఇవన్నీ వాడలుగా కన్పిస్తాయి కాని మునిసిపాలిటీలుగా కన్పించవు. మనం 20 వ శతాబ్దంలోవున్నా మన మునిసిపాలిటీలు19 వ శతాబ్దంలో వున్నాయి. ఏ గ్రామానికి వెళ్ళినా రాత్రి పడుకోలేము. దోమల బాధ, చెడువాసన, ముక్కి కుంటలు కన్పిస్తాయి. ఇవన్నీ సరిచేయటానికి 20 సంవత్సరాలు కావాలో ముప్పయి సంవత్సరాలు కావాలోనని భయంగావుంది. ఇప్పటికే మన రాష్ట్రప్రభుత్వం సంవత్సరానికి కోటి, రెండు కోట్ల రూపాయిలు మునిసిపాలిటీలకు provide చేస్తున్నమాట నిజమే. కాని ఇది చాలా తక్కువ, ఈ కొద్ది

మొత్తంలో ఆ మునిసిపాలిటికి యింత,ఈ మునిసిపాలిటికి ఇంత మనిమికి ఇంత అని పంచు తున్నారు దానివల్ల లాభంలేదు. ఏదైనా ఒక స్కీము వేసుకొన్నప్పుడు దానిని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తేనే ఫలితాలు దక్కుతాయి. విజయవాడకు ఇంత వైజాగ్‌కు ఇంత సికింద్రాబాద్‌కు యింత కరీంనగర్‌కు యింత అని ఈవిధంగా ఏ కొద్ది మొత్తాన్ని ఎన్నో పథకాలకు కేటాయించటంవల్ల ఏదీ సాధించలేకుండా వున్నాం. జనాభా పెరుగుదల గ్రామాలలో కంటె పట్టణాలలో ఎక్కువగావుంది. 1951-61 మధ్య హైదరాబాదులో 15% జనాభా పెరిగింది. విజయవాడలో 43%, 44% పెరిగింది. వైజాగ్‌లో 68% పెరిగింది. మొత్తానికి పట్టణాలలో జనాభా పెరుగు దల 6% per year అని అంచనా వేసుకొన్నా తప్పుగాదు. 6% అని అంచనా వేసుకొన్నప్పుడు ప్రతి మునిసిపాలిటీలోనూ ప్రతిసంవత్సరం 6% extra facilities కలుగజేస్తున్నామా లేదా అన్నవిషయం ఆలోచించాలి. అలా 6% facilities కలుగజేయకపోతే 19 వ శతాబ్దంనుండి క్రమేణా 18 వ శతాబ్దానికి వెళ్ళే ప్రమాదం వుంది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొంటే మంచిది. ప్రతి మునిసిపాలిటీలోనూ మంచినీటి సదుపాయాలకు, డ్రైనేజికి, పరిశుభ్రతకు ఎక్కువ డబ్బు ఖర్చుపెడితే వేరే వద్దులకు డబ్బు తక్కువ అవుతుంది. మలేరియా జబ్బు రాకపోతే మందు పుచ్చుకో వలసిన అవసరం వుండదు, టైఫాయిడ్ రాకపోతే హాస్పిటల్‌కు వెళ్ళవలసిన అవసరం లేదు. మునిసిపాలిటీల క్రింద పరిశుభ్రత లేకపోతే ఆరోగ్యాలు పాడై జబ్బులువస్తాయి. అందువల్ల ప్రివెన్టివ్ సైడ్ ఎక్కువడబ్బు కేటాయించి మునిసిపాలిటీలు సరిగా పని చేసే ట్లు చూడాలి. పార్లమెంటుకు ఎసెంబ్లీకివచ్చే సభ్యులకు మునిసిపాలిటి training ground. అక్కడ వారికి మంచి ట్రైనింగ్ కావాలి. ఇతరచోట్ల ఆఫీసర్లకు యేలా రిఫ్రెషర్ కోర్సులు వున్నాయో అలాగే కౌన్సిలర్స్‌కు కూడ రిఫ్రెషర్ కోర్సు యిప్పిం చాలి. ఎన్నికయి వచ్చినంతమాత్రాన అన్ని సంగతులు తెలుసుననుకోవటం పొర బాటు. ఎన్నికయిన తరువాత ప్రతి నిత్యము గ్రూపు తగాదాలలో బాధపడుతూ వుంటారు గాని మునిసిపాలిటీలను అభివృద్ధి చెయాలనే భావమే వుండదు. కాంగ్రెస్ మధ్యనే సంఘర్షణలు వున్నాయి. మొన్న నిజామాబాద్ సంగతి మనవి చేశాను. అక్కడ కాంగ్రెసులోనే రెండు గ్రూపులున్నాయి. ఆసుసార్లు నోకాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేశారు. మరల పదోవిధంగా కిరీటం పెట్టటం జరిగింది. అలా కాంగ్రెసుపార్టీ లోనే తగాదాలు వచ్చినప్పుడు అటువంటిచోట 50, 100 మందిని సస్పెండ్ చేయండి. దానివల్ల దేశానికి నష్టంలేదు. నిజామాబాద్ ఆరోగ్య పరిస్థితి అధ్వాన్నంగావుంది. అక్కడ మంచి ఆహారం దొరుకుతుంది. పుష్టికరమైన ఆహార పదార్థాలు లభ్యం అవు తాయి. అయినా అక్కడ భువనగిరి, కరీంనగర్ ప్రాంతాలలో కంటే ఆరోగ్య పరి స్థితి అధ్వాన్నంగావుంది. దానికి కారణం మునిసిపల్ ఎస్టాబ్లిష్‌మెంట్ సరిగా పనిచేయక పోవటమే. మంచినీటి సరఫరాకు డ్రైనేజికి అన్నిప్రాంతాలకు మొత్తం 200 కోట్లు కావాలంటున్నారు. ఒక్క మునిసిపాలిటీలకు పరిమితం చేస్తే 100 కోట్లు కావా

అంటున్నారు. కాని సంవత్సరానికి 2 కోట్లు యిస్తే మునిసిపాలిటీలకు పూర్తిగా కొరత లేకుండా వుండటానికి 50 సంవత్సరాలు పడుతుంది. ఆవిధంగా చూస్తే 50 సంవత్సరాలలో జనాభా రెట్టింపుకి పెరుగుతుంది. ఇవన్నీ ఆలోచిస్తే 10.5 సంవత్సరాలు దృష్టిలో పెట్టుకొంటే ఏమీప్రయోజనం వుండదు. దేశంలో ప్రస్తుతం యుద్ధ వాతావరణం వుంది. దేశంలో ఆరోగ్యవంతులైన మనుష్యులులేరు. రాత్రంతా దోమలు, నల్లులు మురికి కూపాలతో గడిపే మనుష్యులు ఉదయమేలేచి కూలీలు ఏమి చేయగల్గుతారు? మునిసిపల్ వ్యవహారాలలో అతిముఖ్యమైనది ఆరోగ్యం. మునిసిపాలిటీలో రాజకీయ పార్టీల బేసిస్‌పై ఓటి చేయకూడదని కాంగ్రెస్ నిర్ణయించుకొన్నది. కాని దానివల్ల పార్టీలో చీలికలు ఏర్పడుతున్నాయి. అందువల్ల ఈవిధమైన రాజకీయ దృష్టిలో మునిసిపల్ పరిపాలనను చూడరాదు. మనదగ్గరవున్న తక్కువ నిధులతో ఎక్కువకార్యక్రమాలు జరిగేటట్లు చూడాలి పట్టణాలను శృంగారించి వుంచితే బైట నుండి ప్రజాస్వికం చూసినా బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీ పెద్ద సంస్థ. వారిపై పెద్ద బాధ్యత వుంది. వారు ఆదర్శవంతంగా పనిసేచే మునిసిపాలిటీలలో చక్కని వాతావరణం ఏర్పడి మన దేశం ఇతర దేశాలతోపోల్చి చూసుకొని నిలబడే పరిస్థితి ఏర్పడుతుందని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె. రాజమల్లు : అధ్యక్షా, ఈ రోజు శ్రీ వి. వెంకట్రామయ్యగారు ప్రవేశ పెట్టిన బిల్లుమీద చర్చ జరుగుతున్నది. శ్రీ వెంకట్రామయ్యగారు మున్సిపల్ చైర్మెన్‌గా వుండి చక్కని అనుభవం గడించి ఈ నాడు మంత్రిగా ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు నాకు చాల సంతోషంగా ఉంది, వారిపై నాకు పూర్తి విశ్వాసముకూడ వుంది. ఆయన ప్రాక్టికల్ మనిషి. కాని ఈ రోజులలో మన హైద్రాబాదు సిటీ కార్పొరేషన్‌కు డిస్ట్రిక్ట్‌లో వున్న మున్సిపాల్టీలకు ఏమైనా కార్యక్రమాలు వున్నాయా అంటే అంత చెప్పుకో తగ్గవేమీ లేవు. ఎందుకంటే ఆదాయాలు చాల తక్కువ. సిటీలో మాత్రం పెద్ద పెద్ద హోదాగలవారు వచ్చినప్పుడు వారికి రిసెప్షన్ ఇవ్వడం ఒక పెద్ద పని అయిపోయింది. కాని దానిని అంత చెప్పుకోతగ్గ పనిగా నాకు కన్పించలేదు. ఈ మున్సిపాల్టీలలో చాల తగదాలు వున్నవి. ఈ తగదాలు ఎందుకున్నవంటే వాళ్ళు తరచుగా సిటీలో తిరిగి ఎక్కడెక్కడ కర్టిప్లేసెస్ వున్నవో, ఎక్కడెక్కడ యూరినల్స్‌వున్నవో, ఏ యే కార్యక్రమాలు చేయాలో తెలుసుకోడానికి వారికి వీలులేకుండావుంది. దానికి కారణం సూటిగా చెప్పవలెనంటె వారికి సరియైన వేతనములులేవని చెప్పవలసి ఉంటుంది, కనుక ఒక్కొక్క కార్పొరేటరుకు రూ. 300 లు లేక రూ. 400 లు వేతనము ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడు కొన్నిస్టాండింగ్ కమిటీలు వున్నవి. ఇది ఒక తల్లి సంఘంగా వుండాలెగాని అలాగులేవు ఈ స్టాండింగ్ కమిటీలు చాల తగాదాలు పుట్టిస్తున్నవి. ఎట్లనగా ఒకే మనిషి మూడు, లేక నాలుగు స్టాండింగ్ కమిటీలలో వుంటాడు, సాధారణంగా అసెంబ్లీలో కూడా అలాగేవుంటుంది. అయితే ఈ కౌండింటిలో భేదంవుంది. ఉన్నరోజున సభ్యుడు వేరే కమిటీకి హాజరవుతే ఒకచే అలవెన్సు ఇస్తారు, కాని అక్కడ

వాళ్ళకు మాత్రం ఒక కౌన్సిలరోజు మూడు కమిటీలువుంటే మూడింటికి వేరు, వేరుగా అలవెన్సస్ ఇస్తారట. దీనివల్ల డబ్బువ్యయ పర్చడంతప్ప ఇంకేమీలేదు.

Mr. Deputy Speaker:— We are discussing Municipalities Bill మనము మున్సిపాల్టీబిల్లు మీద డిస్కషన్ చేస్తున్నాం.

Sri K. Rajamallu :—Yes, Sir. జనరల్‌గా జిల్లాలలో ఎట్లావుందంటే ఉదాహరణకు నాకాన్స్టిట్యూయన్సీలో ఒక కమిటీవుంది. వారి కార్యక్రమాలు ఆదాయం ఆ స్టాఫ్‌కు సరిపోయంత వస్తుంది. వైస్ చైర్మెన్‌చేసే కార్యక్రమాలు ఏమీలేవు, డిస్ట్రిక్ట్‌లో తప్ప. కనుక ఆ బిల్లులో ప్రభుత్వం ఒక ఏర్పాటు తప్పనిసరిగా చేయవలసివుంది. ఎక్కడైతే ఆదాయంలేని టౌన్ మున్సిపాల్టీసువున్నవో అక్కడ ఎదో ఒక ఆదాయం కల్పించ వలసియున్నది. మున్సిపాల్టీ ఏర్పడగానే అక్కడివారు ఏమంటున్నారంటే గుడిసెలపై క్రొత్తగా పన్ను వేయటకు వచ్చిందని అందువల్ల ఒక చెడ్డ వాతావరణం ఏర్పడుతున్నది, అక్కడ ఎప్పుడో పాతకాలంనాడు వేసినరోడ్లు వున్నవి. ఇంకా అక్కడవున్న వీధులు ఒక సిస్టమేటిక్‌గా లేవు, కనుక ఈ మున్సిపాల్టీ వచ్చినప్పుడు అక్కడి పట్టణాలకు తగిన సౌకర్యాలు కలిగించి ఆకర్షవంతంగా చేసినప్పుడే మున్సిపాల్టీ మీద ప్రజలకు ప్రేమ ఏర్పడిటాక్సెస్ ఇస్తారు. టాక్సెస్ తీసుకోవలసిందే, టాక్సెస్ తీసుకున్నప్పుడు వారికి తృప్తికరమైన పనులు చేసిపెట్టాలి. అప్పుడు మున్సిపాల్టీమీద వారికింకా ఎక్కువగురి ఏర్పడుతుంది. అంతేగాక ఎక్కడైతే ఇండస్ట్రియల్ ప్లేసెస్ ఉన్నవో ఉదాహరణకు సిర్పూర్, కాగజ్‌నగర్, బెల్లంపల్లి కాలనీస్ వున్నవి. వాటిని గురించి ప్రత్యేక శ్రద్ధ ఇంకా ఏమీ తీసుకోలేదు. కనుక 25 వేల జనాభా ఎక్కడైతే వుంటుందో అక్కడ మున్సిపాల్టీ ఏర్పరచడానికి ప్రయత్నం చేయాలి, ఇప్పుడు కాగజ్‌నగర్‌లో ఎలెక్ట్రిఫై కాడిలేదు. కాని స్టాఫ్ మాత్రం వచ్చింది. వూరికినేవుండి జీతాలు తీసుకుంటున్నారు. ఇదంతా వేస్ట్. ఇంకొక సంగతి ఏమిటంటే ఈ మున్సిపాల్టీలో క్రమశిక్షణ లేకపోవడం కోట్లాడు కోవడం, ఈలాటివన్నీ జరుగు తున్నవి. అటువంటప్పుడు అసెంబ్లీలో, పార్లమెంటులోవున్న పద్ధతి ప్రకారం మున్సిపాల్టీలో చైర్మెన్‌కు యాక్షన్ తీసుకునే, అధికారం కలిగి స్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఆదాయాన్నిబట్టి మున్సిపాల్టీలు డిస్ట్రిక్ట్‌లో ఉన్నవి.ఆ మున్సిపాల్టీ ఆదాయం పరిశీలించి అక్కడ మున్సిపల్ కమిటీని పెట్టడానికి కూడా ఆ ఆదాయం సరిపోతుందని మనము అనుకొనినప్పుడు అక్కడ మున్సిపాల్టీని పెట్టడానికి పూనుకుంటే బాగుంటుంది. లేకపోతే అక్కడ ఆదాయం లేకుండా కేవలం మున్సిపాల్టీ కమిటీప్రకటిస్తే అనవసరపుటిబ్బందులు కలుగుతున్నవి. ఒకవేళ యాక్ట్ ప్రకారం ఈ మున్సిపాల్టీని తప్పనిసరిగా పెట్టాలనుకుంటే మాత్రం ప్రభుత్వం దగ్గరనుండి తప్పనిసరిగా కొంతడబ్బు ఇవ్వడానికి ఆ బిల్లులో సౌకర్యం కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. కె. ఆర్. కర్మ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి ఏదో ఒక విధమయిన integrate Bill వస్తుందంటే ఒకవిధమైన భయం యేర్పడుతున్నది. ఎందుకోసమంటే యేదయినా పన్ను వచ్చినప్పుడు తెలంగాణాకు తీసుకొన్నటువంటి తక్కువ బిల్లు వున్నట్లయితే, ఆంధ్రలో యెక్కువ వున్నట్లయితే, రెంటినీ కలిపే పద్ధతి తేవడం, మరియు యీ చట్టం integrated అయినట్లయితే ఒకప్రక్క ఆంధ్రలో చెడుగులు పెచ్చుగా వున్నట్లయితే అవి integrated బిల్లులో చేరుతాయి. తెలంగాణాలో ఉన్నటువంటి చెడుగులు యెక్కువ వున్నట్లయితే అవి integrated లో చేరుతాయి. ఈ integrated బిల్లులోనంటే యీ విధంగా అభిప్రాయం కలగడములో అతిశయోక్తిలేదు యింకేమీకాదు. ఈ పంచాయతీ Bill ను Pass చేసుకొన్న సందర్భంలో చూచినట్లయితే యిది యీ నాడు ప్రజాతంత్ర వ్యవస్థకు భిన్నంగా యిది ప్రజాస్వామిక సిద్ధాంతాల మూలసూత్రాలకు విరుద్ధంగా ఉన్నది. ఈ నాడు పరిపాలన సాగించే టటువంటి కాంగ్రెసుపక్ష సోషలిస్టు సిద్ధాంతాలను బ్రహ్మాండంగా బయట చేప్పుకొనే పద్ధతులు అన్నింటినీ దృష్టికి తీసుకురావలసిన అవసరముంది. అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక మూలసూత్రాన్ని తమరిద్వారా వివరించాలని అభిప్రాయ పడుతున్నాను. అదేమనగా శ్రీ నందా Home Minister కాకముందు ఒక ప్రత్యేకమయిన అభిప్రాయం చెప్పినారు. అదేమనగా యీ నాడు Administrative machinery అంతా కూడా Politics గావకంకో ప్రజాస్వామ్యానికి బ్రహ్మాండమయిన అడ్డంకులు యేర్పడి దేశంలో యీ నాడు ప్రజాతంత్రానికి ఒక విషమయిన హాని కలిగేటటువంటి పద్ధతి యేర్పడుతుందన్న ముఖ్యమయిన విషయాన్ని శ్రీ నందా కొన్ని మాసాలక్రితం తెలియ పర్చినారు. దానిలో ముఖ్యమయిన విషయమేమనగా యీ ప్రజాతంత్ర పరిపాలనా యంత్రాంగం, Administrative machinery యేదైతే ఉన్నదో, దానిలో రాజకీయాలు, Non-official interference లేకుండా ఈ యంత్రాంగం ఉండేటటువంటి పద్ధతిన యీ పరిపాలనాధికారాలు నిర్వహించేటటువంటి Non-official Bodies గాని రాజకీయ పక్షాలుగాని. వ్యక్తులుగాని యెంతమంది ఉన్నప్పటికీ యీ పరిపాలనా యంత్రాంగం దానియొక్క intergrity, దాని పరిపాలనా వ్యవహారం చూచేటటువంటి పద్ధతి, యీ రెంటికీ భిన్నంగా, separate గా ఇచ్చి వుంచిన నాడే మనము యీ ప్రజాతంత్రాన్ని, యీ ప్రజాస్వామ్యాన్ని సంపూర్ణంగా అమలు చేసుకోవచ్చు. కాబట్టి పరిపాలన సాగించే పరిస్థితి యేర్పడుతుంది, అధ్యక్షా. కాని మనం ఈ నాడు యేమి చేస్తున్నామనగా Village చట్టాలు. ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపాలిటీ శాఖనుకూడా చూస్తున్నాము. అక్కడ యేమి జరుగుతున్నదంటే పంచాయతీ బోర్డు అధ్యక్షుడు executive head గా కూడా వుంటున్నాడు మరియు District Municipality ల శాఖలను చూస్తున్నాం. అక్కడ Chairman మాత్రమేగాక, Chairman తో సహాయుండేటటువంటి ఒక Executive Committee అనిచెప్పి ఆ Non-official Body కి పరిపాలన సాగించేటటువంటి పద్ధతులు యేర్పడుతున్నవి,

ఇది ప్రజాస్వామిక మూలసూత్రాలకు, సిద్ధాంతాలకు విరుద్ధమని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇది రాజకీయ సిద్ధాంతాలకుగాని శాస్త్రీయమైన ప్రజాస్వామిక సూత్రాలకుగాని అడ్డంకుగా ఏర్పడేటటువంటి పద్ధతి అని తమద్వారా మనవి చేసుకుంటున్నాను. ఈ పరిపాలనా యంత్రాంగాన్ని Non-official కు అప్పగించి పరిపాలనా చేయడం ప్రారంభిస్తే దానిలోపల రాజకీయాలు తప్పకుండా వస్తాయి. పాఠిక రాజకీయాలకు దానిలో సంపూర్ణమైనటువంటి విలయ తాండవమాడటానికి అవకాశం కలుగుతుంది. మొత్తం ఈ యంత్రాంగం అంతాకూడా, ఈ administrative machinery అంతాకూడా politics మయం అవడమే కాకుండా మొత్తం ఈ పరిపాలన అంతా కూడా political parties ద్వారానే సాగించడం ఒక ప్రమాదమైనటువంటి, విపరీతమైనటువంటి ఒక విపత్కర పరిస్థితికి దోహదంచేసేటటువంటి పద్ధతిన ప్రజాస్వామిక సూత్రానికి ఇది విరుద్ధముగా ఉన్నదని మాత్రం ప్రప్రథమంగా తమద్వారా మనవి చేసుకోవాలని అభిప్రాయ పడుతున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల బిల్లు ప్రవేశ పెడుతూ మంత్రిగారు చెప్పినటువంటి మాటలనుబట్టి executive committeesను ఏర్పాటుచేసి వాటిద్వారా పరిపాలన సాగించేటట్లున్నది. చిరకాలంగా ఈ మునిసిపాలిటీలలో చైర్మన్‌లకు ఎక్కువ అధికారాలు ఈయాలని, కమిషనర్స్‌కు చైర్మెన్‌లకు మధ్య ప్రతిష్టంభనలు రాకుండా చేయాలని అనుకొంటున్నాము. అయితే ఈ నాడు కమిషనర్‌ను ఒక పెద్ద సుప్రీంగాచేసి మునిసిపాలిటీలకు politics మయంగా చేసు చేయడానికి యత్నిస్తున్నారని గోచరిస్తున్నది.

అసెంబ్లీ సభ్యులకు వీటిలో ex-officio member గా ఉండే అవకాశం కలుగజేసినామని చెబుతున్నారు అయితే జిల్లా పరిషత్తులలోను, సమితులలోనుకూడా అసెంబ్లీ సభ్యులు ex-officio సభ్యునిగా ఉండేవాళ్ళున్నది. వారికి voting హక్కు ఉన్నది. అయితే ఈ మునిసిపాలిటీలలో అసెంబ్లీ, సభ్యులకుగాని, కౌన్సిలు సభ్యులకుగాని voting హక్కులేకుండా చేయడంలోని ఆంతర్యం ఏమిటి? పార్లమెంటు సభ్యులు శాసనసభ సభ్యులు చాళ్ళందరు ex-officio members గా ఉండడానికి సోచుకోలేదు. అసెంబ్లీ సభ్యులు, కౌన్సిలు సభ్యులు చైర్మెన్‌లుగా ఉండడానికి వీలు లేకుండా దీనిలో ఏర్పాటు చేశామని చెప్పారు. కాని జిల్లా పరిషత్తులలో అటువంటిది లేదు. ఈ విధంగా ఎందుకు చేశారో తెలియజేయలేదు.ఒక్కరే రెండు ఉద్యోగాలు చేయకుండా ఉండేటట్లు చేయాలంటే ఇవాళ అధికారంలో ఉండేటటువంటి వారు పదవులు పంచుకోడానికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. మునిసిపాలిటీలలో అసెంబ్లీ సభ్యులుగా ఉండేవాళ్ళు, శాసన పరిషత్ సభ్యులుగా ఉండేవాళ్ళు చైర్మెన్‌లుగా ఉండకూడదనే ఆంక్ష పెట్టకూడదని నేను తమద్వారా మనవి చేస్తున్నాను.

No Confidence Motion, Supersession మొదలైన వాటిని గురించిచేసిన provisions గురించి మనవిచేస్తున్నాను. 3/5 వ వంతు మంది సభ్యులు

ఆమోదిస్తేనేగాని చైర్మెన్‌ను తొలగించే అవకాశంలేదు. అయితే 3/5 వ వంతు లేకపోతే కౌన్సిలు చైర్మెన్‌ను, తొలగించలేదు. కాని చైర్మెన్‌కు కౌన్సిలర్‌లో మెజారిటీ లేనందువల్ల పరిపాలన సాగించలేడు. ఈ విధంగా పరిపాలనలో ప్రతీష్టంభన ఏర్పడుతుంది అయితే ప్రభుత్వం ఏ stage లోనైనా ప్రమేయం పెట్టుకొనే అవకాశం ఉన్నది. సూపర్‌సెషన్ విషయంలో చైర్మెన్ చట్టసమ్మతంగా వ్యవహారాలు నడపకపోతే డబ్బు దర్వినియోగంచేస్తే misappropriate చేస్తే, mio applications of funds ఉంటే తొలగించవచ్చును కాని, meetings జరపకపోతే తొలగించడం మంచిదికాదు. కర్నూలులో ఆ విధంగా జరిగింది. చట్టరీత్యగా meeting జరపనంగుకు తీసివేశామన్నారు. ఆయితే ఈ మధ్య కర్నూలులో meeting notice ఇచ్చారు. Misappropriation misapplication of funds, కన్నా, notice ఇవ్వకూడా అమలు జరపక నిలబెట్టారు, కాబట్టి ఈ విధంగా ఉండేటటువంటి clause న ఉంచినట్లయితే తనయిష్టం వచ్చినట్లుగా జరిపించే పద్ధతి వస్తుంది ఇటువంటి అధికారాలకు సంకుచిత పరచే ప్రజాతంత్ర వ్యవస్థను సరిగా నిర్వహించాలి. మునిసిపాలిటీల పరిపాలన సక్రమంగా సాగించడానికి వీలుగా ఉండేటటువంటి చానిని సక్రమంగా రూపొందించాలిగాని ఈ విధమైనటువంటి చట్టాన్ని తెచ్చినందువల్ల ప్రజలకు ఏలాంటి వుపయోగం వుండదని మనవి చేస్తున్నాను

జి. గంగారెడ్డి (ముధోల్): అధ్యక్షా, ఈ మునిసిపాలిటీలబిల్లు గౌ. మునిసిపాలిటీశాఖ మంత్రివర్యులు తీసుకొచ్చిన చానికి నేను చాలా సంతోషిస్తున్నాను. భాషావారీ ప్రాంతములపైన పోరాడి భాషావారీ ప్రదేశమునను నిర్మాణము చేసుకొన్నందుకు ఇది నిదర్శనము. ఎందుకనగా తెలుగు మాట్లాడే వాళ్ళు ఎక్కువగా ఉండడంచేత ఆంధ్రప్రదేశ్ అయినది. ఈ బిల్లు తెలుగులో ఉండడం మంచిదిగా ఉంది. డిగ్రీలైనప్పటికిని తన ఆలోచనలు తెలియజేసేదానికి మంచిగా చెప్పినదానికి నేను మరీ ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కాని ఇప్పుడు గౌ. సభ్యులు మాట్లాడిన చానిలో నిజంగా general piscussion మాట్లాడినారు. ఈ చట్టంలో ఏతీరుగా రావాలి, ఏమి ఉండాలి, ఏది కొతర ఉన్నది. దీనిలో ఏమిచేస్తే బాగుంటుంది అనే విషయముల పైన ఎక్కువమంది మాట్లాడలేదు. దోమలున్నవి, పందులున్నవి అని ఏమిచేమీటో చెప్పారు. దోమలను ఎట్లా పారద్రోలాలో చెప్పలేదు. ఇంకొకటి వారు గమనించాలి. కుమ్మరి కుండలుచేస్తాడు. కుండ గట్టిగా ఉన్నదో లేదో చూస్తాడు. కాని వండిన తరువాత పగిలిపోయినదంటే ఏమి అర్థం. చట్టం నిర్మాణం చేసేటప్పుడు అది గట్టిగా ఉందుటకే చూస్తాము. చట్టం నిర్మాణం అయినతరువాత అవసరమైతే మంచి గామార్పులు చేసుకోవచ్చు. ఇంతకపూర్వం కొందరు మాట్లాడినారు. కొందరు పందులను పెంచుతున్నారని, పందులు మనుష్యులను లాక్కొని పోతున్నాయని. ఈ మునిసిపాలిటీలలో ఎక్కువ మనుష్యులు Backward classesకు, Schedule

caste కు సంబంధించినవాళ్లు ఉంటారు. మరి వాళ్ల వాళ్ల సాధనాలు వాళ్ళకు ఉండవద్దా ఇక్కడ తెలంగాణా ప్రాంతంలో కొన్ని కొన్ని చోట్ల చాకలి వాళ్ళకు సాధనాలు బట్టలు తీసుకొనిపోవడానికి గాడిదలు ఉన్నాయి. ఎంతో కాలంనుంచి వస్తున్నాయి. రోడ్‌మీద గాడిద నిలబడకూడదంటే గాడిదను పెంచడానికే అవకాశం ఉండదు. అదే విధంగా ఈనాము పందులున్నాయి; ఎరకలవాళ్ళు ఎందరో ఉన్నారు. ప్రకృతిరీత్యా పంది ఉన్నట్లయితే నిముంగానే సాఫ్ చేస్తుంది కాని అది పడుకున్న దగ్గరమాత్రం శుచిర్భూతంగా ఉంటుంది; పంది ఎక్కడ ఉంటుందో అక్కడ మైల ఉండదు. అది మైల సాఫ్ చేయడానికే పుట్టింది. కాని పైన బురద ఉన్నదా లేదా అనేది వేరు. దీనివలన కొంత ఆహార కొరతకూడ దూరమే వుంది Foreign లోపలకూడా చాలామంది పందిని తినేవాళ్లు ఉన్నారట. ఆరోగ్యానికి మంచిగా ఉంటుందని, అనారోగ్యం ఉండదని, ఈ నాము ఎవరి వాహనాలను, ఎవరి సాధనాలను వారు పెంచుకొంటున్నారు. City లోకూడ ఉంటున్నాయి. ఈ హైదరాబాదు సిటీలో ఏదో రోడ్ పరిసరాలలో cleanగానే ఉంటుంది. 2 గజాలు, 4 గజాలు లోపలకు వెళ్ళితే చెత్త చెదారం ఉంటుంది. మైలను శుభ్రపరచడానికి ఆటంతపులు కావాలి. పాతకాలంలో నీళ్ళను శుచి చేయడానికి చేపలు ఉండవలసినదని ఉన్నది. అట్లనే పాతకాలములోపల శాస్త్రములలో మత్స్యములు కాని నీళ్ళు ఉపయోగించకూడదని ఉన్నది. అనారోగ్యకరమైన పరిస్థితులు ఉంటే సరిచేయించడానికి Health Minister గారు ఉన్నారు. Municipal కానూన్ చేసినంత మాత్రాన భారం అంతా ఆ మంత్రిగారిదే కాదు. చేసిన చట్టాన్ని సక్రమంగా చేసి పరిపాలన సరిగా ఉన్నదా లేదా అని చూచే బాధ్యత అందరిపైన ఉన్నది. ప్రజలు తీసికొచ్చిన వారందరిపైనకూడా ఉంటుంది. అందుచేత ఇది చక్కపరచడానికి మనపైన భారం ఉన్నది ఇంతకన్న పూర్వం మునిసిపాలిటీ అధ్యక్షులైనవారికి సభలు జరుగుచూంటే ఎవరైనా దానిలో ఇష్టంవచ్చినట్లు వాగుతుంటే ఆయనను ఏమిఅనడానికి వీలు లేకుండె. ఏ విధముగా శాసన సభలో అలజడిగాని, అల్లరిగాని చేసినచో ఉంటే ఏ విధముగా బయటకు తోసివేయవలసిన అధికారం ఉన్నదో అటువంటి అధికారం వీనిలోకూడ కలుగజేశారు. అది చాలా సంతోషమైన మాట. అయితే దానికొరకై ఇప్పుడు మనం చూస్తున్నాము. ఇంతకన్న పూర్వం అంధ్ర లోపలు అధ్యక్షునిపైన అవిశ్వాస తీర్మానం తీసుకొని వచ్చినట్లయితే — రాజకీయ రంగములో పొరబాటు ఏమి లేనప్పటికి కూడాను, ఎక్కువ సంఖ్యలేకుండా ఉంటే ఆయనపై అవిశ్వాస తీర్మానం తీసుకొనివచ్చి తీసివేయవచ్చు. మళ్ళీ తెల్లవారి తరువాత కొందరు సభ్యులను కలసుకొని ఏ విధముగానో కుసామకు చేసి మరల నిలబడవచ్చు. అందుకు దీనిని చక్కగా ఆలోచించి ఏమైనా నేరం చేసినటువంటిది ఉంటే గవర్నమెంటు వరకూ తీసేసినది ఉంటే 5 సంవత్సరములదాకా వచ్చేడానికి వీలులేదని ఖచ్చితంగా ఉన్నది. దానిని బలపరచినవాళ్ళులేరు. చెత్తఉన్నది, చెదారం ఉన్నది

అని విమర్శించడం మంచిదికాదు. అనవసరంగా no-confidence notice తాకుండా చేసినందుకు నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను, అయితే రిజర్వేషన్ విషయం ఉన్నది. సగానికన్న ఎక్కువగా ఉంటే రిజర్వేషన్ అవసరమేలేదు. దాని కొరకు సగంకన్న ఎక్కువగా ఉండబడినదానిలోపల ఏర్పాటు చేయడం మంచిది. ఇంతవరకు మునిసిపాలిటీలు పని చేయడానికి కొన్నికమిటీలను వేరువేరుగా ఏర్పాటు చేసుకొనేవి. అయితే ఈ నాడు ఒక executive committeeని ఏర్పాటుచేసి ఆ పనులన్ని చేయడానికి అవకాశం కలుగజేశారు. అది సులభంగా ఉంటుంది, చాలా మంచిగానే ఉన్నదని నేను భావిస్తున్నాను.

తరువాత octroi విషయం ఉన్నది, Bhainsa Town Committee ఉన్నది. 12వేలకన్న ఎక్కువ లేదు. దాని ఆదాయంలో ఎక్కువభాగం octroi ఆదాయం. 25నేల మనుష్యులు ఉన్నచోట octroi ఉండడం మంచిది. అయితే ఈ octroi ఏ ఏ పంటలమీద ఎంతవేస్తే ఎంత ఆదాయం వస్తుందో చూడాలి. Cottonపైన వేస్తే ఎంత ఆదాయం వస్తుంది. chilli పైనవేస్తే ఎంతఆదాయం వస్తుందని చూడాలి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దీనిలో చాలా సులభముగా పెట్టినారు. octroi చూచినటువంటిది ఉంటే చాలాభయంగా ఉన్నది. Municipal areaలో వాళ్ళకు మాత్రం tax లేదు. అయితే గ్రామాలవారికి, ఇంకా కొన్ని గజాల అవతల గ్రామప్రాంతాలలో పండించుకొనే రైతులు పన్నుకట్టాలి. ఇందువల్ల పెళ్ళి అయితే ఊరగాయకు పన్ను, పాలకు పన్ను, పెల్లంమీద పన్ను ఈ విధంగా రైతులు చెల్లించుకోవలసి వస్తుంది. మా Bhainsaలో పోయిన పహిలీ నుంచి octroi విధించారు. కలపబళ్ళకు గడ్డిబళ్ళకుకూడా వేశారు. Octroi వల్ల ఆదాయం వస్తుంది. ప్రత్తి; చిల్లీపైన వేసినప్పుడు ఎక్కువ ఆదాయం వస్తుంది. అయితే octroi విధింపువల్ల పేదప్రజలకు రైతాంగానికి పెచ్చుఇబ్బందిలేకుండా చేయమనికోరుతూ, సెలవుతీసుకుంటున్నాను.

(The House then adjourned till Half Past Eight of the clock on Wednesday the 11th December, 1963.)

Papers laid on the Table

G. O. Ms. No. 1788 dated 15-10-1963 containing amendments to the original rules made under the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Act, 1955. ... 293—

Government Bill:

The Andhra Pradesh Municipalities Bill, 1963. 293—345
—Referred to the Joint Select Committee.